జ్యోతి

సెప్టెంబర్

౮౦ పైసలు





యస్.వి.యస్.ఫిలిమ్స్


నిండుమనసులు

నిర్మాత యం జగన్నాథరావు దర్శకత్వం యస్ డి లాల్

ఆంధ్ర జోషీ పిక్చర్స్ నైజాం ఉషాఫిలిమ్స్ సీడెడ్ విశ్వభారత్ పిక్చర్సు

జలుబులు, ఫ్లూలా ?

2 అనాసిన్ చప్పున తగ్గిస్తుంది



జలుబులు మీకు చాల కష్టం కలిగించవచ్చు. ముక్కు నుంచి ఒకటే నీరు కారుతుండవచ్చు. తుమ్ముల మీద తుమ్ములు వస్తాయి. మీ శరీరమంతా నొప్పితో నలుగుతుండవచ్చు. మీరు పనిమీద ధ్యానం నిలుపలేకపోవచ్చు. వెంటనే 2 అనాసిన్ వేసుకోండి. ఎంత వేగంగా, 4 విధాలుగ అవి పని చేస్తాయో చూడండి.

1. అనాసిన్ జలుబు, ఫ్లూలవల్ల కలిగే కష్టము నివారిస్తుంది—చప్పున
2. అనాసిన్ జ్వరమును తీసివేస్తుంది—చప్పున
3. అనాసిన్ ఉద్రేకతను పోగొట్టుతుంది—చప్పున
4. అనాసిన్ నిరాశ నిస్పృహను తొలగిస్తుంది—చప్పున


ఇందుకు కారణం, డాక్టర్లిచ్చు ప్రిస్క్రిప్షనువలె అనాసిన్ లో ఔషధాలు కలిసి ఉన్నాయి. భారతదేశంలో ఇతర బాధానివారకములకంటె అనాసిన్ నే ప్రజలు ఎక్కువ వాడుతున్నారంటే అందులో ఆశ్చర్యపడవలసింది యేమిలేదు.

ఈసారి జలుబు చేసిన వెంటనే అనాసిన్ తీసుకోండి. అనాసిన్ తలనొప్పి, పంటినొప్పి, ఒళ్లునొప్పులమంటి కూడా నివారణచేస్తుంది. అనాసిన్ దగ్గర ఉంచుకోండి. అనాసిన్ కావాలని పట్టుపట్టండి.

అనాసిన్

మంచిది ఎందుకంటే

4 విధాలుగ పనిచేస్తుంది




వస్తున్నాడు
శ్రీ విఠల్ కంబైన్స్ వారి
అగ్గిదొర
రచన: జి. కృష్ణమూర్తి సంగీతం: విజయా కృష్ణమూర్తి
దర్శకత్వం: బి.వి. శ్రీనివాస్ పర్యవేక్షణ: జి. విశ్వనాథం
నిర్మాత: బి. విఠలాచార్య

జ్యోతి

1967 దీపావళి ప్రత్యేక సంచిక

దీపావళి నవంబరు 1వ తేదీ. అది "జ్యోతి"కి అయిదవ దీపావళి.

ఈ సందర్భంలో ఎప్పటివలెనే ప్రత్యేక సంచిక ప్రచురిస్తున్నాము.

ప్రసిద్ధ రచయితల కథలు, వ్యాసాలు, గేయాలు, మరెన్నో ఆకర్షణలతో సంచికను అక్టోబరు 20 ప్రాంతాలకే విడుదల చేయడానికి యత్నిస్తున్నాము.

నవంబరు "జ్యోతి" సంచిక యథాతథంగానే వెలువడుతుంది. ఇది ప్రత్యేక సంచిక. డెమ్మీ 1/4 సైజులో సుమారు 250 పేజీలు. త్రివర్ణముఖచిత్రం.

ప్రకటన రేట్లు

ఓపెనింగ్ పేజి	....	రు. 300
లోపలి పేజి	....	రు. 200
అర పేజి	....	రు. 110
సింగిల్ కాలం	....	రు. 70
వెనుక కవరు (మూడు రంగులు)	....	రు. 800

ఇతర వివరాలకు :

మేనేజరు, జ్యోతి,
ఇలస్ట్రేటెడ్ తెలుగు
బకింగ్‌హాంపేట పో॥
విజయవాడ-2
చిరునామాకు

తొలిమాట

ఎంత అర్జంటు పనులైనా వాయిదా వెయ్యడానికి కొన్ని మార్గాలున్నాయి. వాటి మానాన వాటిని వదిలేస్తే చెయ్యనవసరంలేని విధంగా పరిస్థితులు సర్దుబాటవుతాయని కె. వి. రామచంద్రమూర్తిగారి సిద్ధాంతం (17 వ పేజీ). దీన్ని 'ఎవల్యూషనరీ మెథడ్' అనవచ్చనుకుంటాము.

*

ప్రియదర్శిని అయిన నిర్మలను కాలం మోసగించిందా? తన్ను తనే మోసగించుకుందా?

[25 వ పేజీ]

*



ఠుమ్రీలు పాడ్డంలో ఉస్తాద్ బడేగులాం అలీఖాన్ వస్తాద్.

[37 వ పేజీ]

*

వచ్చే నెల నుంచి కొత్త సీరియల్

[24 వ పేజీ]


*

చిన్నప్పుడు గొప్ప తెలివితేటలు ప్రదర్శించిన వాళ్ళు పెద్దయ్యాక మామూలుగా మిగిలిపోవచ్చు. చిన్నప్పుడు జడ్డిగా వున్నవాళ్ళు పెద్దై అఖండ మేధావులు కావచ్చు. [41వ పేజీ]

*

మనసుకు గుచ్చుకుని మరపురాని గుణపాఠం నేర్పిన "తుమ్మముల్లు" కథ. [60వ పేజీ]

[illegible]


LIFEBUOY
ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది
లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది
లింటాస్-L. 52-72 TL
హిందుస్థాన్

సుచిత్ర మాసపత్రిక
బకింగ్‌హాం పేట పోస్టు
విజయవాడ-2

విడిప్రతి వెల
80 పైసలు


ఏడాది చందా
9.50 రూపాయలు

సంపుటి 5
సెప్టెంబరు 1967
సంచిక 9


మేనేజింగ్ ఎడిటర్
వి. వి. రాఘవయ్య

ముఖచిత్రం :
చంద్రశేఖరా ఫిలిమ్స్‌వారి
'మూగజీవులు' నుంచి

జీవన్‌టోన్



మందు తీసుకోవకముందు




1 పౌను తీసికొన్న తర్వాత


పత్రికలలో ప్రకటనచేసిన ఔషధాలను సేవించి ఫలితాలను పొందని వారు అనేకులున్నారు కాని జీవన్‌టోన్‌ను కొనుక్కొని దాని ఉపయోగించి ప్రయోజనం పొందండి జీవన్‌టోన్ కేవలం వనస్పతి కొవ్వునుంచి తయారుచేయబడినది జంతువు కొవ్వు చేరుటవల్లనే ఈ అనుకోనటువంటి లిప్తతకు కారణం అని కొందరు అనుకోవటం పొరపాటు.

జీవన్‌టోన్ గుణములు ఎంత మంచి ఆహారం తిన్నా ఎముకలపోగులై బలహీనంగా ఉండేవారు కొంతమంది ఉన్నారు. అట్టివారికి జీవన్‌టోన్ మంచి బలాన్ని లావును బరువును ఇస్తుంది. ఆకలి లేనివారికి మంచి రక్తశక్తి నిస్తుంది. ఇది బలహీనత కాళ్ళు చేతులు తేలిపోవుట తల తిరుగుడు రక్తహీనతలను పోగొట్టి పరిపూర్ణమైన దేహారోగ్యాన్ని పోషిస్తుంది. శరీరం ఎర్రఛాయ పొందటానికి జీవన్‌టోన్‌తో టొమాటోలు తీసుకొనండి. ఆరోగ్యవంతులకు కూడ జీవన్‌టోన్ మంచిది. జీవన్‌టోన్ తీసుకొన్నప్పుడు మీరు కొంత శరీర వ్యాయామం చెయ్యటం అవసరం. చెయ్యకపోతే మీ శరీరం అనవసరంగా లావెక్కుతుంది కాని బరువు

గవర్నమెంటు రిజిష్టర్డు నెం 218726 Phone No 440206



2 పౌనులు తీసికొన్న తర్వాత



3 పౌనులు తీసికొన్న తర్వాత

బలిష్టత చేరిన వెంటనే జీవన్‌టోన్ సేవించడం నిలపడం మంచిది. స్థూల కాయులు జీవన్‌టోన్ తీసికొనుట మంచిదికాదు. అట్టివారు జీవన్‌టోన్ తీసుకుంటే మేము బాధ్యులంకాము. స్త్రీలు బహిష్టుకాలంలో తీసుకొనగూడదు. ఇతర వివరాలు మందుతో పంపబడతాయి.

వెల : 454 గ్రాములు రూ. 10/- (పోస్టు చార్జీలు అదనం)

స్కిన్ లీమ్స్ యవ్వనసౌందర్యం కలిగియుండటం వరప్రసాదం. స్కిన్ లీమ్స్ మీ చర్మాన్ని, మొటిమలు, స్ఫోటకపు మచ్చలు, వివర్ణత, కోతలు, శోభినుంచి కాపాడుతుంది. స్కిన్‌లీమ్స్ ముఖమందలి మట్టి తొలగించిన తరువాత వాడవలయును. మీరు ఏ స్నోనుగాని, పౌడరునుగాని వాడవచ్చును. స్కిన్‌లీమ్స్ ఒక కోర్సు రు. 12/-

JYOTHI HOSPITAL, POST BOX No. 1413,
32, VENKATANARAYANA ROAD, MADRAS-17.
స్థానిక డాక్టరు : డాక్టర్ దామోదరం, M. A., I. A. D. S.

రాజకీయాలు

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు ప్రభుత్వం పడిపోవడంతో కాంగ్రెసేతర ప్రభుత్వాల క్రిందికిపోయిన రాష్ట్రాల సంఖ్య తొమ్మిది అయింది. అంటే ఇండియాలో ఎక్కువభాగం కాంగ్రెసు పరిపాలనకు స్వస్తి చెప్పిందన్నమాట.


అంతకు ముందు హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో జరిగినట్టే మధ్యప్రదేశ్‌లో మార్పు కూడా చాలా డ్రమెటిక్‌గా జరిగిపోయింది.

36 మంది కాంగ్రెసు శాసనసభ్యులు లెజిస్లేచర్ పార్టీకి రాజీనామా ఇచ్చి ప్రతిపక్షాల సంయుక్త విధాయక్ దళ్‌లో చేరారు. వీరి నాయకుడు శ్రీ గోవిందనారాయణ్ సింగ్.

ముఖ్యమంత్రి శ్రీ డి పి మిశ్రా వెంటనే అసెంబ్లీని ప్రొరోగ్ చేయించారు. తిరిగి అసెంబ్లీ సమావేశం జరిగేలోగా తన బలాన్ని తిరిగి కూర్చుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు అసెంబ్లీ బడ్జెట్ ప్రతిపాదనను చర్చిస్తోంది. అసెంబ్లీలో బడ్జెట్ పై ఓటింగ్‌లో కాంగ్రెసుపార్టీ ఓడిపోతే అసెంబ్లీని రద్దు చేయిస్తానని, తిరిగి మధ్యంతరం ఎన్నికలు జరిపిస్తానని ఆయన బెదిరించారు కూడా. ఈ బెదిరింపు పని చెయ్యలేదు. కాంగ్రెసు నుంచి నిష్క్రమించిన శాసనసభ్యులెవ్వరూ తిరిగి కాంగ్రెసులోకి రాలేదు. అంతే కాక, కాంగ్రెసు హైకమాండు కూడా మొదట శ్రీ మిశ్రా చర్యలను సమర్థించినా చివరికి తగ్గవలసిందని సలహా ఇచ్చింది. బడ్జెట్‌లో విద్యాశాఖపద్దుపై జరిగిన ఓటింగ్‌లో ఓడిపోగానే శ్రీ మిశ్రా రాజీనామా ఇచ్చారు. గవర్నరు శ్రీ కె సి రెడ్డి సంయుక్త విధాయక్ దళ్ నాయకురాలైన గ్వాలియర్ రాజమాత సలహాపై శ్రీ గోవిందనారాయణ్ సింగ్‌ను మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించారు.

ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో ఏర్పడిన కొత్త మంత్రివర్గం చాలా పెద్ద

మిశ్రా ప్రభుత్వం పోయి మిశ్ర ప్రభుత్వం



అది దిన దినాభివృద్ధి పొందుతోంది కూడా.

కారణం అందరికీ తెలిసిందే. కాంగ్రెసు ప్రభుత్వం పడిపోవడానికి కారకులైన మాజీ కాంగ్రెసు శాసన సభ్యుల్లో వీలైనంతమందికి మంత్రి పదవు లివ్వాలి మరి. అందుకోసమే గదా వారు రాజీనామా ఇచ్చింది?

తొమ్మిదిరాష్ట్రాలు కాంగ్రెసేతర పాలన కిందికి పోతే, ఇక మిగిలినవి ఏడు రాష్ట్రాలు వీటిలో కాశ్మీర్‌ను, నాగభూమిని అలావుంచండి. మిగతా రాష్ట్రాలకు వాటికి కొంత తేడా వుంది పోతే అయిదు రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు మిగిలాయి. —అవి గుజరాత్, మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్ర, అస్సాం.

మహారాష్ట్ర, అస్సాంలలో ఫరవాలేదు కాని, మిగతా మూడు రాష్ట్రాలలో ఏది జరిగినా జరగవచ్చు. కేంద్రంలో కూడా కాంగ్రెసు కనిపించినంత బలిష్ఠంగా లేదు. అయితే మార్పు జరక్కపోవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో ఏడుకొండల వాడి దయవల్ల కాంగ్రెసు పని ఇంతవరకుబాగానేవుంది కాని, ఏడు కొండలవాడి దయ ఎప్పుడు ఎలా వుంటుందో తెలియదు కద.

అంతేకాదు. కాంగ్రెసు పని పైకి కనిపించినంత సుష్ఠుగా లేదు 288 సభ్యుల అసెంబ్లీలో కాంగ్రెసు బలం 184. ప్రతిపక్షాల దయ చల్లగావుంటే అది 200 కు పెరుగుతుందని ఆ మధ్య అసెంబ్లీలోనే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. శుభం.

కాని, కాంగ్రెసులో తిరుగుబాటు వర్గం—దాన్ని సయోధ్య వర్గం అంటున్నారు—ఒకటి వుంది. వీరి బలమెంతో ఖచ్చితంగా ఎవరూ లెక్క కట్టినట్టులేదు వారికే తెలియదేమో వారు ముఖ్యమంత్రి మీద, ఇతర మంత్రులమీద, ముఖ్యమంత్రి వర్గం మీద ఆరోపణలమీద ఆరోపణలు చేస్తున్నారు హైకమాండుకు ఫిర్యాదులపై ఫిర్యాదులు చేస్తున్నారు. బహిరంగంగా ముఖ్యమంత్రి వర్గం "నిరంకుశత్వాన్ని, అవినీతిని, ఆశ్రిత పక్షపాతాన్ని" విమర్శించేస్తున్నారు. ఈమధ్య కొత్త ప్రోగ్రాం పెట్టుకున్నారు కొందరు కొందరు కలిసి జిల్లాలలో పర్యటించి ముఖ్యమంత్రి పరిపాలన ఎలా వుందీ తనిఖీ చేస్తున్నారు ఆయనపై వ్యతిరేక సాక్ష్యాలను పోగుచేస్తున్నారు ఆ సాక్ష్యాలతో ఏం చేస్తారో తెలియదు.

కాంగ్రెసుపార్టీకి సంబంధించినంతవరకు నాయకత్వాన్ని హైకమాండుగాని, మరొకరుగాని మార్చే ప్రశ్నలేదు ఎందుకంటే పార్టీలో శ్రీ బ్రహ్మానందరెడ్డిదే మెజారిటీ

నాగార్జున ప్రాజెక్టువద్ద ఆగస్టు 4 వ తేదీన ప్రధాని ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేసిన జవహర్ కెనాల్

ఇకపోతే, తిరుగుబాటువర్గం తమకు తగినంతబలం వుందని తెల్సుకోగానే కాంగ్రెసుకు రాజీనామా ఇచ్చి మరో పార్టీ ఏదో పెట్టుకుని, ప్రతిపక్షాలతో కలిస్తేనో? అప్పుడు కాంగ్రెసు మైనారిటీ పార్టీ అయితే, నాయకత్వం దానంతట అదే మారిపోతుంది.

కాని, అంతవరకు పరిస్థితి వస్తుందా? రాకపోవచ్చు. హర్యానా, యు.పి.లలో జరిగినట్టు ఇక్కడ జరక్కపోవచ్చు. ఏం జరిగినా పదవుల కోపమేగదా? ఎందుకైనా మంచిదని శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గ సంఖ్యను పెంచే అవకాశం లేకపోలేదని ఒక మాట వదిలారు. మరి



కొందరికి పదవులు దొరికితే, తిరుగుబాటువర్గం బలం ఇంకా తగ్గిపోతుంది.

మొత్తంమీద, ఇదంతా కాంగ్రెసును, దేశాన్ని కూడా ఆవహించిన ఒక జాడ్యానికి నిదర్శనం. అది పదవీ వ్యామోహం జాడ్యం. దీనివల్ల ఏ శాసన సభ్యుడు ఏ రోజున ఏ పార్టీలో వుంటాడో చెప్పడానికి వీల్లేకపోతోంది. కోటు తిరగేసినంత తేలిగ్గా పార్టీల మార్పు జరిగిపోతోంది.

దీనికి మందు ఒక్కటే. శాసన సభ్యులు పార్టీలు మారదలిస్తే అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి, తిరిగి ఎన్నికల్లో పోటీ చేయాలి. ప్రజా ప్రాతినిధ్యం చట్టాన్ని ఈ నిబంధన పొందుపరుస్తూ సవరించాలి. ఉన్నంతలో ఇదే మంచి పద్ధతి.

* * *

కిందటి నెల "రాజకీయాలు" శీర్షికలో మధ్యప్రదేశ్‌లో మద్యనిషేధం రద్దు గురించి మా వ్యాఖ్యానంతో ఏకీభవిస్తూ ఒక పాఠకుడు ఇలా రాశారు:

"జ్యోతి జోకే చివరికి నెగ్గింది మధ్యప్రదేశ్‌లో. ఇకమీదట ధాతు ఒత్తుపడకపోయినా ఇబ్బందిలేదు అక్కడ ప్రొహిబిషన్ తీసేశారుగా."

ఈ నెలలో మైసూరులో కూడా ప్రొహిబిషన్ ఎత్తేశారు.

మద్రాసుమాత్రం ప్రొహిబిషన్‌ను

ఇంకా చక్కగా నడిపించాలని చూస్తోంది, ఎందుకని? ఈ మధ్య వార్నిష్ తాగి వందమందికి పైగా చనిపోయారు. ఇది మద్యనిషేధం మూలంగా జనం చౌకబారు లిక్కర్ల విషద్రవాలకు అలవాటు పడడం వల్ల జరిగిన అనర్థం. ఇంత దారుణం జరిగిన తరవాతనైనా మద్యనిషేధాన్ని ఎత్తివేదం పోయి, ఇంకా కట్టుదిట్టంగా అమలు చేస్తామని డి.ఎం.కె ప్రభుత్వం అంటోంది.

* * *

కేరళలో మద్య నిషేధం రద్దు జయప్రదంగా అమలు జరగడం లేదట. సారా షాపులు తెరిచారు. కాని, వాటి కెవరూ రావడం లేదట. అందుచేత, తమ వ్యాపారం దెబ్బతింటోందని షాపులు మూసివేస్తామని సారా వ్యాపారులు అంటున్నారు. జనం తాము మొదటి నుంచి అలవాటుపడిన కాపుసారాయినే ఇంకా అభిమానిస్తున్నారట. ఇరవయ్యేళ్ళుగా అలవాటుపడిన కాపుసారాను ఎలా వదిలేస్తారు? దేశాన్ని ఈ స్థితికి తీసుకువచ్చాయి మన కాంగ్రెసు ప్రభుత్వాలు. ఇప్పుడు జనానికి నిఖార్సయిన స్కాచ్ విస్కీ ఇచ్చినా, వార్నిషే కావాలనేట్టున్నారు.

మద్యనిషేధం అంత మంచి వస్తువు లేదని రాజాజీ, మొరార్జీ మొదలైనవారి దృఢ విశ్వాసం. ప్రజలు దానివల్ల చాలా బాగపడ్డారట.

ప్రజల్ని ఆరోగ్యవంతులుగా, నీతివంతులుగా తయారుచెయ్యాలని కంకణం కట్టుకున్న కాంగ్రెసు ప్రభుత్వాలు ధూమపాన నిషేధం సంగతి ఎందుకు పట్టించుకోలేదో, నా మటుకు నాకు అప్పుడప్పుడు ఆశ్చర్యం కలుగుతూ వుంటుంది. ధూమపానం కూడా చెడ్డదేనని, క్యాన్సర్ వస్తుందని దేశదేశాల డాక్టర్లు ఉద్ఘోషిస్తున్నారు. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. ఒక శుభప్రభాతాన ధూమపానాన్ని నిషేధిస్తూ ఆర్డినెన్సులో, శాసనాలో చేసేసి, రాజ్యాంగంలో కూడా దాన్ని చేర్చేస్తే మంచిది. ప్రభుత్వాలన్నాక ఏదో ఒకటి చేస్తూ వుండాలిగా.

* * *

మన ఇండియా

ఈ మధ్య ఫిల్మ్స్ డివిజన్ వారి ఒక డాక్యుమెంటరీలో ఒక కొత్త స్లోగన్ వినబడింది.

పదిహేళ్ళ క్రిందట మన దేశంలో ఏడు లక్షల మంది నిరుద్యోగులుండే వారుట. మూడు పంచవర్ష ప్రణాళికల ఫలితంగా వీరి సంఖ్య కోటి [illegible] లక్షలకు వృద్ధి అయింది. ఈ సంఖ్య ఇంకా పెరిగిపోతోంది.

'నిరుద్యోగుల సంఖ్యను తగ్గించడానికి ఒక్కటే మార్గం- కుటుంబ నియంత్రణ.'

ఈ స్లోగన్ విన్న తరవాత భారత ప్రభుత్వానికి 'సెన్సాఫ్ హ్యూమర్' లేదని ఎవరంటారు?

కే. వి. రామచంద్రమూర్తి

పోస్ట్‌పోన్ మెంటాలిటీ

పోస్టుపోన్‌మెంట్ అంటే అచ్చ తెలుగులో వాయిదా వెయ్యడం దీనికి సంబంధించిన మనస్తత్వాన్ని - లేదా మెంటాలిటీనే- జ్యోతి' వరి భాషలో పోస్టుపోన్ మెంటాలిటీ అంటారు

దీనికిన్నీ పోస్టుప్యూన్ మెంటాలిటీకిన్నీ చాలా తేడావుంది అది వేరు ఇదివేరు ఇవాళ ఇవ్వవలసిన ఉత్తరాన్ని, మనియార్డరునో, రేపిద్దాంలే అని పోస్టు బంట్రోతు అనుకుంటే అది పోస్టుప్యూన్ మెంటాలిటీ అవుతుంది ప్రస్తుతానికి దాన్ని వాయిదా వేసి ఈ పోస్టుపోన్ మెంటాలిటీ ఏమిటో దానివల్ల లాభాలేమిటో విచారిద్దాం

ఇవాళ చేయవలసిన పనిని రేపటికి వాయిదా వెయ్యవద్దని పెద్దలు అంటూవుంటారు పెద్దవాళ్ళ మాటని మన్నించకపోవడం మంచిది కాదు గనక చాలామంది ఇవాళ చేయవలసిన పనిని రేపటికి కాకుండా, ఎల్లుండికి వాయిదా వేస్తూవుంటారు పోస్టుపోన్ మెంటాలిటీలో వుండు కున్నటువంటి ప్రధాన రహస్యం ఇదే.

అయితే, ఒక ముఖ్యవిషయం గమనించాలి చాలామంది వాళ్లు బద్ధకంచేత సోమరితనంచేత పనులు వాయిదా వేస్తూ వుంటారు వాళ్ళని బద్ధక చక్రవర్తులని బద్ధక సార్వభౌములని బద్ధక శిరోమణులని రకరకాల పేర్లతో పిలుస్తారు అటువంటి వాళ్ళని మనం ఎన్నడూ క్షమించ కూడదు, సహించ కూడదు.

బద్ధకంవల్ల ఏ పనీ చేయలేక పోవడానికి "వాయిదా" ను ఒక జీవిత విధానంగా— ఒక 'వే ఆఫ్ లైఫ్' గా— ప్రాక్టీసు చేసేవారికి చాలా తేడావుంది ఒకానొక ని



పోయినా వేస్తున్నామంటే దాని వెనకాల బోలెడు ఫిలాసఫీ బోలెడు లాజిక్ వుండాలి అదే అసలైన పోస్టుపోన్ మెంటాలిటీ

కోర్టులు చూడండి దావాలను వాయిదా వేస్తూ వుంటాయి ఎందువల్లనంటారు? వొళ్ళుబద్ధకం వల్లనా? యింతమాత్రం కాదు వాయిదాల మీద వాయిదాలు వేస్తూ వుంటే వాది, ప్రతివాదు లిద్దరికీ కేసుమీద మోజు పట్టుదల సన్నగిల్లిపోతూ వుంటాయి మరోపక్క సమోమూళ్లు ముడుపులు ప్లీడరు ఖర్చులు సాక్షుల ఖర్చులు రానూపోనూ ఖర్చులు అన్నీ కలిసి తడిసి మోపెడవుతాయి, బలం సడలిపోతూ వుంటుంది. చివరికి వాది ప్రతి



వాదులు ఈ బాధలు ఖర్చులు భరించలేక తమలోతామే రాజీపడతారు అదిగో, అలా వారిలో వారే రాజీ పడేట్టుచేసి, వాళ్ళని మంచిమార్గంలో పెట్టడానికే కోర్టులు సాధారణంగా వాయిదా పద్ధతిని అవలంబిస్తూ వుంటాయి.

కాని, అసలు సిసలు నిఖార్సయిన పోస్టుపోన్ మెంటాలిటీ కావాలంటే ప్రభుత్వాలు పనిచేసే విధానాన్ని పరిశీలించాలి వాయిదా వెయ్యడం అనేది ప్రభుత్వాలకి ఉగ్గుపాలతో పెట్టిన విద్య

ఇబ్బంది కలిగించే సమస్య ఏదీ వచ్చినా (ఇబ్బంది ప్రజలకు కాదు — తమకు) ప్రభుత్వం ముందుగా ఒక కమిటీని వేస్తుంది ఆ కమిటీ ఏడాదిపాటు — లేదా రెండేళ్లపాటు ఆ సమస్యని క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నివేదిక తయారు చేస్తుంది అది సాధారణంగా కొన్ని వందల—వేల పేజీలలో వుంటుంది కనక దాన్ని చదివే వోపిక లేక దానిలోని సారాంశాన్ని, మంచి చెడ్డలని పరిశీలించి సలహా ఇవ్వవలసిందంటూ ప్రభుత్వం ఒక సబ్ కమిటీని వేస్తుంది ఆ కమిటీ మళ్లీ అన్నేళ్లో ఏదాదో పరిశీలన జరుపుతుంది ఈలోగా అసలు సమస్యస్వరూపం మారిపోయి పాత నివేదిక పనికిరాక కొత్త కమిటీని వేయవలసిన అగత్యం ఏర్పడుతుంది ఈలోగా ప్రజలు అదృష్టవశాత్తు ఆ సమస్యని మరిచి పోయినా పోవచ్చు లేకపోతే అంతకంటె పెద్ద సమస్య ఏదో రావచ్చు దాని మీద మళ్ళీ ఓ కమిటీని వేయడం జరుగుతుంది ఇలా అది అనంతంగా సాగిపోతూ వుంటుంది


అంతటిచేత వాయిదా వెయ్యడంలో ప్రభుత్వానికి మించిన నేరపు లెవ్వరూ వుండరు అసలు

అలా వాయిదా వెయ్యడంలో సిద్ధహస్తులైన వాళ్ళనే మంత్రులుగా తీసుకుంటారట కూడాను.

ఈ మధ్యనే ఒకసారి లోక్ సభలో ఎవరో అన్నారు కూడా— 'ప్రభుత్వం పరిశీలిస్తోంది' అంటే ఫైలు కనబడలేదని అర్థం. 'తీవ్రంగా పరిశీలిస్తోంది' అంటే ప్రభుత్వం నిద్దరోతోంది అని అర్థం.

చూడండి—ఇప్పుడు దేశంలో అన్నిటికీ కరువుగా వుంది గదా? బియ్యం, పాలు, పంచదార, ఉప్పులు, పప్పులు, అప్పులు—ఏవీ సక్రమంగా దొరకడం లేదుగదా? అయినప్పటికీ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని మనం ఎప్పుడూ అనుకోగూడదు. 1980 నాటికి దేనికీ కరువు వుండదనీ, ప్రజలకి కావలసిన తిండి, బట్ట, మందులు, చదువులు, ఇళ్ళు, వాకిళ్లు అన్నీ పుష్కలంగా లభిస్తాయని మంత్రులు, ముఖ్యంగా కాంగ్రెసుపార్టీ పెద్దలు మనకి హామీలిస్తూ వుంటారు. అంటే ఏమిటి? ప్రజల్ని అదే పనిగా వేధించే సమస్యల్ని ఓ పది, పదిహేనేళ్ళపాటు వాయిదా వేస్తున్నారన్నమాట. పది, పదిహేనేళ్ళ తరవాత ఏం జరుగుతుందో ఎవడు చూడొచ్చాడు? అంతగా అయితే ఏ 1979 లోనో ఇంకో ప్రకటన చేస్తే సరి—1990 నాటికి ప్రజలకి పుష్కలంగా లభింపచేస్తామని.

ఇదుగో, ఇలా వాయిదాలు వేసి, వాగ్దానాలు చేసి కాంగ్రెసు ప్రభుత్వాలు ఇన్నాళ్ళనుంచి, ఇన్నేళ్ళనుంచీ పబ్బం గడుపుకుంటూ వస్తున్నాయి. అసలు, వాళ్ళ వాగ్దానాలు వింటుంటేనే దేశంలో కరువనేది



లేనట్టు, అయిదో ఉక్కు ఫాక్టరీ వచ్చేసినట్టు, అంతా సుఖంగా వున్నట్టు భ్రమ కలుగుతుంది.

నే నింతకీ చెప్పొచ్చే దేమిటంటే — ఇలా వాయిదాలు వేసి మభ్యపెట్టే చాకచక్యం చాలామంది వ్యక్తుల్లో కూడా కనిపిస్తుంది. కష్టపడి ఏ రోజు పని ఆ రోజు చేసే వాళ్ళకంటే వాళ్లే సుఖంగా, చిద్విలాసంగా వున్నట్టు కనబడతారు. వాయిదాలు వెయ్యడాన్ని ఒక లలిత కళ స్థాయికి తీసుకువెళ్లిన మహానుభావుల్ని నేను చాలామందిని ఎరుగుదును.

అయితే, వాయిదాలు వెయ్యడం చాలా తేలికని మీరనుకుంటే పొరబడుతున్నారన్నమాటే. పని చెయ్యడంకంటె, పని చెయ్యకపోవ

పనే కష్టం. ఎంతో తపస్సు చేస్తే గాని అందులో నేర్పు సిద్ధించదు. అదృష్టవశాత్తు దీనికి కొన్ని యంత్రాలున్నాయి. నాకు తెలిసినంతవరకు వాటిని మనవి చేస్తాను.

అన్నిటిలోకీ ముఖ్యమైన సూత్రం— పని చేస్తున్నట్టు కనబడాలి. లేకపోతే చెయ్యబోతున్నట్టు కనబడాలి. ఈ కనబడటం ఎంతవరకూ కొనసాగాలంటే ఆ పని చెయ్యవలసిన అవసరం ఈలోగా తీరిపోవాలి.

ఈ సూత్రంవల్ల మనం సాధారణంగా ఉత్తరాలు రాయవలసిన బాధ తప్పించుకోవచ్చు. మనకి ఉత్తరాలు రాసే వాళ్ళెప్పుడూ వెంటనే జవాబు రాయవలసిందంటూ రాస్తారు. వెంటనే జవాబు రాయమనుకోండి. ఇహ ఉత్తరం రాయవలసిన అవసరమే తప్పిపోతుంది. ఈ విధంగా బోలెడు పోస్టేజీ ఆదా చేయచ్చు.

కాని, ఈ సూత్రం అవసరం ఇంకా కొన్నిచోట్ల బాగా కనబడుతుంది. మీ పెరట్లో దొండపాదో చిక్కుడు పాదో వుంటుంది. దానికి పురుగు పడుతుంది. మీ ఇల్లాలు మిమ్మల్ని ప్రతిరోజూ ఏదైనా మందు తెచ్చి చల్లమని పోరుతూ వుంటుంది. ఇదిగో ఇవాళ తెస్తాను రేపు తెస్తాను ఏం మందు తేవడమా అని ఆలోచిస్తున్నాను అంటూ కొన్నాళ్ళు కాలక్షేపం చెయ్యాలి. ఈ లోగా పాదు కాస్తా పూర్తిగా పురుగుపట్టి ఎండిపోతుంది. అప్పుడు దాన్ని మీ ఇల్లాలే ఏ పనిమనిషిచేతో తీయించి పారేస్తుంది.

లేకపోతే మార్కెట్టు నుంచి కూరలు తేవాలని ఇల్లాలు పురమాయించిందనుకోండి. మనం కాలకృత్యాలు తీర్చుకుని, గడ్డం గీసుకుని, స్నానం చేసి, బట్టలు వేసుకుని తల దువ్వుకుని బయలుదేరేలోగా ఆఫీసు టైము అయిపోయేటట్టో, ఇంటి దగ్గిరికే ఏ కూరలమ్మో లేదా కూరలబ్బి వచ్చేటట్టో ఆలస్యం చేయాలి.


ఈ సూత్రంతో ఇంతకంటె గడ్డు సమస్యల్ని కూడా సులాగ్గా పరిష్కరించుకోవచ్చు. ఎదిగిన పిల్లకి సంబంధాలు చూడ్డం గురించి అతి తీవ్రంగా పడక్కుర్చీలో కూర్చుని ఆలోచించేస్తూ, చివరికి ఆ పిల్ల తన మొగుణ్ణి తానే మేరేజ్ చేసుకునేట్టు మేనేజ్ చేసిన పెద్ద మనిషిని నేను స్వయానా ఎరుగుదును.

నాకు తెలిసిన ఓ రచయిత ఉన్నాడు. ఆయన జీవితంలో పట్టుమని ఓ వంద పేజీలైనా రాశాడో లేదో. కాని మంచి రచయితగా పేరు మాత్రం వచ్చేసింది. ఆయన్ని ఏ పత్రికా సంపాదకుడైనా తన ప్రత్యేక సంచికకు ప్రత్యేక వ్యాసం రాయమని కోరితే ఓ తప్పకుండా రాస్తానంటాడు. సంపాదకుడు కనిపించినప్పుడల్లా ఇదిగో మొదలెట్టాను అప్పుడే ఓ పేజీ రాసేశాను ఇంకొక్క పాతిక పేజీలు రాస్తే అయిపోతుంది అంటూ ఉంటాడు. సగం రాశావని చిత్తు

రాయడం అయిపోతోందని, వాయిదా వేస్తూ వుంటాడు ఈలోగా సంపాదకుడికి విసుగు పుట్టిగాని తన సంచిక గొడవలో తను ఉండిగాని, ఈయన సంగతి పట్టించుకోడు సంచిక అంతా ప్రింటయి పోయిందని తెలిసి "ఫెయిర్ చేయడమే తరవాయి రేపు రాసిస్తాను" అని రచయిత అంటాడు "ఈ సంచిక్కి టైమయిపోయింది లెండి మామూలు సంచికలో వేసుకుంటాను, ఇవ్వండి" అని సంపాదకుడు అంటాడు "అమ్మమ్మ, ఎంతమాట అది ప్రత్యేక సంచికల కోసమే, ప్రత్యేకం రాశాను ఈసారి ప్రత్యేక సంచిక్కి ఇస్తాలెండి" అంటాడు రచయిత ఇలాగ ఆ రచయిత చాలాసార్లు చేసి, ఏమీ రాయకుండానే మంచి రచయిత అనే పేరు చాలా కాలంగా నిలుపుకుంటూ వస్తున్నాడు

అయితే, ఇదే సూత్రాన్ని జయప్రదంగా అనుసరించే పత్రికా సంపాదకులు కూడా లేకపోలేదు మనం ఏదన్నా కథో కాకరకాయో పంపిస్తామనుకోండి మనతో మొహమాటం వుండి, అది వేసుకోడం ఇష్టంలేని సంపాదకుడు ఇదుగో ఈ వారం వేస్తాను వచ్చే వారం వేస్తాను అని వాయిదా వేస్తూ వుంటాడు వెయ్యనని మాత్రం ఛస్తే అనడు చివరికి మనకి వొళ్లుమండి మన రచన మనం తెచ్చుకోవడమో ఏదో చెయ్యాలి

పోతే ఇంకో సూత్రం—పని చెయ్యడం కంటె చెయ్యక పోవడమే మంచిదని తలూపు చెయ్యడం ఇది ఆఫీసు మేనేజర్లకి బాగా వర్తిస్తుంది ఉదాహరణకి మీరు ఒక ఆఫీసుకి మేనేజరనుకోండి ఉద్యోగం ఇప్పించమని చాలా మంది మొహమాట పెడుతూ వస్తారు



ఉద్యోగం ఇవ్వనని ఎప్పుడూ అనకూడదు తనకు ఏ అభ్యంతరం లేదని అయితే తన ఆఫీసంత దరిద్రగొట్టు ఆఫీసు ఇంకోటిలేదని ఇక్కడ ఉద్యోగం చెయ్యడమంత బుద్ధితక్కువ ఇంకోటి లేదని అభ్యర్థికి నచ్చచెప్పాలి అన్ని కష్టనష్టాలకు అతగాడు సిద్ధపడతానన్నా సరే – 'అమ్మమ్మ నిన్ను కష్టపడనిస్తానా? నీ మేలు కోసమే చెబుతున్నాను' అని వాణ్ణి తరిమేయాలి

నాకు పరిచితుడైన ఒక అసామీ పెళ్ళాం బిడ్డలకి ఏడాది కొకసారైనా సినిమా చూపించకుండా ఎలా మేనేజ్ చేస్తున్నాడో చూస్తే నిజంగా ముచ్చ

తీస్తుంది కొత్త సినిమా వచ్చిందనుకోండి–

"చాలా రష్‌గా ఉంటుంది తగ్గాక పెడదాం" మంటాడు కొన్ని వారాల పాటు రష్ తగ్గాక "అది చెత్త సినిమా అది చూడమంత కారణాలు మరోటిలేదు మరో కొత్త పిక్చర్ రాబోతోంది దానికిపెడదాం" మంటాడు అది వచ్చాక అదీ రష్‌గానే ఉంటుంది మళ్ళీ పాత పాటనే కొద్దిగా ట్యూను మార్చి పాడతాడు ఈ విధంగా బాషు చాలా తక్కువ సినిమాలని మాత్రమే చూస్తూ చూపిస్తూ తన ఆరోగ్యం కాపాడుకుంటూ వస్తున్నానని సగర్వంగా చెప్పుకుంటాడు అసలు తెలుగు సినిమాల వల్లనే ప్రజల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని డాక్టర్లుబాగుపడుతున్నారని ఆయన సిద్ధాంతం

ఇలాగే ఇంకా చాలా సూత్రాలున్నాయి గాని వాటిని తాసా రెప్పుడైనా చెబుతాను ఈ టాపిక్ వాయిదావెయ్యి

"జ్యోతి" చందా దార్లకు

మ న వి

పాత చందా దారులు తిరిగి చందా పైకం పంపేటప్పుడు తమ చందా నంబరు, అడ్రసు వివరంగా వ్రాసి మాతో సహకరించ ప్రార్థన

బోయేముందు బోస్తుబోవ్ మెంటాలిటీ అలవరచుకో దలచిన వాళ్ళకి కొన్ని తారక మంత్రాలు ఉపదేశిస్తాను

(1) "చేద్దాం, చూద్దాం, రాద్దాం, వేద్దాం" అనే బీజాక్షరాలను అహోరాత్రులు స్మరిస్తూ ఉండాలి

(2) "ఏ సంగతి రెండు మూడు రోజుల్లో చెబుతాగా!" (అంటే వారం రోజులదాకా నీకు మళ్ళీ కనబడను అని అర్థం)

(3) "ఇది అల్లాటప్పా విషయం కాదు జాగ్రత్తగా ఆలోచించి మరీ చెయ్యాలి (చెయ్యడం కంటె ఆలోచించడమే ఎప్పుడూ సులువు)

(4) "మా ఇంట్లో వాళ్ళతో కూడా ఆలోచించి చెబుతాను" (తన కిష్టమే గాని, ఇంట్లో వాళ్లు వద్దంటున్నారని చెప్పి తప్పుకోవచ్చు)

(5) "రేపు సాయంత్రం మీ ఇంటికి వస్తాను తీరుబడిగా దీన్నిగురించి ఆలోచిద్దాం" (రేపు మీకూ మరో అర్జంటు పని తగలకపోతుందా?)

(6) ఇదుగో, నీ పని మీదే ఉన్నాను" (నీ పని మీద లేనని అర్థం)

ఇలాగే, అవసరాన్నిబట్టి, పరిస్థితిని బట్టి ఇలాంటి తారక మంత్రాలను సృష్టించుకుంటూ ఇబ్బంది కలిగించే పనులన్నిటినీ వాయిదావేస్తూ తప్పించుకు తిరిగే వాళ్ళనే ధన్యులన్నారు పెద్దలు

***

సైన్సు కథలు

ఫిలమెంటాలిటీ

నిత్య జీవితంలో ఉపయోగపడే వస్తువులను కనిపెట్టిన సైంటిస్టులలో అగ్రగణ్యుడు థామస్ ఆల్వా ఎడిసన్. అతడు కనిపెట్టిన వైజ్ఞానిక పరికరాలకు లెక్కలేదు.

ఎలక్ట్రిక్ బల్బును కనిపెట్టింది అతడే. అయితే దానికోసం అతడు చాలా శ్రమ పడవలసి వచ్చింది. బల్బులో ఫిలమెంటుగా ఉపయోగపడే లోహంకోసం అతడు కొన్ని వందల ప్రయోగాలు చేశాడు. అయినా ఏదీ పనికిరాలేదు. అతని శ్రమ అంతా గమనిస్తున్న ఒక మిత్రుడు "పాపం" అని జాలిపడ్డాడు.

కాని, ఎడిసన్ "పరవాలేదు. నా ప్రయోగాలేమీ వృథాపోలేదు" అన్నాడు.

"అదెల్లా?" అన్నాడు మిత్రుడు.


"ఫిలమెంట్‌గా ఎన్ని వందల వస్తువులు పనికిరావో కనిపెట్టాను కదా!" అని ఎడిసన్ సమాధానమిచ్చాడు.

* * *

గణిత సంగీతం

స్పెసిఫిక్ గ్రావిటీ సిద్ధాంతాన్ని ఆర్కిమెడిస్ తొట్టిలో స్నానం చేస్తూ కనిపెట్టాడట. న్యూటన్ చెట్టుకింద కూర్చుని పైనుంచి యాపిల్ పండు పడడం చూసి భూమ్యాకర్షణ శక్తిని కనుక్కున్నాడట.

ఐన్‌స్టీన్ పియానో వాయిస్తూ సాపేక్ష సిద్ధాంతాన్ని కనుక్కున్నాట్ట. ఒకసారి ఐన్‌స్టీన్ మేడమీంచి దిగివచ్చి భోజనానికి కూర్చున్నాడు. కాని ఏమీ సయించలేదు. లేచి, పియానో వద్దకువెళ్ళి కాసేపు వాయించాడు. మధ్యలో ఆగి కాగితం, కలం పుచ్చుకుని ఏవో లెక్కలు వేశాడు. మళ్ళీ పియానో ముందు కూర్చుని చేతికొచ్చిందేదో వాయించాడు. తిరిగి లెక్కలు వేశాడు. మళ్ళీ పియానో



ఇలా అరగంట గడిచింది చివరికి మేడమీద తన గదికి వెడుతూ తన్ను ఎవరూ పలకరించవద్దని చెప్పాడు రెండు వారాల తరవాత మేడదిగి వచ్చాడు మనిషి పాలిపోయి నీరసంగా వున్నాడు టేబుల్ మీద రెండు కాగితాలు వదిలేసి అమ్మయ్య అనుకున్నాడు ఆ రెండు కాగితాల్లోను భౌతిక శాస్త్రంలో నూత్న విప్లవ తీసుకువచ్చిన థియరీ ఆఫ్ రెలెటివిటీ అంతా వుంది

ఐన్‌స్టీన్‌కు గణితశాస్త్ర తరవాత అభిమాన పాత్రమైన విషయం సంగీతం గణితాన్ని ప్యూర్ సైన్స్ అంటారు సంగీతాన్ని ప్యూర్ ఆర్ట్ అంటారు అందుకే బహుశా పియానో మీద స్వరాలు పలికిస్తుండగా అద్భుతమైన సిద్ధాంతం ఐన్‌స్టీన్‌కు స్ఫురించి వుంటుంది

— "శేఖర్" వాల్తేరు

వంశ పారంపర్యం

భౌతిక శాస్త్రానికి సంబంధించిన ఒక విషయం వెల్లడించిన ఒకవ్యక్తికి నోబెల్ బహుమతి లభించింది దరిమిలా దానిని ఖండించిన మరొక వ్యక్తికి నోబెల్ బహుమతి లభించింది

1906లో జె జె థామ్సన్ ఎలక్ట్రాన్స్ అణువులని నిరూపించి ఫిజిక్సుకి సంబంధించిన నోబెల్ బహుమతి పొందాడు 1937 లో జార్జి థామ్సన్ ఎలక్ట్రాన్స్ అణువులు కాదు తరంగాలని రుజువు చేయగా అతనికి నోబెల్ బహుమతి లభించింది.

ఎలక్ట్రాన్స్ మీద పరిశోధనకు నోబెల్ బహుమతి పొందిన ఈ ఇద్దరు థామ్సన్లూ తండ్రీ కొడుకులు.

— "బంటి", మద్రాసు

ప్రియదర్శిని

ఎం. రామకోటి

"కర్పూరబొమ్మా... నా తల్లి చందనబొమ్మా దానికేం ఆ తళుకు బెళుకు ఎక్కడికి పోతాయి... ఏ దాగుతుందమ్మా .... కళ్ళం చెప్పినా తక్కొచ్చినా ఆగుతుందా... ఎప్పుడు రావాలో ఏమో.... అంతా వాడిదయా" అని కణతల మీద గుప్పిళ్ళతో దిగులు చూపులు చూస్తూ దిష్టి తీసేస్తుంటుంది బామ్మ: నిర్మలకి లోకంలో వున్న ఒకే ఒక్క తోడు.

కాంతి ప్రవాహంలా వెలిగిపోయే దీపశిఖ వంటి శరీరతలం వుండాలి. అందం రాణించాలంటే తన్మయం చెందే మనసుండాలి, ఘుమ ఘుమలాడాలంటే పడుచువాడి మోహం ముడాలి. చదువూ సంధ్యా సకాలంలో పూర్తయినా, ఉద్యోగం, సద్యోగం సమకూడినా నిర్మల నిర్మలంగానే వుండిపోయింది. ఆఫీసుకి వెళ్ళే నిర్మలని చూసి వాచీలు దిద్దుకుంటారు. దర్వాన్ మొదలు ఉద్యోగం దాకా నిమిషం కూడా ఆలస్యం చెయ్యలేదు నిర్మల. కాని లేకుండా జీవితంలోనే అన్నీ వున్నా ఏదో లోపమే తక్కువైంది.

నిలువుటద్దం ముందు నిలువెత్తు అందం, నిలువెత్తు చందమామ, నవ్వుతుంటోంది మేడగదిలో నిర్మల. బిలబిలాగా జడల్లేసుకుని, ఎంత దువ్వినా అదుపులోకి రాని వుంగరాలు చుట్టుకుపోతున్న కొనపాయల్ని వాటి కర్మానికి వదిలిపెట్టేసి, వెన్నెలబంతి లాంటి మల్లెచెండు జడలో తురుముకొని, నా జడ వెనక్కి వేసుకుంటూ, యిటూ అటూ ఒక్కసారి తిరిగి ఓరగా చూసుకుంటూ అద్దంలో ముస్తాబౌతోంది నిర్మల.

"ఎంత బాగున్నావే.... అబ్బ!.... ఏదీ.... ఒక్క.... అబ్బ!.... ఇయ్యవే" అంటూ ముద్దుకువంగింది అద్దంలో అందం, నిర్మల నీడ.

చీరకుచ్చిళ్ళు సవరించుకుంటూ మడత మడుగున వుండిపోయిన జరీ అంచు కనబడాలని పైట సర్దుకుంటూ గతుక్కుపడి వెనక్కి తగ్గింది నిర్మల. పండు నారింజరంగు పానకంలా కిటికీ లోంచి కరిగి పారుతున్న సాయంత్రం ఎండ నీరెండ గదంతా అలుముకుని,

స్వర్ణయోగంలో ముంచెత్తి మలామా చేస్తోంది. నల్ల గచ్చుమీద చెల్లాచెదురైపోయిన మంచి ముత్యాల్లాగ నీలిగగనంలో కొంగల జంటలు గుంపులుగుంపులుగా జారిపోతున్నాయి. సముద్రంలో ఆకాశం షోకు చేసుకుంటోంది. పన్నూ మిన్నూ ఏకమైపోయి పరవశం చెందిపోతున్నాయి. అన్నీ లోకంలో మైమరచిన జంటలే. కాని నిర్మలే ఒక్కర్తి. చక్కదనాల చుక్క. చదువులబేటి. సొగసు లేదా, యోగం లేదా? కలిమి లేదా, అంతస్తు లేదా? తనకేం లోటుంది? ఏం లోపం వుంది? జీవితంలో జతగాడే కరువైపోయేడు!

"ఏం?.... నాకేం తక్కువనీ?.... నేనెందుకిలా వుండిపోయేను! భగవంతుడా... ఆడపడుచుకేం కావాలి?... తాళిబొట్టు, మంగళవాద్యం ... ఇంత చిన్న వరం ఇవ్వలేవా!... ఈ బతుక్కింక వసంతం లేదా.... ఇంతేనా.... మోడై వడిలి వాడిపోవలసిందేనా!... అంతేనా.... అంతేనా" అనుకుంటూ నిస్పృహతో నిట్టూర్చింది నిర్మల.

తన వాలుచూపు కోసం, వక నవ్వులకోసం, వలపుకోసం, వగపుకోసం ఎంతమంది తహతహలాడేవారు! ఎంతమంది ఆరాధించేరు? ఒక్కరేనా అంకితం చేసుకున్నారా? చిగురులు రాలి తీగలు సాగుతున్న పందిరినే చప్పరించి చెక్కర్లుకొట్టి చక్కాపోదామనుకున్న కందిరీగలే అందరూ. సరికని మనసిస్తుంది? ఎలా అర్పించుకుంటుంది? తీరా నోరువిప్పి ప్ర పడితే పెళ్ళా అని పరుగులు తారు. ఆఫీసుల్లో, దిన్నర్లలో, క్లా... రెన్సుల్లో అందరికీ తన సాహచర్యం కావాలి. సహజీవనం అంటే మొహం మొత్తుతుంది. మర్యాదగా ఒక్కరూ ముందుకిరారు. వచ్చినా వాళ్ళంతా పెళ్ళాం, పిల్లలతో వచ్చుగా వున్న వాళు. "పైన్నైన వాళ్ళకిదేం పోయే కాలంవో! ఇంట్లో ఇల్లాలుండాలి. ప్రేమకి ప్రియురాలు కావాలి... అమ్మ బాబోయ్ దొంగపెద్దలు ... వీళ్ళని నమ్ముకుంటే యింకేమైనా వుందా.... కుక్కతోకపట్టుకుని గోదావరీదినట్టే... హమ్మో..." అని బతుకుజీవుడా అన్నట్టు అప్పుడప్పుడు గుండెలదుముకుంటుంది నిర్మల

వయసు దాగుతుందా? వంపులూ సొంపులు దాగుతాయా? రాబందులా రెక్కలు విప్పి గాలి గుమ్మరిస్తూ కుంటూ మీదపడే కాలాన్ని ఎవరాపగలరు? గీత బాగుండాలి. సమయం రావాలి, తగినవాడు దొరకాలి. ఎన్నో కలిసిరావాలి ఆలోచనల్లో, అనుమానాల్లో, విమర్శల్లో, విరక్తిలో కాలం దొర్లిపోయింది. ముప్ఫయో పడిలో పడిపోయింది నిర్మల.

"అయ్యో అయ్యో ... ముడతలుండా ... వాటిలో ముచ్చటైన కెంపులుండాలి ఏవీ? ... ఆ కెంపులేవీ?.... ఏమైపోయాయి చెప్మా" అనిపాపోతూ గాబరాగా బుగ్గల్ని తడుముకుంటూ ముందుకి వంగి అద్దంలో మరీ మరీ చూసుకుంది నిర్మల.



"ఇదెక్కడి కెంపులే నిర్మలమ్మా .... కరిగిపోయి, కరిగిపోయి కారిపోయి పోయేయి తల్లీ నిర్మలా.... కాలంలో కలిసిపోయేయమ్మా" అని నవ్వుతూనే వెక్కిరించింది, అద్దంలో నిర్మల.

"నా కర్మ .... ఎందుకిలా నవ్వుతావు? నేనేం అన్యాయం చేసేను కాలానికి?.... నన్నెందుకింత చిన్న చూపు చూసింది కాలం? నన్నెందుకు దగా చేసింది ... నా సంపదెందుకు దోచుకుంది? కాలమంటే నాకెంత గౌరవం! వాకిదేనా కాలం చూపించవలసిన మర్యాదా!... హుఁ" అని నిస్పృహపోయిందా. ఉడుకుపోతున్నంలో కొంగు నోట్లో కుక్కుకుని దుఃఖ పడింది నిర్మల.

"కాలాన్ని గౌరవించేనని పెద్ద కబుర్లు చెబుతున్నావే! కాలాన్ని... నువ్వు... గౌరవించేవా! ఎవరి దగ్గర కోస్తున్నావే నిర్మలా ... ఒంటిమీద తెలివుంచుకుని మాట్లాడవే" అంటూ హెచ్చరించింది నిర్మల ప్రతిబింబం.

"ఎందుకు?"

"ఎందుకా? నువ్వు కాలానికి బానిసవి, నిర్మలా. ప్రగల్భాలెందుకు

పలుకుతావు. గొలుసుపట్టుకున్న యజమాని వెనక వెంబడించి పోతుంది కుక్క. పోకేం వస్తుంది?"

"నేనా!... నేనా!" అని నిశ్చేష్టురాలై పోయింది నిర్మల.

"ఆహా నువ్వే నువ్వే. ముమ్మాటికీ నువ్వే కొంచెం జ్ఞాపకం తెచ్చుకో... కాలం నీకు మంచికాలంలో వున్న తుర్రాణ్ణి చూపించింది. నీ ముందు వాలేడు సుందరం నీ కొంగుపట్టుకు తిరిగేడు. నువ్వతడి కళ్ళల్లో ఎన్ని మార్లు దాగున్నావు! చూపుల్లో ఎన్నెన్ని కథలు చెప్పేవు? ఎన్ని వలపులు గుప్పించేవు? సుందరం నిన్ను ఆరాధించేడు మనసిచ్చేడు, ప్రేమించేడు. నీ జీవితంలో అడుగుపెడ్తేను సుందరం. నువ్వెందుకు చెయ్యివ్వలేదు? ఏం వద్దన్నావా? ఊఁ? ఎందుకు వుసురు పెట్టేవు? కూటాడవేం?... నువ్వెందుకతని జీవితంలో జొరబడలేదు? చెప్పూ?" అంటూ ఫెళఫెళా నిలదీసి అడిగింది గాజా పంజరంలో నిర్మల.

ఉలిక్కిపడింది నిర్మల. తన పేరు వింటేనే మైకం కమ్మేది సుందరానికి. ఎంత మత్తుగా చూసేవాడు సుందరం! తనొక్కరోజు కాలేజీకి రాకపోతే గంగవెర్రులెత్తిపోయేవాడు. తనెందుకు సుందరంలో ఐక్యం కాలేకపోయింది? పోనీ పెళ్లి చేసుకుందాం అని సుందరం ముందుకి రావడూ?... అడిగేడా?

"అడుగుతాడా? వెర్రిమొహంవా. మనసు పసిగట్టి, చూపుల్లో భావం చదువుకోలేవూ? పెద్ద చదువులు చదివించటు మొద్దు పెద్దమ్మ. అర్థమయ్యేలా చూడాలి అడిగీ అడగనట్టు ఆ విషయం కదిపి పిచ్చెక్కించాలి. ఆ మత్తులో పెళ్ళి మాట అడిగించుకోవాలి. అంతే గాని "నాకేం అందమైనదాన్ని. కావలసిన వాళ్ళే వస్తా"మనుకుని బిగుసుకున్నావుంటే ఎలా? ఇంతకీ ఏంటా అందం? సంధ్యకన్న చక్కనిదానివా? వెన్నెలంత చల్లనిదానివా? వాటినీ ఆరాధిస్తారు కాని ప్రేమించి పెళ్ళాడతారంటే పిచ్చిదానా. కొంచెం ఆలోచించే నిర్మలా. పోనీ నువ్వే అడగలేక పోయేవూ? ఏం నామోషీయా?" అని సాధించింది, నిర్మల అందం, అద్దంలో అందాల నీడ.

"అబ్బ! చాల్లేవే బాబూ. తన్ను దాటికితే సాగదీస్తావు. సరే అడిగేనే అనుకో... అబ్బ! ఎలా అడగమన్నావే? సిగ్గూ శరం వున్న ఏ ఆడదైనా నోరు విప్పి అడగ్గలదా?... మగసిరిగలవాడు మనసిచ్చి మనగడ కావాలంటే కాదంటానా? ముందుకి రావాలి, అడగాలి... ఆడవాళ్ళడుగుతారేవింటే! మరీ చోద్యం చెబుతావు" అని ఆవేశంగా సమర్థించుకుంది నిర్మల.

"నువ్వు తగనట్టేనా?" అంది అద్దంలో నిర్మల.

"ఏం అడగొద్దన్నానా మంత్రం వేసేనా, కనికట్టు చేసేనా?"

"ఆఁ ఆఁ.... వాడికి మతిపోయిందాకా అవేవో చేసే వుంటావు. నీ పాదాలు పట్టుకునే సమయానికి పిచ్చి వాళ్ళతో వేగడం వెళ్ళాంగని తప్పించుకు తిరిగేవు. ముప్పుతిప్పలూ పెట్టిచూశాడు

చెరువుల నీళ్ళు తాగించేవు.... తెలివి తెచ్చుకున్నాడు సుందరం, తెచ్చుకున్నాడు"

"తప్పంతా నామీదే రుద్దుతున్నావు. ఎక్కడి తంజావూరు, ఎక్కడి సుందరం? తెలుగువాడా, ఒకే కులంవా? కాదు. పోనీ అవన్నీ ఎలాగో సర్దుకుందాం అనుకున్నా బామ్మేమైపోవాలి? సుందరం బామ్మని అవతలేస్తాడా? మధ్యనీ ముసలేవిటనీ ఛీదరించుకుంటే బామ్మేమైపోతుంది! బెంగెట్టుకు చచ్చిపోదూ...." అని లోలోపల గొణుగుకుంది నిర్మల.

"నువ్వేమనుకుంటున్నావో తెలుసులే. ఎంత చదివినా ఇంగితజ్ఞానం లేదే నిర్మలా కన్నె చెరపడి పిల్ల వెళ్ళిపోతుందంటే తల్లైనా బామ్మైనా ఏ అవధి సంతోషంగా కంటికి దూరమవడానికి యిష్టపడదంటావు? .... పెళ్ళవలేదని కంట తడిపెట్టే బామ్మ నువ్వు పెళ్ళికూతురైతే గుండెమీద కుంపటి దించుకుని కారుణ్యం కురిపిస్తూ అత్తారింటికి సాగనంపుతుంది.... అదృష్టం ఒక్కమారే తలుపుతడుతుందే నిర్మలా. కనురెప్ప ఆడేస్తూ పలకరించేడు. తలుపుతెరవమన్నాడు వినిపించుకోనట్లు ఊరుకున్నావు అవునా?"

"అదేంకాదు. అన్నీ నువ్వే అల్లుకుంటున్నావు" అని అబద్ధం ఆడింది నిర్మల.

"పోనీ ఏమనుకుంటున్నావో చెప్పు?" అని సాధించింది అద్దంలో బింబం.

"నువ్వన్నట్టు సిగ్గువిడిచి అడిగేసినా కో. తీరా సుందరం ఒప్పుకోకపోతే సిగ్గు సిగ్గు. అడిగితే ఒప్పుకుంటాడని నమ్మకం వుందా? తనే తెలీక పోయేడూ– ఒక్కమాట నోరు తెరిచి అడిగితే రత్నాలు రాలిపోతాయా. అడిగితే ఆశనిదేం పోయిందె?" అని తప్పు లేదని చెప్పబోయింది నిర్మల.

"సుందరం అడిగితే నువ్వు "ఊ" అంటావని నమ్మకం వుందా?"

"నన్నంతైనా అర్థం చేసుకున్నాడా సుందరం?"

"సుందరాన్నంతేనా అర్థం చేసుకున్నావా?"

"సుందరమే అడిగుంటే కరిగిపోయి అమాంతం అతనిలో లీనమైపోయేదాన్ని."

"ఈ కబుర్లకేంలే. అడిగిందాకానే"

"ఎందుకలా ఎత్తిపొడుస్తావు.... ఎవడేనా సరే ముందుకొచ్చి పెళ్ళాడమని అడిగితే చెయ్యి జాచినా అందుకోని మనసారా అంకితమైపోనూ. అయినా నా వెర్రిగానీ ఈ వయసులో అన్నీ వెలారిపోయిన నన్ను చూసి మోజుపడే వాడెవడు? ఇంకా నాకు పెళ్ళయ్యే అంత అదృష్టమా ఈ జన్మకి?" అని నిరాశతో వుస్సురంది నిర్మల.

"ఆ కబుర్లేనా, లేకపోతే నిజంగానా? చూస్తానుగా" అంటూ అకస్మాత్తుగా మాయమై చీకటైపోయింది అద్దం.

రెప్పలార్పకుండా వెలితిచూపుల

చూస్తూ అద్దం ముందు అల్లో
చిస్తూ కూర్చుండిపోయింది నిర్మల. ఆనందమయ ప్రపంచంలో అణిగి పొంచివున్న చింతలా, ఆకాశంలాంటి నిర్మల విశాల నేత్రాలలో నీలి తెరలు రెపరెపలాడుతున్నాయి. ఆమె కళ్ళలో నీలంగా వేదన ప్రవహిస్తోంది. చేరేసిన తలుపులు తోసుకుని గదిలో ప్రవేశించేడు ఎదురింటి మోహన్. చేతిలో పుస్తకాన్ని నులివల చుట్టేస్తూ నవ్వుతూ అద్దంలోకి చూస్తూ నిల్చున్నాడు. అద్దంలో నిర్మల కొంటె నవ్వు నవ్వింది మోహన్ వచ్చేడన్న సందడిలో అద్దంలో గూడుపఠాణీ కనిపెట్టలేదు నిర్మల. అద్దంలోంచి మోహన్‌ని చూస్తోంది నిర్మల. మోహన్ని చూస్తున్న నిర్మలని ఓ కంట కనిపెడుతోంది అద్దంలో నిర్మల.

"రండి రండి మోహన్‌గారూ... కూర్చోండి ... నూరేళ్ళాయుష్షు మీకు...మీ గురించే అనుకున్నాము ...ఇప్పుడిప్పుడే కబురంపుదామనుకుంటున్నాము ... మీరే వచ్చేరు. ఇక్కడికి ముందుకి లాక్కొని కూర్చోండి...ఐ జస్ట్ థాంక్ యూ...యూ ఆర్ హియర్" అని సరదాగా నవ్వుతూ వెనక్కి తిరక్కుండా అద్దంలోంచే పలకరిస్తూ మోహన్‌ని ఆహ్వానించింది నిర్మల.

"అంటే...తమరు నా గురించా

బోధించేరో లేదో ఎదుట పడ్డానం కూడా ... అంతేనా ... యూ ధా హాఫ్ ది డెవిల్ అండ్ హి శుర్ హి ఈజ్ ... ఎంత గమనువారండీ .. దెయ్యాలా ఉన్నావా నేనూ అనుకునండి ... ఏంచేస్తాం.. ఏం చేసేనా అనగలరు ... మీ కేంటండీ ? .. వేళా కోళంకాకపోతే .. నిర్మలగారూ ... నమ్మేస్తానని చెప్పేరా ! ... మీరు .! నమ్ము ! కబురంపుదామనుకున్నారా! ... ఏవిటీ సంగతి ... ఒక్కమారుగా నామీదంత దయ కలిగింది?" అన్నాడు ఉబలాటపడుతూ మోహన్.

"సౌమ్యం తెచ్చుకుని ఉడుక్కుంటారేం మోహన్‌గారూ?. దెయ్యాలంటే అంత చవగ్గా వున్నాయి మీకు ... దెయ్యం అంటే దేవుడికి వికృతి ... దెయ్యాలంటే ఏం అనుకుంటున్నారో మోహినీ దెయ్యాలూ కామినీ దెయ్యాలూ .... మనుషులకన్న అందంగా వుంటాయి ... ఆ మాత్రం తెలీదండీ .. వళ్ళు పెద్ద కిసెగ్గ చేస్తున్నా .. నాకు దెయ్యాలంటే చాలా ఇష్టం నమ్మండి"

"మీరు దెయ్యాన్ని చూసేరా నిర్మలగారూ? . అది చెప్పడానికేనా కబురంపబోయేరు?"

"ఆఁ చూసేను ... మోహన్‌గారూ చూస్తున్నాను . అబ్బ ! ఎంత బాగుందనుకున్నారు ఎంత అందంగా ఉందో . చూడముచ్చటగా ఉంది" అంటూ విరగబడి నవ్వింది నిర్మల.

"ఆఁ! ... అదా సంగతి ... దారికేమ గదా అని ... పోనీలెండి.... నా గురించి మీరు ఇలాగైనా ఆలోచిస్తే అంతే చాలు" అని వెర్రిగాను నవ్వు నవ్వేడు మోహన్.

"ఆదేవిటండీ ... అలా చిన్నబోతారూ .. మీరు బ్యూటిఫుల్ దెయ్యం ... అందమైన నవ్వుల గురించి, అమాయకమైన నవ్వుల గురించి నేనెప్పుడూ ఆలోచిస్తూనే వుంటాను మోహన్ ... మీరు నా ఆలోచనల్లో లేనిదెప్పుడు?" అని పెదాలు బిగించి ముగ్ధమనోహరంగా, మధుర మధురంగా ఒక్క చిరునవ్వు చిలికింది నిర్మల.


"నిర్మలా ... మీరు.. నిర్మలా ..!" అంటూ కోరికల పందిరిలో ఎగిరిపోతున్న మనసు చిక్కబట్టలేక దూకుడుగా లేచి ముందుకి దూకబోయేడు.

"దెయ్యాలు చాలా అందంగా ఉంటాయి మోహన్ ... అంత తొందర పడిపోతున్నారేం ... ఇప్పుడేం పనుంది? వెళ్ళరుగాని వెళ్ళరూ... కూర్చోండి కొంచెంసేపు, సరదాగా కబుర్లు చెప్పుకుందాం .. వచ్చిందగ్గరనుంచీ పోతాను పోతానని ఒకటే చిందులు కుమ్ముతున్నారు బాబూ ... ఊఁ .. కూర్చోండి" అంటూ అభిమానంగా గదుముగా ఆర్డరు వేసింది నిర్మల.

నురుగులు కక్కుతూ దాట్లువేసే గుర్రంలా వశం తప్పుతున్న ఆవేశా

ఓ.కే. పశుగ్రాసం

మీ పశువుల ఆరోగ్య సౌభాగ్యాలకి శ్రీరామరక్ష



మీ ఆవులు, గేదెలు, ఎక్కువ పాలిస్తాయి. మీ పశువులు ఎక్కువ పుష్టిగా ఉండి మరింత పనిచేయగలిగేందుకు ఓ.కే. పశుగ్రాసాన్ని మించింది మరొకటి లేదు.

ఓ.కే. పశుగ్రాసం, బూరోజా, ప్రతిరోజూ, వాడండి. మీ సంపద, దానితో మీ కుటుంబ సంపద, ఎలా వృద్ధి చెందుతుందో చూడండి.

మీరు ఎక్కువ లాభం పొందేందుకుగాను, ఓ.కే. పశుగ్రాసం సరియైన పద్ధతులలో మేపుట గురించి తెలిపే మా కరపత్రమునకై మీ డీలరును అడగండి.

మీ పశుసంపద వృద్ధి చేసుకొనేందుకు ఓ.కే. పశుగ్రాసం వాడండి.

ది ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లి.
మద్రాసు.

డిస్ట్రిబ్యూటర్లు:
1. శ్రీ మధు ట్రేడింగ్ కంపెని, భావనారాయణవీధి, విజయవాడ | రాంగోపాల్ స్టేషన్ రోడ్, హైదరాబాద్
2. తారా ఏజెన్సీస్, గోపాలరాజు ... ధర్మావీధి సూర్యారావుపేట, కాకినాడ.
3. పాసం మల్లయ్య & సన్స్, కత్యార్‌గంజ్, హైదరాబాద్.
4. అమరా దశరథరామయ్య, స్టోన్‌హౌస్ పేట, నెల్లూరు.

నికి కళ్ళెంవేసి, ఉస్సురంటూ వెనక్కి తగ్గిపోయి కుర్చీలో చతికిలబడ్డాడు మోహన్. అద్దంలో చూస్తు కుపోయి నిర్మలని అమాంతం పెనవేసుకుందామని ఆరాటపడుతూ అద్దంలోంచే నిర్మలని తాగేస్తున్నాడు.

"అబ్బ! రాత్రి గుండెలమీద... పెట్టుకుంది ఆ పుస్తకం, అంతలా నలి పేస్తున్నారు?" అని చీత్కరించింది నిర్మల.

"స్త్రీ" అని సిగ్గుపడి తలవంచి పిడికిలి బిగువు తగ్గించేడు.

ఆఁ! స్త్రీనా! అంత నిర్దాక్షిణ్యంగా నలిపేస్తున్నారా! జాలి లేదండీ. కొంచెం సున్నితంగా పట్టుకోండి..." అని పకపకా నవ్వింది నిర్మల.

మోహన్ చేతిలో నలిగిపోతోంది స్త్రీ. నిర్మల మనస్సులో నలిగిపోతున్నాడు మోహన్. ఇద్దరిమధ్య నలిగిపోతోంది అద్దంలో నిర్మల.

"ఏం చేస్తారే మీతో మాట్లాడ్డం చాలా కష్టం సుమండీ" అన్నాడు విసిగిపోతూ మోహన్.

"అంతేనా... ఊఁ... ఏమిటుందా పుస్తకం? నవలా?"

"అవునండీ... పెళ్ళి కాకుండా వుండిపోయిన ఆడదాని అగచాట్లు... చాలాబాగా రాసిందండీ. ఆ రచయిత్రి ఎవరోగాని."

"ఏదేదీ... చూడనియ్యండి" అంటూ పుస్తకం కోసం చేయి చాపింది నిర్మల.

వేళ్ళు తగులాయేమోనని తాపత్రయపడ్డాడు మోహన్. అది కనిపెట్టి పుస్తకం తీసి అందుకుంది నిర్మల. నిలువుటద్దం ముందు కూర్చుని పేజీలు తిప్పుతోంది. తలొంచుకుని పుస్తకం తిరగేస్తూ అద్దంలోంచి ఓరకంట కనిపెడుతోంది మోహన్ని. తన్మయంలో వున్నాడు. తనవైపే కళ్ళప్పగించి చూస్తున్నాడు. మంచి వయసులో వున్నాడు, అందమైనవాడు, సంపాదించేవాడు, చదువుకున్నవాడు. అన్నీ వున్నవాడు పాతికేళ్ళుండవూ? పైనే వుంటాయి. ఎందుకుండవూ ముప్పైలోపే అతను. తనకన్న చిన్నవాడే మరి. తెలివి తక్కువ వాడా? ఈడూ జోడూ, చూసుకోడూ? వయసు మీరిపోయిందీ తనకి. తన్నెందుకు చేసుకుంటాడూ? తనే వుండేదెవరికి? కో అంటే కోకొల్లలు. అతనికేం? తనుతగదా? ఏం ఎందుకు తగదూ? వయసుకేంవుంది. మనసుంటే ఎంత లేదా. ఐదారేళ్ళు. అంతేనా. అడుగుతే ఏమంటాడో! చేసుకుంటాడా, అంతే ఆశ్చర్యమూ. పోనీ అడిగి చూస్తే... మధనపడి పోతోంది నిర్మల.

"ఏమండీ నిర్మలగారూ... నేవెళ్ళి పోయింతరువాత చదువుకోరాదూ... ఇప్పుడే చదవాలా?" అంటూ విసుక్కున్నాడు మోహన్ నిశ్శబ్దాన్ని భరించలేక.

"సారీ... ఏదో టాకథ అని చూస్తున్నాను." అని తలెత్తి 'ఏం' అన్నట్టు అద్దంలోంచే చూసింది నిర్మల

"ఇటు తిరగండీ ... ఇంటికొచ్చిన వాళ్ళతో యిలాగేలా వుంది మాట్లాడ్డం ... ఏంపర్వాలేదండీ. ఇందుకేగా కమురవుదా మనుకున్నారు? ఇలా తిరుగదురూ. దిష్టి పెట్టనండి."

"అంత విసుగైతే ఎలాగండీ మోహన్ గారూ ... మనిషి మొహంకన్న మన్యాకలమీదే మోజెక్కువ మాటు ఏటు తిరిగి కూర్చుంటేనేం. ఒకరి నొకరు చూసుకుంటున్నాం గదా చాలదూ?"

"ఒకరి నొకరు చూసుకుంటున్నాంగా! ఎలాగ. ఎక్కడా?" అన్నాడాశ్చర్యంగా మోహన్.

"అద్దంలో" అంటూ చిన్న పొడి దగ్గు దగ్గి సిగ్గులు చిగురిస్తూ ఒయ్యారంగా వంగిపోయినవ్వుకుంది నిర్మల. మల్లెమొగ్గల తోరణంలా జిగేల్మని అద్దంలో మెరిసింది పలువరుస. చిత్తైపోయేడు మోహన్.

"నే నెందుకొచ్చానో తెలుసా?"

"ఎందుకండోయ్?!"

"చాలా సీరియస్ విషయం. ఖబురు చెప్పిపోదామని."

"ఏమిటండోయ్ అంత సీరియస్. పెళ్ళి కబురా?"

"ఎగ్జాక్ట్లీ - అదే - ఎంత వేగం పోల్చేసుకున్నారూ!"

"ఆఁ..." అని క్షణం పాటు నిర్ఘాంత పోయింది నిర్మల. వెంటనే తెరుకుని నవ్వు తెచ్చుకుంటూ..

"ఊఁ... చెప్పండి, ఆగిపోయారేం పూర్తిగా చెప్పండి కబురేదో" అని పుస్తకంలోంచి [illegible] చూసింది [illegible] పట్టి పట్టి చూస్తున్నాడు మోహన్. కళవళపడింది నిర్మల.

"మహా [illegible] తక్షణం రారా [illegible] అంటూ మా నాన్న టెలిగ్రాం కొట్టేడు ... నిర్మలగారూ... వెళ్తే ఎదిరించే ధైర్యం నాకు లేదు. మెడవంచి పీట మీద కూర్చోబెట్టేస్తారు. తప్పించుకోడం నా తరంగాదు. నిర్మలగారూ... నిర్మలా" అంటూ దీనంగా నిర్మలవేపు చేతులు జాచేడు మోహన్.

"ఎంత పుణ్యం చేసుకున్నారు మీరు మోహన్‌గారూ....ఎంత అదృష్టవంతులూ ... ఏ వయసులో జరగవలసిన ముద్దు ముచ్చట్లు ఆ వయసులో జరిగి పోవాలి. సంబరపడి జరిపించడానికింత బలగం వున్నారు మీకు... అంత ఆలోచిస్తారెందుకండీ?!—ఎందుకు తప్పించుకోవాలనుకుంటున్నారూ? పెళ్ళంటే బతుక్కి పెద్ద పండుగ మోహన్. ఎంత నికృష్ట జీవితానికేనా అమధుర క్షణం ఒకవరం—శుభం వెళ్ళిరండి కం... గ్రాట్యులేషన్స్ మిస్టర్ మోహన్. వెళ్ళిరండి" అంది నిండుగా తొణక్కుండా.

మీ వయస్సెంతో చెప్పనా?

ఆవర్తనా అంటూ కిందటి నెల "జ్యోతి" లో మీరు వినోద గణితం ప్రచురించారు. అంత ఇబ్బంది లేకుండా అంతకంటె తేలిగ్గా అవతలివాడి వయస్సు కనుక్కునే ఉపాయం నేను విన్నది చెబుతున్నాను చూడండి—

మీ స్నేహితుడిని అతని వయస్సును 9 పెట్టి హెచ్చవేసి వచ్చిన దానికి అతని వయస్సుని కలపమని, ఎంత వచ్చిందో మీకు చెప్పమనండి. అతడు చెప్పిన సంఖ్యలోంచి ఒకట్ల స్థానంలో అంకెని వదిలేస్తే మిగిలిన సంఖ్యే అతని వయస్సు.

మీ స్నేహితుడి వయస్సు 15 అయితే — దాన్ని 9 పెట్టి హెచ్చవేస్తే 135 దానికి 15 కలిపితే 150 అవుతుంది సున్నా వదిలేస్తే 15. ఇలాగే మీ స్నేహితుడు తన మనస్సులో అనుకున్న ఏ సంఖ్యనైనా కనిపెట్టవచ్చు అన్నట్టు మీ స్నేహితుడు మీకు చెప్పే సంఖ్యలో ఎప్పుడూ ఒకట్ల స్థానంలో సున్నా వుంటుంది.

వి. ఆర్. జి. ప్రసాద్. కాకినాడ.

[అవును. ఇది సులభ పద్ధతే, కాని, దీనివల్ల, మనం తన వయస్సుని ఎలా కనిపెట్టిందీ మీ (మా) స్నేహితుడు ఇట్టే కనిపెట్టేస్తాడు. సం॥]

"ఊఁ! అంతేనా నిర్మలా ఎన్నో ఆశలు పెంచుకొచ్చాను. అంతేనా... నిర్మలా" అంటూ శూన్యంలోకి చూస్తూ మనసులోపెట్టేడు మోహన్.

"ఎందుకలా తెలతెలబోతున్నావు మోహన్! ఏమైంది" అని తెల్లబోయింది నిర్మల.

"ఎన్నెన్నో ఊహించుకున్నాను నిర్మలా... నిర్మలా... మీకు అర్థం కావటం లేకపోతే...."

"ఆఁ!" "అంటూ ఒక్కసారిగా [illegible] కనుకుని కంగారు పడిపోయి [illegible] మోహన్ [illegible] చూసింది నిర్మల.

"ఆహాఁ... మరేం లేదూ. నిర్మల గారూ... మరేం... మీకు [illegible] లేకపోతే, [illegible]..." అంటూ

...యపడుతూ పిల్చి నమిలేడు మోహన్.

"ఆఁ... ఏఁవిఁటి! మోహన్! మీరు...నన్ను! నిజంగా! ఈ నిర్భాగ్యురాలికి... ఈ ఆశ్రిత... అంత అదృ... మోహన్ మోహన్!" అంటూ అర్ధాంతరంగా మూగబోయి చటాలున మోహన్ వైపు తిరిగి దోసిలి పట్టింది నిర్మల.

ఆమె కళ్ళు చెమ్మగిలి పోయేయి. వర్షంలో కమలాల్లా జలదరించేయి కళ్ళు. జలతరంగిణిలా కంపించి పోయేయి పెదవులు. వీణతీగలా తనువెల్లా కంపించి పోయింది నిర్మల. మూర్ఛవలు పోయింది. శిలా ప్రతిమై పోయింది.

"ఏం చెప్పను!... నేనెలా చెప్పగలను మోహన్... మాటలు రావడం లేదు... నడివయసులో ఉన్న మీరు... నన్ను... మోహన్!— నాకు — అంత — " అంటూ తన అదృష్టానికి మురిసిపోయి, తన సౌభాగ్యానికి మురిసిపోతూ అంజలి ఘటించి ఎలా కృతజ్ఞత చెప్పాలో తెలియక, ముంచుకొచ్చే ఆవేశంలో, పొంగుతున్న సంతోషంలో తడబడి పోయి నోటమాటరాక నిర్విణ్ణురాలై నిలబడిపోయింది నిర్మల.

"అయామ్ సారీ— క్షమించండి మీకేఁవీఁ అభ్యంతరం... ఉంటుందను కున్నాను... పొరబడి తొందర పడ్డాను— సారీ" అని చెప్పి తన మొహంతో చిన్నబుచ్చుకుని కుర్చీని కోపంగా వెనక్కి తోసేసి నిల్చున్నాడు మోహన్.

"కాదు కాదు. వినండి మోహన్— నే చెప్పేది కొంచెం వినండి మోహన్" అని ఏదో చెప్ప బోయింది నిర్మల.

"బాధపడకండి — ఇంకేం చెప్పక్కర్లేదు— బోధపడింది — నోరు జారేను— వస్తాను నిర్మలగారూ— మీ జీవితంలో కల్పించుకోబోయేను. — క్షమించండి — తొందరపడ్డాను" అంటూ విసురుగా వెళ్ళిపోయేడు మోహన్.

పిడుగు పడినట్టు కుప్పలా కూలి పోయింది నిర్మల. మోహన్ మాటలు చెవులు కప్పుకుంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ ... కూలబడి పోయింది. వెళ్ళిపోతున్న మోహన్ వైపు నిస్సహాయంగా అర్థం లేని వెర్రి చూపులు చూసింది నిర్మల. చేజిక్కి జారిపోతున్న వరాల మూటవైపు నిశ్చేష్టురాలై పోయి పిచ్చిపిచ్చిగా చూస్తోంది.

"మొద్దు మొహమా — సిగ్గు విడిచేందుకి సమయాసందర్భాలు లేవూ? — ఇంత వయసొచ్చినా ఇంకా మొహమాటమేనా— వెంటనే 'ఊఁ' అనలేక ఏదో సోది చెప్పొచ్చేవు. —ఏడుస్తూ పోకు? ఏఁ ఘోరించు — మొద్దు మొహమా... అనుభవించవే" అంది అద్దం. మొహం ముడుచుకుని మసగ బారింది.

మొదుబారిపోయింది నిర్మల. ముడిచిపోయింది నిర్మల

* * *

రాగ రంజని

గాన్ సాహెబ్



బడేగులాం అలీఖాన్

చాలా కాలం కిందటి సంగతి. పదిహేనేళ్ళ యిందేమో. ఏదో పనిమీద ఎగ్మోరులోని రేడియో స్టేషనుకి వెడితే, అక్కడ పని చేస్తున్న మిత్రులొకరు "మీకు అపూర్వ సంగీతం వినిపిస్తాను. వింటారా," అన్నారు. "తప్పకుండా!" అన్నాను.

రేడియో స్టేషనులోని రికార్డుల దొంతరలోంచి నాలుగైదు రికార్డులు తీసి, ఆయన వాటిని వినిపించారు. అవి ఉస్తాద్

బడే గులాం అలీ ఖాన్ పాటలు.

ఆ పాటలతో అదే నా మొదటి పరిచయం. నాటిని పాటలనాలో, కేవలం లనాలో అప్పటికీ, యిప్పటికీ నాకు తెలియదు. నాకు భాష తెలియక పోవటం చేత అవి అర్థం కూడా కాలేదు. "సంగీత జ్ఞానము భక్తి వినా సన్మార్గము కలదా?" అని త్యాగరాజు గారు ప్రశ్నించారు నాకు సంగీత జ్ఞానం, భక్తి రెండూ లేవు కాని సంగీతం అంటే భక్తి మాత్రం వుంది, ఆస్వాదన శక్తి మాత్రం వుంది ఆనాడు నేను విన్నవి ఖాన్‌సాహెబ్ (బడేగులాం అలీఖాన్) ఠుమ్రీలని జ్ఞాపకం వున్నదిగాని, అవి ఏవో ఈనాడు నాకు జ్ఞాపకం రావటంలేదు. అయినా, ఆనాడు నేను పొందిన అనుభూతి మాత్రం నాకింకా గుర్తుంది

కేవలం శబ్దాలు, స్వరాలు ఎంత గారడీ చేయగలవో ఆనాడు నాకు తెలిసింది. "రమ్యాణి వీక్ష్య మధురాంశ్చ నిశమ్య శబ్దాన్..." అన్నాడు [illegible] కాళిదాసు. మధురమైన సంగీతం వింటుంటే జన్మాంతర స్నేహాలు జ్ఞాపకం వస్తాయట నాకు జన్మాంతర స్నేహాలు జ్ఞాపకం రాలేదుగాని, ఏవో మధుర దృశ్యాలు నా కళ్లముందు రూపుదాల్చాయి. యమునా నది పై వెన్నెల కెరటాలు పొదరిళ్లు, తమాల వృక్షాలు, వేణువూదుతున్న శ్రీకృష్ణుడు, అతని చుట్టూ రాస నృత్యం చేస్తున్న గోపికలు, మధ్యలో ఎక్కడినుంచో కుహూరావమని కూసే ఒక పుంస్కోకిల–

అప్పటికి ఖాన్‌సాహెబ్ పేరు ఉత్తరాదిన ప్రసిద్ధమై వుండవచ్చు గాని, దక్షిణాదివారికి కొత్త అనుకుంటాను అంతకుముందు ఆయన మద్రాసు ఎన్నిసార్లు వచ్చారో నాకు తెలియదు అప్పటికాయన పాకిస్తాన్‌లో వుండేవారట కూడా ఏమైనా, 1959 తరవాత నుంచే ఆయన పేరు దక్షిణాదిన మారుమ్రోగడం ఆరంభించినట్లు గుర్తు. ఉత్తరాదివారికి కర్నాటకం పట్టకపోతే, దక్షిణాది వారికి హిందుస్థానీ అంతగా పట్టదు కాని, ఖాన్‌సాహెబ్ తరచుగా మద్రాసు వచ్చి కచేరీలు చేసి దక్షిణాది వారిని దాదాపు జయించేశారు

ఆ తర్వాత మరి కొద్ది రోజులకే ఖాన్‌సాహెబ్ పాటను ప్రత్యక్షంగా వినడం తటస్థించింది. రసికరంజనీలో అని గుర్తు, ఆయన కచేరిచేశారు ఈ హిందుస్థానీ విద్వాంసుడు ఏ మాత్రం పాడతాడో చూద్దామన్నట్టుగా, ముందు వరసలో దక్షిణాది విద్వాంసులు చాలా మంది కూర్చున్నారు అంతమందినీ చూసే కావచ్చును—ఆనాడు ఖాన్‌సాహెబ్ అమృతవర్షం కురిపించేశారు ఆ తర్వాత నేను ఆయన కచ్చేరీలకు చాలాసార్లు వెళ్లాను కాని, ఆనాటి మొదటి అనుభవాన్ని పోలినదాన్ని నేనెప్పుడూ పొందలేదు బహుశా ఖాన్‌సాహెబ్ చేసిన కచేరీలన్నిటిలోకి అదే గొప్పదేమో. దక్షిణాది విద్వాంసులు ఊగిపోయారు. ఆయన ప్రతిభకి అప్రతిభులై పోయారు.

నాకు బాగా తెలియదు గాని శ్రుతికి, అపశ్రుతికి మధ్య ఒక ప్రమాదకరమైన ప్రదేశం వుందనుకుంటాను

పెద్దవాళ్ల చిన్నతనాలు

పెద్దవాళ్లయినాక మహా మహులనిపించుకున్న వాళ్లలో చాలామంది చిన్నతనంలో ఎందుకూ పనికిరాని మొద్దుల క్రిందే జమకట్టబడే వారట! అందుకే పువ్వు పుట్టగానే పరిమళిస్తుం దన్న మాటని దబ్బున నమ్మబుద్ధి కాదు.

ఇదేదో సినిమాలోని డైలాగులా వుందే అని మీ అభిప్రాయ పడవచ్చు. లేకపోతే చాలా విడ్డూరంగా వుందే అని ఆశ్చర్య పడవచ్చు. కాని, ఏది ఏమైనప్పటికి ఇది మటుకు ముమ్మాటికీ నిజం. కావాలంటే చూడండి ...

అణుయుగానికి నాందీప్రస్తావన గావించిన ఆల్బర్టు ఐన్‌స్టయిన్ తను చిన్నప్పుడు చదువుకున్న మ్యూనిచ్ స్కూలులో ఎప్పుడూ వెనకబడే వుండేవాడట. అపరిమితమైన సిగ్గు, భయంతో ఎవ్వరితోటీ కలియకుండా ఒక మూలంగా కూర్చుని ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ వుండేవాడు. "ఏమిటి భగవంతుడా! ఇలాంటి విపరీతపు కొడుకుని ప్రసాదించా"వని అతని తల్లి తండ్రులు అనుకున్న రోజులుకూడా వున్నాయట!



ఐన్‌స్టయిన్

ఈయనకి చాలా కాలం వరకూ మాట్లాడటం, నడవడం రాలేదు "ఎందుకూ పనికి రాడు. పట్టి చవట. ఇతనికి పాఠంచెప్పడం కూడా కంఠశోష తప్ప మరేమీ లాభం లే"దని ఇతని మేస్టర్లు వదిలేశారు. పాలిటెక్నిక్‌లో జేరుదామని పరీక్షకి వెళ్తే మొదటిసారి తప్పాడు. రెండవసారి ఎలాగో కష్టపడి బొటాబొటీ ప్యాసు మార్కులు తెచ్చుకున్నాడు.

[illegible] ఎప్పటి ఐన్‌స్టయిన్ తన ఇరవై ఆరో సంవత్సరానికల్లా

"... యమ్ సిస్టెర్డ్" అన్న సూత్రాన్ని కనిపెట్టి ప్రపంచ విజ్ఞాన చరిత్రలో ఒక క్రొత్తయుగాన్ని ప్రారంభించాడు. తత్ఫలితంగా నోబుల్ బహుమానాన్ని కూడా పొందాడు.

సరిగ్గా ఇలాగే వుండేవాడట ఐజాక్ న్యూటన్ కూడా! ఎప్పుడూ గాలిపటాలను ఎగరేసుకుంటూ బడి ఎగ్గొట్టి కాలం గడిపేస్తూ వుండేవాడట. అలాంటి న్యూటన్ భూమికి ఆకర్షణ శక్తివుందని మొట్టమొదటిసారిగా గుర్తించి తన వ్యక్తిత్వాన్ని గుర్తింప చేసుకుని పేరు ప్రఖ్యాతులను తనవైపు ఆకర్షించుకున్నాడు.

చార్లెస్ డార్విన్ కూడా ఇంట్లో వాళ్ళ చేత ఎందుకూ పనికిరాని దద్దమ్మని అనిపించుకొనేవాడు. బడికి పోకుండా అడవుల్లోకి, పొలాలకి పోయి జంతువులని పిట్టలని, చెట్లని చీమలని చూస్తూ కూర్చునేవాడు. ఇతని మేస్టర్లు ఇలాంటి కుర్రవాడు "న భూతో నభవిష్యత్" అని అనుకుంటూ వుండేవారు. అలాంటి వాళ్ళు కూడా ఇతను తన "ఆరిజిన్ ఆఫ్ స్పీషిస్" సిద్ధాంతంతో తెచ్చుకున్న పేరు ప్రఖ్యాతులు విని అతడేనా ఇతడని ఆశ్చర్యపోయారుట!

రచయితలలో కూడా ఇలాంటి వారుకు లేక పోలేదు. ఆలివర్ గోల్డ్ స్మిత్ తను చదువుకున్న మూడు కాలేజీల నుండి ఒక్క డిగ్రీ కూడా తీసుకోకుండానే బయటికి వచ్చేశాడు! కట్టుకున్న బట్టల్తో యూరప్ అంతా పిల్లనగ్రోవి మీద పాటలు పాడుతూ, మధ్యమధ్యని బిచ్చగాళ్ళకి పాటలు, పద్యాలు రాసి పెడ్తూ, తిన్నప్పుడు తిని లేనప్పుడు పస్తుండి పర్యటించాడు. ఆల్ప్స్ పర్వతాలమీద కూర్చుని తన పర్యటనానుభవాన్ని "ట్రావెలర్" అనే కావ్యంలో రమ్యంగా వర్ణిస్తూ రాశాడు.

రోమన్ సామ్రాజ్య చరిత్ర వ్రాసిన గిబ్బన్ కూడా చదువుకునే రోజుల్లో బుద్ధావతారంగానే వుండేవాడు! ఇప్పటికి ఎప్పటికి పాఠకులను సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తించేసేటువంటి లెక్కలేనన్ని నవలలు వ్రాసిన సర్ వాల్టర్ స్కాట్ కోసమేనా "మూర్ఖాగ్రేశ్వ సర్కిరి", అన్న బిరుదుని సృష్టిస్తా? అని అతని చిన్నప్పుడు అనుకునే వారట! ఆంగ్లకవి థామస్ ఛాటర్టన్ కూడా మందగొడిగానే వుండేవాడుట. ఇలాంటి కుర్రాళ్ళు వుంటే స్కూలుకి కూడా అప్రతిష్ఠ అని అతనిని డిస్మిస్ చేసేశారు కూడా. ఇటీవలి వాడయిన ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త కీన్సుని - అదే ఆర్థిక శాస్త్రంలో వట్టి తెలివి తక్కువవాడని చిన్నప్పుడు అంతా అనుకునే వారుట. సివిల్ సర్వీస్ పరీక్షలో అతనికి వచ్చినన్ని తక్కువమార్కులు అంతకు ముందుగాని, తర్వాతగాని ఎవ్వరికీ రాలేదుట! అలాగ ఒకవింత రికార్డు స్థాపించాడు లార్డ్ కీన్సు.

—ఆసుత్రి రామప్రసాద్

తీరని వెతల్లో తీయని గాథలు

సి. ఆనందారామం

సీరియల్

(గత సంచిక తరువాయి)

“సరేలే సరళక్కా!”

కృష్ణ అంత తేలిగ్గా ఒప్పేసుకుంటుందని సరళ ఆశించలేదు. ఉప్పొంగిపోయింది.

‘నీదెంత మంచి మనసు కృష్ణా!’ మనసారా అంది.

“పోదూ! నాదేముంది? నీ ఇల్లు నీ ఇష్టం...” నవ్వేసింది కృష్ణ.

“హుషారుగా వంటంతా చకచక ముగించింది సరళ. సరళ మనసు స్వర్గసీమలో విహరిస్తోంది. ఇంత సులువైన మార్గం కళ్ళ ముందుంచుకొని ఇన్నాళ్ళూ అన్ని తిప్పలు పడినందుకు నవ్వుకొంది.

వడ్డనల సమయానికి వంటింట్లోకొచ్చింది కృష్ణవేణి

“వంటంతా అయిందా సరళక్కా!”

“ఆ! అయిపోయింది కృష్ణా! రుచి చూడు?”

కృష్ణ ఒక్కొక్కటీ రుచిచూసింది.

“ఎంతబాగా చేశావ్ సరళక్కా! నిజం చెప్పేసుకుంటున్నాను. నాకు కూడా ఇంత బాగా రాదు”

‘ఊరికే అంటున్నావు. నువ్వు కూడా బాగానే వండుతావు.’

“ఊరికే కాదు- నిజంగా! సరేలే- నువ్వు నీ గదిలోకెళ్ళి వ్రాసుకో ఇంక బావొచ్చే టైమయింది”

“అదేమిటి? నేనే వడ్డిస్తాను”

“అమ్మో! ఇంకేమైనా ఉందా? బావ నిన్నూ నన్నూ కూడా తన్ని పారేస్తాడు. బావొచ్చేసరికి నువ్వు వ్రాసుకుంటూ కనిపించాల్సిందే! లేకపోతే బ్రతగలనా?”

సరళ ముఖం తెల తెల పోయింది.

“అంటే, వంటంతా నేను చేసినట్లు ఆయనకు తెలియకూడదనా?”

‘అంతే మరి!’

“వీల్లేదు- నేనొప్పుకోను. నేను నిజం చెప్పేస్తాను”

“చెప్పు- బావ నీమాట నమ్మడు. నేను వంటింట్లోనే ఉంటానుగా!

నేనే చేశాననుకుంటాడు. నువ్వనవ సరంగా వ్రాసుకోవటం మాను కున్నావని నీమీద చిరాకు పడ తాడు."

"కృష్ణా! ఇది న్యాయంకాదు. ఇంత క్షోభ పెట్టకు. నిన్ను దేవుడు క్షమించడు."

"ఇదెక్కడ న్యాయం! కూర్చొ బెట్టి చేసి పెడుతూంటే క్షోభా? దేవుడు నన్ను క్షమించడూ? పోనీలే! దేవుడునన్నుక్షమించకపోతే నాకు బాధలేదు. బావకి కోపం రాకుండా ఉంటేచాలు."

"ఛా! నువ్వూ ఒక ఆడదానివేనా? ఎందుకొచ్చిన జన్మ?"

"సరళక్కా! మాటలుజాగ్రత్తగా రానీయ్! ఎందుకమ్మా అంత లేని మాటలు? అంతకూడని పని ఏం చేశాన్నేను? ముందు ఒకళ్ళని పెళ్ళి చేసుకోవాలనుకున్నానా? వాళ్ళునా రచనలు బాగులేవన్నారని కోపం తెచ్చుకున్నానా? మరొకళ్ళు నా రచనలు బాగున్నాయన్నారని అమాంతం వరించేశానా? మూడుముళ్ళూపడకుండానే వడ్డించుకుని ముక్కచెక్కలయితే నీకూ, నీకూ చాకిరీ చేసుకుంటూ పొట్ట కుంటున్నాను. అంత మాత్రానికి నోటికొచ్చిన మాటలన్నీ అంటున్నావా!"

క్రింద కూలబడి వెక్కి వెక్కి ఏడవసాగింది కృష్ణ వేణి-

సరళకు గొంతుకతడారి పోయింది.

సరళకూ రావుకూ ఉన్న పూర్వ పరిచయం సుదర్శనానికి తెలుసు. సరళే చెప్పింది. తరువాత తరువాత ఏ అపార్థాలూ రాకుండా ఉండటానికి అన్ని సంగతులూ వివరంగా చెప్పి అతని ఇష్టమయితే నే

జరిగిన కథ

సరళ పేరు పొందిన రచయిత్రి. సాహిత్యాభిరుచి కలిగిన రావును ఆమె ప్రేమించింది. కాని అతనికి ఆమెపట్ల రచయిత్రిగా పెద్ద గౌరవంలేదు. అతని విమర్శలకు ఆమె అహం దెబ్బతింటుంది. రావుమీద కసి తీర్చుకొనడానికి సుదర్శనాన్ని పెళ్ళి చేసుకుంటుంది సుదర్శనం ఆమెను స్త్రీగా కాక రచయిత్రిగానే చూస్తాడు పట్టిసకలం విడవనివ్వడు ఏ పని ముట్టుకోనివ్వడు. ఇంట్లోంచి కదలనివ్వడు. ఎప్పుడూ ఏదో వ్రాస్తూ వుండాలంటాడు. ఇంటిలో పని చేయడానికి అందగత్తె కృష్ణవేణి వుంది. ఆమె, తన భర్త చనువుగా వుండడంచూసి సరళ మనస్సు మండిపోతూ వుంటుంది. రాను రాను జీవితమే దుర్భర మవుతుంది.



రావుతో మాట్లాడతానని లేకపోతే, మానేస్తానని చెప్పింది.

ఈ విషయం విన్న సుదర్శనం కష్టపెట్టుకోలేదు సరికదా, సరళ రావుని మానేసి తనను చేసుకున్నందుకు గొప్పగా ఫీలయ్యాడు. పైగా ఈ కథను తనే గొప్పగా చాలా మందికి చెప్పుకున్నాడు. పాపం. సరళ రహస్యం పూర్తిగా రచ్చకెక్కేసింది. ఏం చెయ్యగలదు? కాగితాలమాటునకరువుతీరాఏడ్చింది.

13

"సరళా! మీ అన్నయ్య దగ్గిర్నుంచి ఉత్తరం వచ్చింది."

"ఏం వ్రాశాడు?"

"పావం, వాళ్ళమ్మాయి

ఇందూకు జ్వరంగా ఉందిట. ఒ క్క టికి అవస్తగా ఉండిట - ని న్నొ చ్చి నాలుగురోజులుండమని రా శా డు. ఏం, వెళ్తావా ?"

పావం, ఇదు చి న్న పి ల్ల గా ఉండగానే సరళ వదిన చ చ్చి పోయింది. అన్న శ్రీరాం నా నా యాతనా వడి ఇందును పె ం చు కొస్తు న్నడు వెళ్ళాలనే ఉంది కానీ తను వె ళ్తే - కృష్ణ - సుదర్శనం ఇ ద్ద రే యి ం ట్లో ! - అ బ్బా ఊహించటానికే మంటుగా ఉంది.

"నేను - నేను - వెళ్ళ లేను—"

వణుకుతున్న గొంతుకతో అంది సరళ.

"వెళ్ళవా? అదేంఁ?" ఆశ్చర్యంగా అడిగాడు.

ఏం చెవుతుంది! ఏం చెప్పాలి?

"మీారు వస్తారా ?"

"ఎ లా ? నా కు సెలవులేదు. నువ్వొక్కదానివే వెళ్ళడానికేం ?"

"ఉహు ! వెళ్ళను."

"బాగుంటుందా ? ఒ క్క సా రి వెళ్లి రద్దూ !"

"ఒక నవల మధ్యలో ఉన్నాను. వదలి వెళ్ళలేను" - సుదర్శనం నోరు కట్టుబడి పోయే స మా ధా న ం చెప్పింది.

"పోనీ, నే వెళ్తాను. పా వ ం, ఎంతవసరమో, ఏమిటో ?"

వింటున్న కృష్ణ చటుక్కున అంది.

సరళ మనను ఆ న ం ద ం తో చిందులు వే సి ం ది. ఎంతకృష్టం ! కనీసం కొన్నాళ్ళపాటు ఇంట్లో తను తన భర్తా - హమ్మయ్య ! !

"అ ం త క ం టే నా కృష్ణా ! ను వ్వె ళ్ళు ! నీ మే లు మ ర చి పోలేను."

"ఇందులో ఏ వుందిలే సరళక్కా కా స్తంత గంవంత చేస్తావు—"

నవ్వేసి వెళ్లిపోయింది కృష్ణ—

ఆ మరునాడు శ్రద్ధగా వ్రా ను కుంటు న్న సరళ దగ్గర కొ చ్చా డు సుదర్శనం—

"ప్చ్ ! బోలెడు డబ్బు నష్టం - పో నీ లే ? నీరచనల తన్నా నా ఏవిటి ?"

విచిత్రంగా చూసింది సరళ—

"డబ్బునష్టమేవిటి ?"

"సెలవు లేదు. సెలవుపెత్తే జీతం నష్టం మీాదే పెట్టాలి."

సరళకు సంతోషంలో వళ్ళు తెలీ లేదు.

తనొక్కర్తీ ఉంటుందని సెలవు పెట్టు న్నాడు సుదర్శనం.

"పో తే పోయింది లె స్తు రూ ! ఇంతకూ మీారు సె ల వు పెట్టు న్నారా ?"

"పెట్టేశాను. వారం రోజులు !"

"వా రంరోజు లే ! ఏడురోజులు !!"

'అవును. కనీసం వారమయినా ఉండకపోతే బాగుండదు—'

'ఉండటమేమిటీ?'

'అదే, మా అన్నయ్య దగ్గర!'

'మా అన్నయ్య దగ్గరా?'

'అవును నువ్వా వెళ్ళక నేనూ వెళ్ళకపోతే ఏం బాగుంటుందీ? ఏమైనా అనుకోరూ! అందుకే చప్పినట్టు సెలవు పెట్టాను. పోనీలే నీ రచన అన్నింటికంటె ముఖ్యం నాకు. సుఖంగా వ్రాసుకో! అసలు డిస్టర్బెన్స్ ఉండదుగనుక ఈ వారంలో నీనవల పూర్తి చేయొచ్చు— అనవసరంగా వంటా అదీ పెట్టుకోకు హోటల్ నుంచి కేరియర్ తేవటానికి కుర్రాణ్ణి మాట్లాడాను మంచి హోటలేలే! భోజనం బాగానే ఉంటుంది కాఫీ, టిఫిన్ కూడా వాడే తెస్తాడు రాత్రిళ్ళు సాయం పడుకోవటానికి మన పక్కింటి బామ్మగారొస్తానన్నారు. మా వెంకట్రావు కనిపెట్టి చూస్తానన్నాడు. నిశ్చింతగా వ్రాసుకో! నీ రచనా వ్యాసంగానికి సహకరించటమే నా ఆశయం – అందుకోసం ఎంత త్యాగమైనా చేస్తాను. ఎంతైనా కష్టపడతాను'

గుడప్పగించి చూస్తూ కూర్చుండిపోయింది సరళ—

ప్రొఫెసరు క్లాసులో పాఠం చెబుతూ 'స్త్రీకి, పురుషునికి ఒక ప్రధానమైన భేదం వుంది' అన్నాడు

వెంటనే ఒక విద్యార్థి 'ఉండనివ్వండి!' అన్నాడు.

14

వారం రోజులు గట్టుకు ఉంది సరళ. వారం గిర్రున తిరిగింది కృష్ణవేణీ సుదర్శనాలు రాలేదు. ఇంక నిగ్రహించుకోలేక సరళకూడా అన్నదగ్గరికి బయలు దేరింది.

చిరునవ్వుతో ఎదురొచ్చిన శంకు నెత్తుకుని 'జ్వరం తగ్గిపోయిందా?' అంది

'జ్వరానికేంలే! నీరచన పూర్తయిందా?' ఉత్సాహంగా అడిగాడు శ్రీరాం

'చెప్తాగాని మీబావగారెక్కడ?'

'బావగారు, కృష్ణా ఇవాళ తెల్లవారుఝామున వెళ్ళిపోయారు.'

'ఆ!'

కుర్చీలో కూలబడింది సరళ.

'నిన్న రాత్రే బయలుదేరారు. ... కృష్ణను వెళ్ళనివ్వలేదు. అందుకని ఇవాళ అది నిద్రపోతుండగా బయలు దేరి వెళ్ళి

మాట్లాడలేక పోయింది సరళ.

"ఇందుకు జ్వరంగా ఉందని రాస్తే కూడా నీకు నీ రచనలే ముఖ్యమయ్యాయి కదూ!"

"కాదన్నయ్యా! రచనలు కాదు! నా ప్రాణాలన్నీ ఇందు మీదే ఉన్నాయి. కానీ రాలేక పోయాను."

"సుదర్శనం నువ్వు రాసుకోటానికి ఆగిపోయావన్నాడు! మరెందుకు?"

"అది - ఆ నక్క కారణం"

"నక్కా?!"

"అవును. గుంటనక్క - దాని మూలంగా ఆగిపోయాను."

"నువ్వు నక్కలని పెంచు



తున్నావా? నీ రచనలకి అవి అవసరమా?" తెల్లబోతూ అడిగాడు శ్రీరాం.

"నేను పెంచటంలేదు. అదే పెరుగుతోంది. నక్కంటే మామూలు నక్క కాదు. కృష్ణవేణి..."

"కృష్ణవేణి! కృష్ణవేణిని నక్క అంటున్నావా? నక్కకు కృష్ణకు ఎక్కడా పోలికల్లేవే! కృష్ణ చాలా అందంగా ఉంటుంది కదూ."

"హు! అందం! బోడందం! దాని మనసును గురించి చెవుతున్నాను. దాని బుద్ధులను గురించి చెప్తున్నాను."

"చాలా అన్యాయం సరళా! కృష్ణ వితంతువైనంత మాత్రాన అందాన్ని బోడందం అనకు. నిజానికి అందానికి 'బోడి' తనం ఉంటుందా ఎక్కడైనా? నువ్వు రచయిత్రివి. నీకన్నీ ఉన్నవి, లేనివి కనిపిస్తాయి."

"లేనివి కావు. ఉన్నవి అన్నీ ఉన్నవే చెవుతున్నాను. మాయావి, కులట... ఛండాలి... దరిద్రగొట్టు... శని..."

"ఆపు!"

గర్జించాడు శ్రీరాం.

హఠాత్తుగా ఆగిపోయింది సరళ.

"ఏమిటీ?"

"కృష్ణనేమీ అనకు."

"ఇదేమిటీ?"

"నేను కృష్ణను ప్రేమించాను."

"ఏమిటి ? నువ్వు... భగవాన్ ! విన్నూ వలలో వేసుకుందా ?"

"విన్నూ—అంటే ?"

"మా ఆయన్ని ఏనాడో వల్లో వేసుకుని పిచ్చికుక్కలా ఆడిస్తోంది. ఆయనకు కృష్ణే లోకం..."

మాట్లాడుతూ మాట్లాడుతూ, మధ్యలో చటుక్కున ఆగిపోయింది సరళ.


ఇదీ బాగానే ఉంది. తన అన్న చాలా మంచివాడు. ప్రేమ వేరూ పెళ్ళి వేరూ రకం కాదు. అన్న కృష్ణను ప్రేమించి పెళ్ళి చేసుకుంటే తనకు కృష్ణ బెడద తప్పుతుంది

"అయితే అన్నయ్యా ! నువ్వు కృష్ణను పెళ్ళి చేసుకుంటావా ?"

"ఇంతక్రితం క్షణం వరకూ చేసుకుందామనే ఉద్దేశంలోనే ఉన్నాను. కృష్ణ కూడా ఒప్పుకుంది. ఇందుకే నెంతో ప్రేమగా చూసింది. కృష్ణ సవర్యవలే ఇందుకింత త్వరలో నయమయింది. క్షణాలలో ఇంటిమనిషిలా కలిసి పోయింది. ఎంతో సుచ్చరేసింది. పెళ్ళి చేసుకుందామనుకున్నాము కృష్ణ ఒప్పుకునే సరికి ఎంతో అదృష్టవంతుణ్ణనుకుని పొంగిపోయాను. హు! ఆ అదృష్టం నాకు దక్కే యోగం లేదు."

"అదేవన్నయ్యా ! ఇద్దరికీ ఇష్టమయినప్పుడు హాయిగా పెళ్ళిచేసేసుకోండి."

"ఎలా? నువ్వే చెప్తున్నావుగా !



మీ ఆయనా, కృష్ణా ప్రేమించుకున్నారని. నేనెలా చేసుకోనూ ? సుదర్శనం అదృష్టవంతుడు !" ఈర్ష్యగా నిట్టూర్చాడు శ్రీరాం ! సరళ అదృష్టం సరళలోని రచయిత్రిని చూసి పకాలు మంది.

15

సరళ ప్రాణానికి మూలిగే నక్క మీద తాటిపండులా వచ్చాడు కృష్ణ అన్నయ్య. ఉసూరుమంది సరళ. అన్నకి చెల్లెల్లో లోపాలు కనిపిస్తాయా ? అన్నగారి అండదండలు కూడా లభిస్తే ఇక కృష్ణను అడ్డేదెవరు ?

కానీ, కృష్ణ అన్నయ్య కృష ధోరణికి మద్దతునియ్యకపోగా, కటువుగా లాడసాగాడు.

"ఆ దేవిటి కృష్ణా! ఇంట్లో ఇల్లాలుండగా ఇలా ఇల్లంతా నీ నెత్తిన వేసుకోవటం నాకేం నచ్చలేదు అది మర్యాదగానూ ఉండదు."

సరళకు చెవుల్లో పన్నీరు చిలకరించి నట్లయింది. హమ్మయ్య !

ఇన్నాళ్ళకి ఒక్కడయినా శాస్త్ర జ్ఞానం ఉన్న మనిషి కనిపిస్తున్నాడు తన కళనయినా విముక్తి కలిగితే బాగుండును.

'ఏం చెయ్యమన్నట్టూ! అవిద రచయిత్రి ఎప్పుడూ అనుకుంటూ ఉంటుంది. ఊరికే ఈ నాగచ్ఛనిమాత్రం ఏం చెయ్యాలని ఇటి పనంతా నేనే నెత్తి నేసుకున్నాను.'

'కానీ, ఇలా ఎన్నాళ్ళూ? ఎవరైనా ఉదారులు నిన్ను పెళ్ళి చేసుకుంటే, ఒక ఇంటి దానివయితే అందరికీ సంతోషమే! లేకపోతే, నా దగ్గరయినా వచ్చెయ్యి. కానీ, ఇలా పరాయి ళ్ళల్లో ఉంకటం ఏం మర్యాదగా ఉంటుందీ?'

సరళ ఫలకించిపోయింది. చెవులు రిక్కించి వింది. సమాధానం కోసం - ఏ సమాధానమూ వినిపించలేదు. అతను ఏముఖం పెట్టుకు చెపుతుందీ? ఈ అన్నయ్య కృష్ణను తీసికెళ్ళిపోతే బాగుండును. తీసికెళ్ళిపోయేలాగనే ఉన్నాడు.

"క్షమించండి. మీరాత కాటంకం కలిగించినట్లున్నాను-"

సరళ గదిలోకొచ్చాడు కృష్ణ అన్నయ్య.

"అబ్బెబ్బె! ఏంలేదు రండి. కూర్చోండి" ఆప్యాయంగా ఆహ్వానించింది సరళ, ప్రస్తుతం అతనంటే మాంచి గౌరవభావం కలిగింది సరళలో.

"మీరు అన్నీ తెలిసినవారు, తెలివైనవారు కృష్ణవిషయం మీతో మాట్లాడదామని వచ్చాను,"

సరళ పొంగిపోయింది.

'ఆహా ! మీ అందరికంటె తెలివైన వాన్నా ఏమిటి ? ఏదో అభిమానం కొద్దీ అలా అంటున్నారు."

"అలా అనకండి. చిన్నవారైనా మెచ్చుకోక తప్పదు. మీ రచనలు చదువుతూంటే తెలియదూ మీరెంత తెలివైన వారో ?

"మీరు నా రచనలన్నీ చదివారా ?"

"ఆ ! అన్నీ చదివానండీ ! కానీ పేర్లు గుర్తు లేవండీ ! నా జ్ఞాపకశక్తి అంత గొప్పది ఏవేం చదివారని సరళ అడుగుతుందేమోనని భయపడి ముందుగానే చెప్పేశాడు. ప్రస్తుతం సరళ మనసు తన రచనలమీద ఉండి ఉంటే గాభరాపడి ఉండేది. కానీ, ఆవిడ మనసంతా కృష్ణమీద ఉంది. కృష్ణనెలాగైనా పంపేసే ఆలోచన మీదుంది.

"కృష్ణను గురించి మాట్లాడతానన్నారు."

"ఆ ! అదే చూడండి .... కృష్ణ మీలాంటి రచయిత్రికి సహాయపడటం నాకు సంతోషంగానే ఉంది."

భగవాన్ !

"కానీ ?

ఏమిటో ?

"ఇలా ఒకరింట్లో ఇంటి మనిషిలా ఉండిపోవటం వయసులో ఉన్న ఆడపిల్లకు మర్యాదేనంటారా ?"

"మర్యాదని ఎలా అనగలమండీ!"

"అవును కదా, ఎన్నాళ్ళని ఇలా?"

"అవునులెండి. ఇలా ఎల్లకాలం సాగదు."

"అందుకే కృష్ణను నాతో తీసికెళ్ళిపోదామనుకుంటున్నాను."

దర్జాగా తన చెల్లెల్ని తను తీసికెళ్ళక మధ్యలో తన సలహా అడుగుతాడేమిటీ ? వెంటనే తీసుకుపొమ్మంటే బాగుంటుందా ? ఎలాగూ తీసుకుపోతున్నాడు. మర్యాదకు రెండు రోజు లాగమంటేనేం ?

"కృష్ణ లేకపోతే మాకు చాలా కష్టమేననుకోండి. అయినా మీరు తీసికెళ్తానంటున్నప్పుడు నేనెలా కాదనగలను ? పోనీ రెండురోజులాగి వెళ్ళండి."

మనసులో మదనపడుతూనే అంది.

"రెండు రోజులాగమంటున్నారా? మీమాట కాదనలేను. కానీ రెండు రోజులుంటే ఏం లాభం ? ఎల్లకాలం మీదగ్గిరే ఉంచుకోండి"

"అంటే?" వెలవెల పోతూ అంది సరళ.

"మీరొప్పుకుంటే సుదర్శనం కృష్ణను కూడా చేసుకోవచ్చు. అప్పుడు మీరింకా సుఖంగా నిశ్చింతగా వ్రాసుకోవచ్చు. ఏమంటారు?"

సరళగొంతు తడారిపోయింది. ఏమంటుంది ?

"ఏమ్మా బలి ఇస్తామంటావా ?" అని మేకపోతు అడిగితే ఏమంటుంది ?

"మీరు వాళ్ళ ఉద్దేశం తెలుసుకునే చెప్తున్నారా?"

"అయ్యో! మీరు చూస్తున్నారుగా ఇంకా తెలిసేదేమిటి? ఆ మూడు ముళ్ళూ పడకుండా ఏ అఘాయిత్యాలు జరుగుతాయోనని హడిలిచస్తున్నాను."

అదిరి పడింది సరళ. ఒక్కసారి చైతన్యమంతా నశించి పోయినట్లుంది

తన భర్తకు తనమీద ప్రేమ లేక పోయాక ఎంతవరకు కట్టేసి ఉంచుకో గలదు? పోనియ్యి! వాళ్లిద్దరినీ పెళ్లి చేసుకోనీ! వాళ్ళనైనా సుఖపడనీ! తనగతి? రావు! అవును పారిపోవాలి. తన రావు దగ్గిరకి పారిపోవాలి. ఇంక ఈ క్షోభ భరించలేదు.

"ఆయనకు కూడా ఇష్టమయితే నాకేమీ అభ్యంతరం లేదు."

తెల్లబోయాడు కృష్ణ అన్నయ్య.

"ఒప్పుకుంటున్నారా?"

"ఆ! ఒప్పుకుంటున్నాను వాళ్లిద్దరినీ పెళ్లిచేసుకుని సుఖంగా ఉండమనండి."

తెలతెలపోతూ గదిలోంచి ఇవతలికొచ్చాడు కృష్ణ అన్నయ్య. వెంటనే తన బట్టలు సర్దుకుని ఒక రిక్షాను పిలిపించి రావు ఎడ్రసిచ్చి, అందులో కూలబడింది సరళ.

16

"సరళా! నువ్వు.. నువ్వు... ఇక్కడికి కొచ్చావా? ఎవరని చేశావ్? సరళా! నన్ను కలుసుకోవద్దని చెప్పాగా? ఎందుకొచ్చిన అపార్థాలు చెప్పు? లేనిపోని చిక్కులు సృష్టించుకోవటం దేనికి?"

తలవని తలంపుగా తన ఇంటికొచ్చిన సరళను చూసి గాభరా ఆందోళన, విసుగు అన్నీ కలిపేసిన స్వరంతో అన్నాడు రావు

"అర్థాలూ లేవు. అపార్థాలు లేవు. నేవొచ్చేశాను."

"అంటే?"

"ఏకంగా శాశ్వతంగా వచ్చేశాను. నీ దగ్గరుందామని వచ్చాను. ఇంకనేమనిదాన్నే రావ్!"

పాలిపోయినముఖంతో, రేగిపోయిన జుట్టుతో, వణుకుతున్న పెదవులతో శూన్యంలోకి చూస్తున్న చూపులతో ప్రేమహారాలు వలిస్తున్న సరళను చూసేసరికి మతిపోయిందిరావుకి.

"నీ వంట్లో ఎలా ఉంది సరళా?"

"వంట్లోనా? వంట్లోకేం? అప్పుడేచావను."

"ఇప్పుడే వస్తాను—"

వీధిలోకి పరుగెత్తాడు రావు. ఒక అరగంటలో ఒక లేడీడాక్టర్‌తో సహా టాక్సీలోంచి దిగాడు.

లేడీ డాక్టర్ సరళను సమీపించి గబగబ నాడి చూడ సాగింది.

సరళ బిత్తరపోతూ "ఇదేవిటి?" అంది.

"హుష్! మాట్లాడకు – విశ్రాంతి తీసుకో! ఇప్పుడునీకు విశ్రాంతి అవసరం!"

"నాకసలు జబ్బు లేందే!"

లేడీ డాక్టర్ రావు వంక చూసింది. రావు నిస్సహాయంగా జాలిగా చూశాడు—

"అయితే, మీ అన్నయ్య చెప్పింది నిజమే నన్నమాట!"

"మా అన్నయ్యెవరు?"

"మిస్టర్ రావు!"

కెవ్వున అరిచింది సరళ. రావు గాభరాగా సరళను పట్టుకున్నాడు.

"డాక్టర్! ఈవిడ రచయిత్రి. చాలా చక్కగా రాస్తుంది కానీ, విపరీతంగా అదేపనిగా ఆలోచించి ఆలోచించి, ఇలా తయారయింది" డాక్టర్ జాలిగా సరళ వంక చూసింది. సరళ శూన్యంగా రావు వంక చూసింది. రావు తపతలి కెళ్ళమని సైగచేసి డాక్టర్ సరళను పరీక్ష ప్రారంభించింది.

"వద్దు డాక్టర్! నాకే రోగమూ లేదు. రావు మాటలు వినకండి—"

చాలా ఏళ్ళుగా సెలవు పెట్టకుండా కష్టపడి పనిచేస్తున్న గుమాస్తా ఒకరోజు తెగించి మేనేజర్ని అడిగేశాడు - తను విశ్రాంతి తీసుకోదలచానని, నెలరోజులు సెలవుకావాలని.

"నెలరోజులకి? ఏం చేస్తావ్ నెలరోజులు?" అని మేనేజరు చిరాగ్గా అడిగాడు.

"మా యింట్లో ఊగే పడక్కుర్చీ ఒకటుందండి ఒక పదిహేను రోజులు దాంట్లో కదలకుండా కూచ్చుంటానండి. తరవాత నెమ్మదిగా ఊగటం మొదలెడతానండి" అని గుమాస్తా సమాధానం.

ఆహారం

పొదుపు చేయవలసిన సమయమిదే

ఎందుకు?

లక్షలకొద్దీ ప్రజలు క్షామ బాధితులై వున్నారు. క్లిష్టమైన నెలలు ముందున్నాయి గనుక ఆహారం దాచుకోవాలి. ఆహార సమస్యను ఎదుర్కొవటానికి ఖర్చు తగ్గించాలి.

ఏవిధంగా?

అతి వ్యయముతో కూడిన విందులు, వినోదాలు మానెయ్యండి. అతిథి పరిమిత చట్టాన్ని పాటించండి. కాయధాన్యాల, పప్పుధాన్యాల వంటకాలకు కూడ హద్దులు పాటించండి. కాయధాన్యాలు సాధ్యమైనంత తక్కువగా వినియోగించండి.

ఆహారం పొదుపు చెయ్యటమంటే ఆదా చెయ్యటమే

17

"రావు ఉద్ధారకుడు."

"మీకు తెలియదు డాక్టర్! అతను ."

"అందుకే నాకు తెలియక పోవటమేమిటి? త్వరలో మేం పెళ్లిచేసుకోబోతున్నాం!"

"ఏమిటీ?"

"ఎందుకంత ఆశ్చర్యపోతావ్! డాక్టర్ ఏ మనస్తాను చేసుకోవటమేమిటనా? మనసులు కలిసినప్పుడు ఈ వ్యత్యాసాలు అడ్డ రావు."

"మీకూ మీకూ లిటరేచర్లో అభిరుచి ఉందా? రావు విమర్శించేది మీకు ఇష్టమేనా?"

"నాకసలు లిటరేచర్లో ఆసక్తి లేదు. నవలలనే కోరికా లేదు. చదివే టైము తీరికా లేదు. రావు సాహిత్య విమర్శలు చేస్తాడా? నాకు తెలీదు."

"అయితే, మీరెందుకు పెళ్ళి చేసుకుంటున్నారు?"

పకాలున నవ్వింది డాక్టర్—

"ఇన్నేళ్ళొచ్చి ఇదేం ప్రశ్న? అతను నాకు నచ్చాడు. అతనితో జీవితం బాగుంటుందని అనుకున్నాను. పెళ్లి చేసుకుంటున్నాను."

చేష్టలుడిగిన సరళ ఈ సారి డాక్టర్ పరీక్షలకు అడ్డు చెప్పలేదు.

"అదీ సంగతి! ఈ స్థితిలో ఇలాంటి మెంటల్ డిస్టర్బెన్స్ సహజమే! ఛ! ఇలాంటప్పుడైనా రెస్ట్ తీసుకోక ఆ రాత లేమిటి?"

విసుక్కుంది డాక్టర్—

"ఏ స్థితి?" తెల్లబోతూ అడిగింది సరళ.

"నీకు మూడోనెలని నీకు తెలియదా? చదువుకున్న దానివి." అంతకంటె తెల్లబోయింది డాక్టర్.

సరళకు ఊపిరాగి పోయింది. అవును. ఈ చికాకుల్లోపడి గమనించుకోలేదు. అవును. తనకు మూడో నెల!

"చెడ్డభార్య ఉంటారు. కానీ చెడ్డ తల్లులుండరు" ఎక్కడో చదివింది. అయ్యో! తనెంత నైచ్యానికి దిగజారిపోయింది? తనను తనేం చేసుకున్నా పాపముందా?

డాక్టర్ద్వారా సంగతి తెలిసి హుషారుగా లోపలి కొచ్చాడు రావు.

"కంగ్రాట్యులేషన్స్ సరళా! నాకు చాలా సంతోషంగా ఉంది. నామాట విను. నీకారచనలు మరి పిచ్చి కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకో. ఆలోచించకు."

"వెళ్తాను" అంటూ లేచింది సరళ.

"నో! నో! మీరు రిక్షాలో వెళ్ళద్దు టాక్సీని పిలుద్దాం. టాక్సీని పిలు రావ్!"

లేవబోతున్న సరళను కూచో బెట్టేసింది డాక్టర్.

రావు క్షణాలమీద టాక్సీని తీసుకొచ్చాడు. టాక్సీలో కూలబడి రావుకూ డాక్టరుకూ నమస్కారం చేసింది. ఇద్దరూ చేతు లూపారు.

టాక్సీ కదిలింది. టాక్సీవాడు ఎర్రబడిగాడు

గుండె ఝల్లుమంది సరళకు.

ఎక్కడికెళ్లాలి తను? ఈ లోకంలో తనకు స్థానమెక్కడుంది? సుదర్శనం భార్యగా కృష్ణవేణి అర్ధాంగాలు వాళ్ళిద్దరి మధ్యకి తను వెళ్ళకూడదు ఇక జీవితాంతమూ తన అన్న దగ్గిర ఇందును చూసుకుంటూ గడుపుతుంది.

టాక్సీ వాడితో స్టేషనకు పోనియ్యమని చెప్పింది.

17

రిక్షాదిగి శ్రీరాం గుమ్మంలో అడుగు పెట్టిన సరళ ఎదురుగా నిల్చున్న కృష్ణవేణిని చూసి కొయ్యబొమ్మయి పోయింది

సరళను చూసిన కొన్ని క్షణాలు విభ్రాంత పోయిన కృష్ణ వెంటనే రుద్ర కాళిలా సరళమీద ఎరుచుకు పడింది

"సరళక్కా! నిన్ను తప్పించుకో టానికి ఇంతదూరం పారిపోయొచ్చాను. ఇక్కడి కొక్కడా తయారయ్యావా? ఇక ఈ జన్మంతా, నీ బాధ నాకు తప్పదా?"

సందడికి లోపలి గదిలో ఉన్న శ్రీరాంకూడా హాల్లో కొచ్చాడు. సరళను చూసి తెల్లబోయాడు.

"సరళా! నీకిది న్యాయం కాదు. నా వ్యక్తి ప్రఖ్యాత రచయిత్రివయితే నాకు సంతోషమే కాని, అందుకోసం అమాయకురాలి సుఖ సంతోషాలను నువ్వు బలి తీసుకోవటం నేను సహించలేను" కళ్ల తిరిగి పోతుండగా కుర్చీలో కూలబడింది సరళ.

"మంచినీళ్లు" అంది.

కృష్ణకానీ, శ్రీరాంకానీ వినిపించు కునేలా లేరు ఇందు తెచ్చిచ్చింది ఆ నీళ్ల తాగేసి రుమాలుతో ముఖం తుడుచుకుంది.

"ఏమిటి మాట్లాడుతున్నారు మీరు?" అంది పూడుకు పోతున్న గొంతుకతో.

"నేను చచ్చినా మీ ఇంటికిరాను" అంది కృష్ణ రొప్పుతూ.

"నా కంఠంలో ప్రాణం ఉండగా పంపను" ఖువలు కొట్టాడు శ్రీరాం.

"భగవంతుడా!"

సరళ ఏడ్చేసింది.

"ఏడవకు సరళక్కా! పోనీ వస్తాను లే!" కృష్ణ కరిగిపోయింది.

"నీల్లేదు కృష్ణా! వీల్లేదు. ఏడుస్తే ఏడవనీ! కాస్సేపేడ్చి మరో మంచి నవల రాసేస్తుంది. నువ్వెళ్ళకు. నేవెళ్ళనివ్వను. నువ్వెళ్ళిపోతే నాకొట్టే ఏడుపే మిగులుతుంది రచనలు నాకు రావు."

సరళ ఉద్రేకంగా లేచింది.

"నా మాట వినిపించుకో అన్నయ్యా! నేను కృష్ణను తీసికెళ్ళటానికి రాలేదు."

"ఏమిటీ?"

కృష్ణా, శ్రీరాం ఒక్కసారిగా అన్నారు.

"మరెందుకొచ్చావ్?" ఈ సారి ఆర్ద్రంగా పలకరించాడు శ్రీరాం.

చించ కూడదని చెప్పింది డాక్టర్. నన్ను క్షమించు. ఇంకా కొన్నాళ్ళ పాటు నిన్ను రానుకోనియ్యను"

సరళ చిత్తరపోయి చూసింది ఇదేనా? అన్నిసంగతులూ అంతే ఇంతేనా? ఇదేనా సుదర్శనం చెప్ప దలచుకున్నది?

సరళ చూపులు సుదర్శనానికి మరోలా అర్థమయ్యాయి.

"అలా చూడకు సరళా! నన్నేం చెయ్యమంటావు చెప్పు? నీకు వంట బాధ తప్పించాను ఇంటి బాధ్యత లేకుండా చేశాను చివరకు నాకు వంట్లో బాగుండక పోయినా నిన్ను గ్రామకోనిచ్చాము ఇప్పుడు, ఇంక నీతో వేనే విధంగాను సహకరించ లేను సరళా!"

నవ్వూ సిగ్గూ ముంచుకురాగా, భర్తబాహువుల్లో ముఖం దాచుకుని గుండెల్లో నవ్వింది సరళ. సరళను ఆప్యాయంగా నిమురుతుంటూ-

"నీకు నామీద కోపం రాలేదా? నీకు కష్టంగా లేదా?" అన్నాడు సుదర్శనం ఆనందంలో బెంగను వెతుక్కుంటూ.

"ఓహ్, ఇప్పుడున్నంత ఆనందం ఈ జన్మలో ఎప్పుడూ లేదు"

భర్తను మరింత పెనవేసుకుంది సరిగ్గా ఆ సమయంలో అడుగుపెట్టిన కృష్ణ చటుక్కున వెనక్కు తగ్గింది

సరళ సిగ్గుతో కుంచించుకు పోయింది.

"అన్నాళ్లు ముగ్గురం ఒకింట్లో ఉన్నాం. ఎప్పుడూ సరళక్కయ్యని కాని, ఇంత హాయిగా ఒక్కనాడూ చూడలేదుగదా!"

అంటూ పక పక నవ్వింది కృష్ణ. నవ్వుల సందడికి శ్రీరాం కూడా వచ్చాడు

"ఏమిటి తెగనవ్వుతున్నావ్!"

"ఇన్నాళ్ళకు చూడవలసిన దృశ్యం ఒకటి చూసి ఆనందం పట్ట లేక పోతున్నాను."

మళ్ళీ నవ్వింది కృష్ణ.

"ఛీ! ఫో! కొంటె పిల్లా!"

సంగతి వూహించుకొని నవ్వు నణచుకుంటూ ముఖంతిప్పుకున్నాడు శ్రీరాం.

సరళ ముఖం సిగ్గుతో కంది పోయింది. సుదర్శనం తర్జనితో బెది రించాడు.

'అయితే, నువ్వు మాఅన్నయ్యను ప్రేమించావా?'

ఆశ్చర్యంగా అడిగింది సరళ

"సరళక్కా! కాను! కాదు! సరళాదినా! ప్రేమా గీమా నాకేం తెలీదు. నేనేం రచయిత్రిని కాను ఆ తియ్యని భావాలు పండటానికి. ఒట్టి ఆశదాన్ని నాకు నాదంటూ ఒక ఇలూ, సంసారం కావాలి దానికి నేనే రాణిని కావాలి అది మీ అన్నయ్య నాకిస్తానన్నారు. నే నా య్యనా కాయశక్తులా సుఖపెడతాను అంతే!"

ఇన్నాళ్ళుగా మనసులో మెదిలే పడుతూ భాషనివ్వలేక పోతున్న భావాన్ని అతి సునాయాసంగా చెప్పేసిన కృష్ణవేణిని మెప్పుదలతో చూస్తూ ఉండిపోయింది ప్రఖ్యాత రచయిత్రి శ్రీమతి సరళా సుదర్శనం.

సమాప్తం

తుమ్మ ముళ్ళు

చిన్నగా జల్లు తుంపర దాంతో తినుగు. అయినా తప్పదు. ఉద్యోగం అలాంటిది. పొట్ట చేత బట్టుకున్నాక ఏ ఉద్యోగమయినా చేయాలి. ఉద్యోగమన్నాక ఎక్కడికయినా వెళ్ళాల్సిందే! కుగ్రామమని తెలుసు. తూము పుట్టదని తెలుసు. గోడు వినే వారుండరని తెలుసు. కానీ విధి. కాకపోతే ఎక్కడి హైదరాబాదు. ఎక్కడి 'ఎల్లనూరు.'

బస్ దిగాను, ఎల్లనూరు అని బోర్డు ఒకటి ఉన్న నిర్జనప్రాంతంలో. చీకటి పడుతున్నట్లుంది. పక్కనే పెన్న. పెన్నానది పడి ఉంది. చప్పగా ఉంది. ఎండిపోయి ఉంది. తిన్నెలు తిన్నెలుగా ఉంది. ఒళ్ళు ఆ ఇసకలోనే అల్లాగే నడుస్తుంటాయి కాబోలు. దారిపేర్పడి ఉంది. చుట్టూ చూచాను. ఆదరిదాపుల్లో మానవుడు లేడు

చలిలాంటి వాతావరణం చలికాదు [illegible] వాతావరణం

తలకు మఫ్లర్ చుట్టాను వెలకు ఎక్కువయిన సిగరెట్ తీశాను. ఆ చిత్తడిలో – హోరు గాలిలో – వెలిగించుకోటం కొద్ది కష్టమే అయింది. లోనికి పోయిన వేడి పొగలతో కష్టం ఫలించినట్లయి హుషారు కలిగినట్లయింది.

అది బురదకాని బురద. తడి ఇసక. బూటుతో నడవటం కష్టసాధ్యమయింది. బూటు విప్పి సంచిలో వేసుకున్నాను నడక హెచ్చించాను. తుంపరల్లా మెల్లగా వర్షంగా మారిపోయింది. అల్లంతలో మసక చీకట్లో చెట్టు కనిపించింది. పరుగెత్తాను, చేరుకోవాలని. ఆత్రుత, తొందర, తడుస్తానన్న గాబరా! బురద ఇసుకలో, లోతుకు దిగజారిపోతూ ఆ ఇసుకలో, పైన వానలో ... పరుగెత్తుతుంటే కాలికిందఏదో కసుక్కుమంది.

ఏదో గుచ్చుకుంది బాధేసింది అయినా, ఆ వర్షంలో కాలు

సుషమ



ముల్లుకోసం తడమాలని అనిపించ లేదు నిల్చోటం యిష్టం లేకపోయింది. లెక్క చేయక చెట్టు నీడకి చేరుకున్నాను ఎల్లాగో. ముల్లు, ముల్లు కాలూడు కారి నెప్పి. ఆ చెట్టు కింద ఉన్న పెద్ద బండమీద కూచున్నాక గుర్తుకు వచ్చింది. పాదాన్ని చూచుకున్నాను. సెంటిమీటరు అంత ముల్లు. వాడిముల్లు. తుమ్మ ముల్లు! ముల్లు చిన్నదే అయినా ఎంత బాధ! పీకి పారేశాను.

'అబ్బా!' అన్నాను నాలో నేనే. చివ్వున రక్తం కారి బయటికి వచ్చినట్లయింది. ఎర్రగా ఉంటుంది అనుకుంటూనే చేత్తో పాదాన్ని రాసుకున్నాను మెల్లగా! ఎవరూ పక్కన లేనప్పుడు నా స్వగతాలన్నీ ప్రకాశం కావడం నాకు మామూలే...

'ఎవరు బాబూ?'

. గుళ్ళో నిశ్శబ్దంలో చిరుగంటలు మోగించినట్లయింది! ప్రశాంత నిశీధిలో పారవశ్యంతో కోయిల కూ అన్నట్లుంది. అర్ధరాత్రి పెద్ద భవంతిలో వీణ మార్మోగినట్లయింది. అంత మధురంగా ఉంది ఆ పలుకు. అంత తీయగా ఉంది ఆ పిలుపు.

అటు కేసి చూశాను. మసక చీకటే అయినా కనిపించింది. చెట్టు కింద నీడలోనే అయినా కనిపించింది. ముద్దు గొలిపే రూపం. మరులు గొలిపే రూపం...ఎర్ర చీర కట్టింది. చిలుకపచ్చరవికె తొడిగింది. సిగలో మల్లెపూల దండ తురిమింది. పిక్కల వరకు తడవకుండా చీర కుచ్చెళ్ళని ఎత్తి నడుములోకి దోపుకుంది బలిష్టమైన పిక్కలు నున్నగా ఉన్నై. పైట నగ్నంగా ఉన్న బెత్తెడు పొట్ట అందాన్ని ఇనుమడింప చేస్తోంది. విశాల నేత్రాల్లో వింతకాంతి ఉంది. కొనదేరిన ముక్కులో అందం గూడు కట్టుకుని నిటారుగ్గా నిల్చుని ఉన్నట్లుంది. చిరుగడ్డంలో చిత్రకారుని 'ఫినిషింగ్ టచెస్' ఉన్నాయి.

'జాగ్రత్తయ్యా!...తుమ్మముల్లు. తుమ్మముల్లు గుచ్చుకుంటే బాగా నొప్పి. ముల్లూడ పీకినా నొప్పి మాత్రం ఉంటుంది!'

మూగనయి పోయాను. సోగ కన్నులని చూస్తూ... రోగినయి పోయాను ఆరోగ్యంగా ఉన్న ఆ బుగ్గల్ని చూస్తూ. అంతెత్తు ఆ రొమ్ముని చూచి అవాక్కయి పోయాను.

వర్షం యింకా హెచ్చింది. జోరున కురుస్తూ... హోరని శబ్దం చేస్తోంది. లేచి నిల్చుందా మనుకున్నాను. నిల్చోలేకపోయాను. ఆకలితో పేగులు అరుస్తున్నాయి. ఒళ్ళు స్వాధీనం తప్పుతోంది. ఒడుదుడుకుల రోడ్డులోని బస్సు ప్రయాణంతో.

సుతారంగా చంకలోని గంత దించింది. తలెత్తి చూశాను. బాగా తడిసి పోయింది ఆమె. పక్క

పెల్చేమన్నాను. ఆ చెట్టుకి ఆ ఒక్క వైపునే జల్లు కొట్టుతుండాఉంది.

తడిసి పోయిన ఆ మనిషి ఒంపు సొంపులని చూచి మది పరవశించింది. మరి చెట్టుకింద మున్న దొకే జండ. జల్లు కొట్టునిది ఒకే 'ప్రక్క.' ఈ కొస నొకరు ఆ కొస నొకరూ. మధ్య అడుగు దూరం మాత్రమే ఉంది ఖాళీ.

అంతే ఉన్నట్టుండి గాలి వాటు మారి పోయి జల్లు నా కేసి కొట్టటం ప్రారంభించింది. అసలే చలి, వణుక. జల్లు కొట్టేస్తే... ? ముఖం పక్కకు తిప్పుకున్నాను.

"అయ్యయ్యో ? ఎట్లబ్బా ! నా నెక్కువయి పోతాందే ! జల్లు మీ మీదికే కొడ్తాందే ... ?" అంది.

ఆ మాటలో ఎన్నో అర్థాలు! ఎంతో భావన. ఆ అడుగు దూరం జరగొచ్చు నేను. జల్లుకూడ తగులక పోవచ్చు జరిగానంటే ... కానీ ... ?

ఆవిడ అదే ఆలోచిస్తూంది కాబోలు. పరాయివాడే అని ... ? దగ్గర చేరనిస్తే ... ? అని. నమ్మవచ్చా ? అని ... కానీ, కానీ, ఆమె పాటి మనిషి. మానవత ఉన్న మనిషి.

"పోనీ... ఇంకా ఈతట్టుకి రాయ్యా ! జల్లు పడదు" అంది. ఆ అనటంలో ఏదో సందేహం ఉండక పోలేదు.

జరిగాను. దగ్గరిగా జరిగాను. ఓ రకమయిన వాసన. మల్లెపూల వాసన. కొత్తచీర వాసన. మనిషి వాసన. మగువ వాసన. మత్తుగా ఉంది. చిత్తుగా ఉంది. విభాయించుకోడం కష్టంగా ఉంది.

'యాడ బోతాండ వయ్యా !"

'యల్లమూరు ... !"

'జాలే ... ! కడావటి బస్సు లొచ్చినావేమో గదా ?"

తలూపాను ఔ నన్నట్లు. మరి నా ఆ మూగ సమాధానం ఆమెకి అర్థమయిందో లేదో తెలీదు. కాను

కంపెనీ యజమాని ఆరోజు తన ఆఫీసుకి రాగానే అందర్నీ పిలిచి తను కొత్తగా విన్న రెండు జోకులు చెప్పాడు. అంతా విరగబడి నవ్వేశారు. ఒక గుమాస్తామాత్రం మొహం చిట్లిస్తూ నిలబడ్డాడు.

"ఏం నువ్వు నవ్వటం లేదేం? జోకులు అర్థం కాలేదా ?" అని యజమాని అడిగాడు.

"అది కాదండి. నేను రాజీనామా ఇచ్చి ఇంకో కంపెనీలో చేరబోతున్నాను" అని గుమాస్తా జవాబిచ్చాడు.

శక్తి చలించి పోతోంది. నా స్వాధీనం తప్పి పోతోంది. నన్ను కాదని పోతోంది. ఆ చలి ... ఆ వర్షం. పక్కన ఆ పిల్ల. చుట్టూ చీకటి... ఏదో వేడి కావాలని అనిపించింది. దహించి వేసే వేడి కావాలి. ఊలు దుప్పట్లతో కోసు కోసి చలి. వేలు రగ్గులతో ఒగ్గిపోని చలి. తెలుసు మందు పక్కనే ఉందని. ఉపయోగించే విధానం తెలుసు – కానీ... ఇది అటువంటి మందేనా? అని.

దరికి తీసుకు కొరికి వేయాలో? వీరికి వేసుకు ఊరకుండాలో?... అంత రాత్రిలో, ఆ చీకట్లో, తమ్మ పొదల్లో అడిగే దిక్కు – ఉండదు అరిచినా ఆలకించేవాడు ఉండడు. కానీ, చాచి దెబ్బవేస్తే వచ్చి ఊరకునేది ఖాయం. అందునా వచ్చే ముందు నెయ్యాలు అన్నమాటలు. ?

"జాగ్రత్తరోయ్! ఎల్లనూరు, పెన్నసీరు. వెకిలి వేషాలు వేస్తే నీ ప్రాణాలే వెలికి తీస్తారు. కట్టు తెగిన పిల్లయినా, గుట్టుగానే ఉంటుంది. కస్సుమనే నాగయినా, కవ్విస్తూన్నా ఊరకుంటుంది. వేర తీసి పోయావో కోరవిప్పి కాటేస్తుంది..."

ఆమాటలు గుర్తుకువచ్చి, అంతెత్తు ఉప్పొంగిపోయిన నా ఆ ఆవేశం చప్పున చల్లారిపోయింది..

కానీ వానయితా నిలువదు.

ఏ పేరమ్మాయ్?..."

"...నీకేంటికో...?"

ఆ మ్మో గడుసుదే. ఏమో నవ కున్నానే.

"పనే దీ చెప్పరాదా?"

"...పెన్న...!"

"ఊ పెన్నా...!"

"ఊఁ...!"

"ఏం పని చేస్తా...?"

పలుక లేదు పెన్న. ఎందుకో? నన్ను చూచి బెదురుతోందా?... నా ప్రవర్తన బాగులేదా? లేక నాలోని భావాలని కనుక్కుందా? అడిగిన ప్రశ్న ముప్పు తేదే? నుడివిన తీరు తప్పుకాదే! మరెందుకో?

వర్షం నిలిచినటయితే గంప చంక నెత్తుకుని నించింది పెన్న.

"ఊర్లోకేనా?" అంది.

కోపం ఉన్నట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అంత కోపంలోను మానవత్వం ఉంది. ఎదుటి వ్యక్తిని విడిచి వెడితే, తెలిసి వ్యక్తిని, తీరా ఆ మధ్య దారిలో వదలిపోతే అన్న బాధ కనిపించింది. ఊఁ... అన్నాను. నడిచింది ముందుకు.

జారు ముడి వేసినా, అందమైన సిగ చుట్టినట్టుంది. నూనె లేని కురులే అయినా నిగనిగలాడు తున్నాయి వానకు తడిసి యి. చౌకరకం చీర అయినా, జరీ చీరని మించిన సౌందర్యం కనిపిస్తోంది. నగలు లేకపోయినా వగలు చాలు

పెన్నక్క. ఉగ్గాణే సరు ముదాలు ఒయ్యారపు నడక లాలు...

అల్లాగే కమమరు గయ్యే దాకా చూచాము కదలి కల్ని చూచాము. మనసు కుదుట పడ్డదాకా చూచాము. లేస్తూ లేస్తూ పెన్నలోని తడి యిసు కని పిడికిల్లోకి తీసుకున్నాము. వాస నలేదు రుచి లేదు. కానీ అదో అందం ఉంది, యిసుకలో. ఎర్రగా ఉంది. తెల్లగా ఉంది. ఆ రెంటి కలయిక ఉంది. ఏదో ఆకర్షణ ఉంది.

అడుగుతీసి అడుగువేస్తూ, ఆలో చిస్తూ, నడక సాగించాను వర్షం కాలూరు నీళ్ళు ఇసుకలో నిలవి పాదాలు కూరుకు పోతోంటే, ప్రయత్నాన పైకి తీసుకుంటూ నడుస్తున్నాను. ఇప్పుడు చలిలేదు కానీ గాలి ఉంది వాన వెలిసిం తరువాత వీచే కల్లటి గాలి, మన సుకి ఆహ్లాదం కలిగించే గాలి.

నా కోసమని ఎదురు చూస్తున్న కరణంగారి అందమయిన ఆతిథ్యంలో హాయి అనిపించింది. గోరు వెచ్చని నీటితో స్నానం కానిచ్చాను. మల్లె పూల్లాంటి అన్నం తిన్నాను. ఎన్ని చేస్తున్నా ... ఆ గింట కింది ఆ రూపం అలా మనసులో ఆడుతూంది...

చల్లని గాలివీచే చిన్నని గదిలో, తెల్లటి పక్కమీద దోమతెరల కింద పడుకున్నాము. నాలుగయిదు గజాల

ఎన్ని కష్టాలొచ్చినా సరే, ఎవరితో నూ చెప్పుకోకుండా నిశ్శబ్దంగా భరించ డం పెద్ద కష్టమేం కాదు— ముఖ్యంగా మనం అలా నిశ్శబ్దంగా భరిస్తున్నామన్న విషయం అందరికీ తెలుసునని మనకి తెలిసి నప్పుడు!

దూరంలో ఓపాక. కిటికీకి అవతల వెన్నెల పందిరి. పందిరికింది చక్కటి దిమ్మ నడుం దగ్గరికి వెళ్ళాను. నేను వచ్చా నని. ఏక నవనాగరికత వల్లనో కట్టిన పల్చటి 'నైలాన్' తో అతలా గించాను. పండు వెన్నెల కాస్తోంది. వెన్నెల్లో పెన్న. అర్ధనగ్నంగా పెన్న. బిగుతుగా ఉన్న పెన్న పరువ, అతుక్కు పోయిన బట్టల్లో అప్పుడు చూస్తే, అద్దు కట్టిన చీర చిరుగు తోంది, వెన్నెల వెలుగుతోంది, విచ్చలవిడిగా పరుగుతీసే పెన్న పరువం యిప్పుడు కనిపిస్తోంది. వయసు తొందర చేసింది మనసు ముందర పరుగెత్తింది. పెన్న ...! పెన్న ...!

"పెన్నా!..." అని అరిచాను.

"ఏమిటోయ్!"

కళ్ళు నులుముకుంటూ లేచాను కల చెదరిపోతే లేచాను, కానీ కలకి వాస్తవికతకి, అంత భేదం కనిపించ లేదు నాకు. మదిలో అనుకుంటూన్న పెన్న, కలలో కనిపిస్తూన్న పెన్న కళ్ళెదుట ఉంది కాబట్టి

"నీవా పెన్నా ? ..." అన్నాను.

"యాందబ్బా! పొద్దున్నేస్తానే నా పేరంటూండారే ?"

"పెన్నంటే నీవే నేమిటి ?"

"మల్ల ? ఇం కె వ రు న్నా రీ ఊల్లో ?"

"ఉన్నారు... ఉన్నారుగానీ... !"

"గానీ... ?"

"చెప్పనా ?" అంటూ... ఎందుకయినా మంచిదని ముఖం మరోవేపు తిప్పుకుని అన్నాను.

"నీకన్నా అందంగా ఉంది. తెల్లగా, ఎర్రగా ఉంది. వింతగా ఉంది. పట్టుకుంటే మెత్తగా ఉంది..."

తిరిగి చూచాను. పెన్నకేమో కోపం వచ్చింది గావాలన్ను అనుకున్నాను. నవ్వుకున్నాను.

కాలకృత్యాలు తీర్చుకున్నాను. చేతి అద్దాన్ని గోడకి తగిలించుకుని జుత్తు దువ్వుకుంటున్నాను. పెన్న! తలుపు దగ్గర నిల్చున్న పెన్న... కనిపించింది! ఇప్పుడు నిన్నటి గుడ్డల్లేవు. కానీ నిన్నటికి ఇవాల్టికి

చాలా తేడా ఉంది. ఆ తేడా కూడా అందంగా ఉంది. చదువూ, సంస్కారం లేని ఈ పెన్నలో ఇంతటి 'ఆర్టిస్టిక్ సెన్స్' ఎట్లా వచ్చిందని అని, ఈ కలర్ మేచింగ్ ఎలా తెలుసునని ఆశ్చర్యపోయాను. ఎర్రటి చీరకి, చిలుక పచ్చని రవిక నిన్న వేస్తే, ఇవ్వాళ చిలుక పచ్చని చీరకి ఎర్రటి రవిక వేసింది అందంగా. నుదుటిమీది కాసంతటి కుంకుమ లోని చెమ్కా తళుక్కు మంటూంది. ఒక పాదం గదిలో వేసింది. ఇంకో పాదం ఎత్తిపెట్టి ఉంది లేనడుము వయ్యారంగా వంగి ఉంది. గడప దగ్గర నిలుచుండి పోయిన ఆ భంగిమ ఎంత అందంగా ఉందనీ?

"కాఫీ!" అంటూ ఆగిపోయింది పెన్న.

'అలా పెట్టి వెళ్ళు!' అన్నాను.

మళ్ళా ఆ రాత్రి కనిపించింది పెన్న. నా కని ప్రత్యేకించిన గదిలో ఉన్న తెల్లటి పక్కమీది గుడ్డని దులుపుతోంది.

ఎంతకని ఆ వేశాన్ని అణచుకోను? అయినా అంత తెలీకుండా ఏం? ... నా హావభావాలని అర్థం చేసుకో లేదా ఏం?.. నా చూపులోని ఆశని గమనించి ఉండదా ఏం?...కానీ...అదో సిగ్గు. అదో భీతి. అడబుద్ధి.

లోన గదిలో పెన్న ఉన్నట్లే తెలీనట్లూ - అదేదో చాలా సాధారణంగా చేస్తున్నట్లు; మనసులోని విఙాన్ని బయటకి, ముఖంలోకి, కళ్ళలోకి కనరాకుండా - ఎంత నటించానో?

తలుపు వేశాను. గట్టిగా వేశాను. వేస్తూ, గొళ్ళెంపెడుతూ కావాలనే సద్దు చేశాను. ఏమీ ఎరగనట్లు వెనక్కి తిరిగాను. పైని వదులు చేసుకుంటూ దూరాన కిటికీలోంచి కనిపించే కటిక రాత్రిని చూస్తున్నట్లు;...అంతా నటనే. లోన పెన్న ఉందని తెలియనే తెలుసు.

"అరే!... పెన్న! నీవులోపలనే ఉన్నావా?"

"పెద్ద ...తెలియనట్లు!"

చాలు. ఆ పదం చాలు. ఆ భావం చాలు. ఆ ముఖం చాలు. కన్నుల్లోని ఆ చిలిపితనం చాలు. నేను అన్నీ తెలునుకునే కావాలనే చేస్తున్నట్లుగా, తెలుసుకుంటే చాలు. లోకాలు జయించవచ్చు ... పెన్న ...

"పెన్నా ...!"

ఇంచుమించు దగ్గరిగా చేరిపోయాను. చేతిలో చిక్కించుకున్నాను. కానీ...ఛెంగున పట్టు తప్పించుకుని గిరుక్కున తిరిగిందీ పుటుక్కున జారిపోయింది కౌగిట్లోంచి. తిరిగిన ఆ విసురుకు వేసుకున్న జారుముడి విడిపోయేట్టు నీలికురులు పెన్న వెనక భాగాన్నంతా కప్పివేశాయి ఇంచుమించు ముడిచిన ఎర్రమందారం జారి పడిపోయేట్టు; నా మనసులో వలపు పెగలు రేగేట్లు; [illegible]

కొంప .తెరలు కప్పివేశాయి. కన్నుల్లో కామం కాలూకు పొరలు కప్పివేశాయి.

ఇంకా చల్లారని ఆవేశంతో, పెనుగులాడింది. పట్టు విడిపించుకుని జారిపోయిందే అన్న అవమానంతో మరోసారి ఇంకా దగ్గరికి వెళ్ళి భుజాలు పట్టుకున్నాను 'పెన్నా!' అంటూ.

ఛెళ్ళుమంది చెంప! అటువక్క ఇటువక్క. ఒక్కసారి. రెండుసార్లు. వటవట! కళ్ళు తిరిగేట్టు. మైకం తొలిగేట్టు. ఆవేశం చచ్చేట్టు తిరిగి ఈ లోకంలోకి వచ్చాను. పెన్న పెన్నలాగా లేదు ఆవేశంతో ఉంది అంత చిరువిలోనూ ఆగ్రహం ఉంది. వరదలు వస్తే ఉరకలు వేసే గోదావరిని మించి ఉంది.

చేసిన తప్పుకు తలెత్తలేక పోయాను. వెంటనే వెళ్ళిపోతుం దనుకున్నాను ఆవేశంలో ఏమో చేస్తుందనుకున్నాను కరణంగారితో చెప్పేస్తుం దనుకున్నాను తన వారికి చెబుతుం దనుకున్నాను. పెన్నకే యింకోటి ఆవేశం ఉంటే ..; అయినవాడో - అయ్యేవాడో ... గాని తలుచుకుంటే ? మరె లు విరగ [illegible]. ఏముకలు కనిపించకుండా [illegible]చేస్తాడు. వాడు చెప్పింది నిజమే. తప్పుమనే వాడు కూడ కవ్విస్తుంటే [illegible]తుంటుంది. మోతతప్పితే మాత్రం [illegible] తిప్పటం [illegible] తలెత్తి [illegible]ను. పెన్న ఏడ్పుతున్నా పెన్న!

పెన్న యింకా ఉంది. విడివడ్డ కురులను తీసి వెంట ముడి వేసుకుంటూంది. తొలగవడ్డ కొంగు తీసి నడుముకు బిగించింది అబ్బ! ఎంత ధైర్యం. దెబ్బతప్పించుకున్న దెబ్బ లితో నేనా పరాచికాలు? కనీసం ఆ భయమయినా కళ్ళల్లో లేదే? మళ్ళీ వెళ్ళి జబ్బ పట్టుకుంటే? ఏమిటీ ఈ పెన్న ధైర్యం? తెగించలే నన్నా? తెగించననా?

లేచాను. అంతదాకా లేని నెప్పి; అంతదాక బాధించని కాలి నెప్పి; ముల్లు! తుమ్మముల్లు. అదోలా కలుక్కుమంది మనసు బాధతో చివుక్కుమంది అబ్బా అన్నాను.

పాదమెత్తి చూచుకున్నాను. తుమ్మముల్లు గుచ్చుకున్న చోటు. అక్కడిదే ఆ పోటు.

'నేం చెప్పలేదాయ్యా! తుమ్మ ముళ్ళు మా పెద్దదనీ .. కావాలని నీవు పోవు అది గూడ రావాలంటుని నీ దగ్గరికి రాదు కానీ రెంటిలో ఏది జరిగినా నెప్పి మాత్రం కానా ఉంటాది కదా!' ఆపేసింది పెన్న .. ఉన్నట్టుండి లేచి, నా కళ్ళ లోకి సూటిగా చూస్తు అంది. '...అయ్యా! ఇంకోటి చెప్తాన్నాయి నూ.. ఆడదాని మనసూ అంతే తుమ్మ ముల్లు మాదిరే ఉంటాది. పోయిందిలే అని తీసేసినా.. సూదు యిప్పుడెంత [illegible] ఉండాదో? నొప్పుండాదో? [illegible] అట్లే ఉంటాది. [illegible] [illegible] తనదవుతుం

దనుకో క...; ద...ము వి చ్చి
న ం త మా త్రంతో సరస
కొస్తుందనుకోవాల ; అడ
కూతురంటే అంత అలుసు
చెయ్యద్దు! అ యి నా
అయ్యా అంత మా సెద్ద
కా మ ం గామంటె మా
నాగ్గాడికి పె ప్పే సా లే;
అలగా రకం పి ల్ల ల్ని
మూడినిమిసాలల్లో ముంద
రే స్తా డే? అ యి నా
అ య్యా యి దే ం

పాడుబుద్ధి నుగా బట్టిసరిపోయింది. యింకో రియుంటె... ఈ పాట్ను సెప్పంటే నీ దేగం బుగ్గి అ యి పోయి ఉ ధక పోనేం?..."

బయట తలుపు దగ్గర సద్దయింది. ఎవరో బలంగా త లు పు కొ డు తున్నారు.

"పె న్నో య్... పెన్న!..." అంటూ.

"ఓ య్యా! ఓ కొ త్త య్యా! పె న్న వు ం డా దా లో వ లా! వాకిత్త య్యా!" అని

అ మ్మో నా గ న్న! పెన్నకే యింత ఆ వే శ మూ - కో ప మూ ఉంటే?... అందునా ఇక్కడ... ఈ రా త్రి ... ఈ గ ది లో... ఒ టరిగా...? హే భగవాన్! గుండెలు గుభిల్ మన్నాయి అచేత నుడినై పోయాను. ప్రాణం పోతుం దని గాదు, ప రు వు పోతుందని.

తమ్ములు తింటానని గాదు, ... సొగలదని ...

"ఛా! పెద్ద మొగాడివి ... టలు గార్సుకునేంత ...? ... ఏంటికి? మా నాగ ... దేం గాదులే. నీచంగా ... కోనే లేదు సదు వెక్కు ... అ బుద్ధులు. కాస్తంత ... పెళ్ళాం మాట్లాడితే స్నా లు...? వరాయోళ్ళ పెళ్ళాం కాస్తంత సను వుగా మనుత్తే సాలు. ఛీ... ఛీ... !"

అంటూ నేనడచింది తలుపుదగ్గరకు. గొళ్ళెం తీసింది పెన్న. ... యేమని దూసుకు వస్తూనే పెన్నని గట్టిగా హత్తుకుని గిరగిరా తిప్పాడు పెన్నని నాగన్న ఎత్తి...

"నాకు సెప్ప లేదేంటికే? వాకి లేసు కొందుముగదా యిద్దరం..!"

"ఛీ! ఫో మా మా! ... నూడు!" వేలెట్టి నన్ను సూపించింది పెన్న.

"భలే! ఊర్కో. ఎప్పుడూ పీకు ఆ మాటే... ! అయనెవరో తెల్సా ఆఫీసరు... !"

పని అయిపోయిన మర్రోజు. గది తోమటానికి వచ్చిన పెన్నని పిలిచాను.

"ఏమయ్యా !"

"వెళుతున్నాను... !" ముక్తసరిగా అన్నాను. మంచిదయ్యా!అమ్మ యొస్తే వాకత సెప్తావా అయమ్మకి!" అడోలా నవ్వింది.

అంతకోపంలోనూ నవ్వు రాక పోలేదు నాకు.

"ఇంద !" పదిరూపాయల నోటు యివ్వబోయాను.

"వద్దయ్యా ! ఉఙ్జీ ! నీ కాడ్నే ఉంచుకుని, అమ్మయ్యకి నా పేరిట అగ్గువలో ఓ కోక కొని యివ్వు... పాలు... !"

"ఊహూ అలాకాదు. ఏదో ఒకటి తీసుకోవాలి. పోనీ, యింద ఈ పర్సు తీసుకో. నాగన్న కివ్వు. నాగన్నని నీవు ఆ పర్సులో చూస్తే నేను గుర్తొస్తుంటాను !"

... అయినా అంది.

ఓ ! యింత పెద్ద "అంగీ... తీకయ్యా !" అని. పెన్న కనిపించిన ఆ తృప్తి చాలు. చూశాక నాకు మనసులో తృప్తి కలిగింది.

"నయితే..."

మాట !"

పోయాను. కన్నీటితో ... వచ్చింది పెన్న. దగ్గరికి వచ్చి చెంపలు రాసింది. మృదువుగా మెత్తగా మధురంగా.

'శానా గట్టిగా కొట్టినా గదా ! ఛ. పాపిష్టిదాన్ని... అయినా ఏంటి కయ్యా నాతో అడ్డావు ఆ య్యా: ఆళ్ళట్లు నేనూ మా పెన్నే రూ ఒకటి. సరదలొస్తే మా ఏటిని పట్టలేం... !" అంది

పెన్న అలా రాస్తుంటే ఆవేశం కలగలా. ఆదరణ గలిగింది. కామం కలగలా కరుణ కలిగింది. ఓ ప్రేమ గలిగింది నా చెల్లాయి రాస్తున్నట్లు. నాన్న కొడితే అమ్మ అనునయిస్తున్నట్లుంది "అబ్బ ఎంతగా కొట్టేర్రా !" అని.

నడక పెంచ్చించాను. పెన్నా నదిలో. మనసులో ఆ పెన్న గుర్తుకు వస్తూంటే ఎక్కడో అడుగేశాను దారితప్పి. కలుక్కుమంది కాలు. పాదం ఎత్తి చూశాను. ముల్లు గుచ్చుకుంది. తుమ్మముల్లు !

***

పొట్టి కథలు

"...ఇప్పుడు ఏ పని చెయ్యడాని
కైనా కంప్యూటరు వున్నాయి."
"మరి, మనుష్యు లెందుకు?"
"కంప్యూటర్లు కనిపెట్టడానికి."

—"బంటో" మద్రాసు

*　*　*

అర్ధరాత్రివేళ కాన్ స్టేబులు ఇంట్లో దొంగలు వచ్చారు. అతని భార్యకి మెలకువ వచ్చింది. "ఏమండోయ్. ఇంట్లో దొంగలు వచ్చారు. లేవండి" అని లేపింది.

కాన్ స్టేబులు వరాకుగా చిరాకు పడుతూ "వస్తే వచ్చారు లేవే! ఇప్పుడు డ్యూటీలో లేనుగా!" అన్నాడు.

*　*　*

ఒక తాగుబోతు రోడ్డు పక్కన ఎలక్ట్రిక్ లైటుకింద ఏమిటో వెదుకుతున్నాడు. దారేపోయే దానయ్య "ఏమిటోయ్, వెదుకుతున్నావ్?" అన్నాడు.

"చిల్లరడబ్బులు పడ్డాయి. వెదుకుతున్నాను" అన్నాడు తాగుబోతు.

"ఎక్కడ పడ్డాయి?"

"అదుగో అటుపక్క పడ్డాయి."

"అక్కడ పడితే ఇక్కడ వెదుకుతున్నావేం?"

"అక్కడ చీకటిగా వుందిరా! అందుకనే ఇక్కడ వెదుకుతున్నాను" అని సమాధాన మిచ్చాడు తాగుబోతు.

—బి. గణపతిరావు
హైదరాబాదు

*　*　*

కొత్తగా వచ్చిన కోడలపిల్ల చేత, అత్తగారు ఇల్లంతా శుభ్రం చేయిస్తోంది. కాని ఆమెకు ఎంత సేవయినా తృప్తి కలుగలేదు. ఇంకా అశుభ్రంగా ఉందని, బూజులు

వదల్లేదని, సామానంతా [illegible]శాన్నా. ఈమధ్య టీసీ తీసుకు ఉందనీ అంటోంది. కొం[illegible]యాడు!"

...వైం ఆ కోడలుపిల్ల అత్తగారి కళ్ళ ద్దాలు తీసి చక్కగా తుడిచి అత్త గారికి తిరిగి ఇచ్చేసింది అత్తగారు ఆశ్చర్యపోయింది. "అరె! చిటి కెలో ఇల్లంతా శుభ్రంగా అద్దంలా తయారయిందే!" అంది.

* * *

"ఆకుకు ముల్లుమీద కోపం వచ్చినా; ముల్లుకు ఆకుమీద కోపం వచ్చినా ఆకుకే నష్టం. అలానే, ప్రేక్షకులకు చిత్రపరిశ్రమపై కోపం వచ్చినా, చిత్ర పరిశ్రమకు ప్రేక్షకులపై కోపం వచ్చినా చిత్ర పరిశ్రమకే నష్టం!" అని మొన్న ఒకాయన అన్నాడు.

—ఎన్. వి. ఎస్. ఎన్. మూర్తి

బరంపురం

* * *

"ఏమిటబ్బాయీ, చదువు రోజు రోజుకీ ఇలా తగలడుతోందేం? నువ్వు క్లాసులో ఆఖరు వాడివిట, ఇవాళ తెలిసింది!"

"అవున్నాన్నా. ఈ తప్పంతా రమణయ్యది."

"ఏం, వాడేంజేశాడూ, మధ్యని?"

"మొన్నటిదాంకా ఆఖరు వాడు

* *

"మనకి తెలియని విషయములలో అనుభవజ్ఞులు చెప్పినట్లు వినవలెను. అట్లు చెప్పువారలలో ముఖ్యులు ... ... ఏదీ, రామకృష్ణా, ఒక ఉదాహరణ ఇయ్యి!"

"క్షౌరం చేసుకొనునప్పుడు మంగలి చెప్పినట్లు వినవలెను."

"ఛీ ... ఏదీ బ్రహ్మచారీ, నువ్వు!"

"ఫొటోగ్రాఫరు చెప్పినట్లు వినవలెను..."

* * *

టీచరు :— కాళ్ళు ఎందుకురా, మనకి? — సుబ్బారావూ?

సు :— ముల్లు విరిగితే తీసుకోడానికండి.

టీచరు :— కృష్ణమూర్తి, నువ్వు!

కృ :— జోళ్ళు తొడుక్కోడానికండి.

టీ :— రామబ్రహ్మం, నువ్వు!


రా :— ఏదేనా తొక్కితే కడుక్కోడానికండి.

టీ.—ఛీ. అప్రాచ్యపు వెధవల్లారా! నడవడానికని ఒక్క వెధవ కూడా చెప్పడేం?

మోహనరావు :— తమరు చెప్పేరు కదండి!

—"భ రా గో"

***



కాళ్ళరిగే వరకూ ఊరి నలు మూలలా తిరిగి చివరకు నడవడానికి కూడా ఓపిక లేక — హోటల్ మిలాప్ వరండాలో దిగులుగా, నిరాశగా, నిస్పృహగా నిలబడి అటూ యిటూ చూస్తున్నాడు సుజన.

"బాబూ... ఒక... పైసా..."

స్వప్నసుందరి ప్రేమ పిలుపుకలె వెయ్యిరెట్లు మధురంగా — ఆశలు కొలుపుతూ — వినిపించిన ఆ స్వరానికి — అతను ఒక్కసారి కాలా ఆశలు కళ్ళల్లో నింపుకుని ఆ వంక చూసేడు.

ఆ క్షణంలో ... కళ్ళు అమావాస నిశి మేఘాలపై మెరిసిన ఒకే ఒక్క మెరుపులా ... కాంతులు నింపుకున్నాయ్

అతని నయనాలలో కోటిదీపాల కాంతి కూడా సరితూగనంత ఆశా కిరణాల వెలుగు ఉదయించింది అతని వొళ్ళో ఒక్కసారి వెయ్యి ఏనుగుల బలం వచ్చింది.

తల్లిని విడిచి యువతలకు రాలేని పసిపాపలా — దుఃఖ దృశ్యం నుంచి మరలి రాలేక అక్కడే స్థిరపడిపోయిందతని దృష్టి కొన్ని క్షణాల పాటు.

సంతోష సంభ్రమాలు ఒక్కుమ్మడి ముప్పిరిగొనగా అతని పారవశ్యంలో కొన్ని నిముషాలచేతనుడై నిలచి — అంతలోనే తేరుకుని — మెల్లగా మెట్లు దిగి — తన దృష్టి కేంద్రీకరించబడిన ఆ స్థానానికి చేరువగా వెళ్ళి నిలుచున్నాడు

"బాబూ ... పైసా .." బహు దీనంగా అర్థిస్తున్నాడు బిచ్చగాడు — తరతరాల దారిద్ర్యం నరాలలోని సత్తువన్నీ పీల్చి నరరూపం మాత్రమే మిగిల్చిన నిర్భాగ్యుడు.

ఇచ్ఛాపురపు రామచంద్రం

'నాతో వస్తావా?...'

పరికించి చూసేడు పేదవాడు.

గత జీవితంలో ఏనాడూ అనుభవానికి రానిదీ; ఆశించలేనిదీ అయిన ఆహ్వానం!

అంతస్థులలో ఆయనకూ తనకూ ఊహించలేని తారతమ్యం.

అనుమానాలతో — ఆశలతో — అట్టే మనిషిలాలేని - ఆ స్వరూపం సుజన వెంట కదిలింది - అస్థిపంజరానికి చలనం వచ్చినట్లు. సుజన ఉరకలూ పరుగులూ పెడుతున్నాడు నడవబోయే మైలు దూరమూ మూడంగల దూరంగానే కనుపిస్తూందతని ఉత్సాహంలో. కొన్నిక్షణాల క్రితం వరకూ ఆవరించిన నిరాశాంగులూ ఒక్కసారి ఆశగానూ ధైర్యంగానూ పరిణామం చెందడంతో అతనికి కొత్తశక్తి కలిగింది

తన అన్వేషణ సఫలమౌతుందన్న ఆశతో అతను ఆత్రుతగా నడుస్తున్నాడు.

అతని కళ్ళ ఎదుట — మనుషులు లేరు... వాహనాలు లేవు..

ఉన్నదొక్కటే. రంగు రంగుల భవిష్యత్తు ... కలలో సుందరిలా ఊరిస్తూ, ఉవ్విళ్ళూరిస్తూ.

అతనికి పూర్తిగా విభిన్నంగా ఉన్నాడు పేదవాడు.

భారమైన వర్తమానం—అతని పాదాల కడ్డు పడుతోంది.

బాధాకరమైన గత — అతని గమనానికి నిరోధమౌతోంది.

ఊహాకందని - విశృతంగా ఎదురౌతున్న భవిష్యత్తు—అతనికి భయం కొలుపుతోంది.

అతని స్థితిలో అడుగుతీసి అడుగు వేయడం అంత సులభమేమీ కాదు. ఇన్ని నిరాశల చీకటిమధ్య ఒక సన్నని చిన్ని ఆశాకిరణం తాత్కాలికంగా వెలుగుతోంది. కాబట్టే ఆ క్షణాలను జయించడానికి తనలో మిగిలిఉన్న అతి స్వల్పమైన శక్త్యుత్సాహాలను వెచ్చిస్తూ ఎలాగో ముందుకు సాగ గలుగుతున్నాడు.

సుజనకీ అతనికీ నడుమ కొన్ని గజాల దూరం -

కొన్ని దశాబ్దాల అంతరం.

యౌవన ప్రాంగణంలో నిలచి— విషాదంగా ఉన్న వర్తమానాన్ని భవిష్యత్తు బంగారు కలలలో ఊ చేస్తూ — తన ఆశలు సఫలమయ్యే క్షణాలకోసం ఉత్సాహంగా నిరీక్షిస్తున్న సుజనకీ — వృద్ధాప్యపు చివరి అంచున - జీవితానికి చరమగీతం పాడి - ఉపరి తలానికి ఎగసిపోవాలని - శారీరకంగానూ మానసికంగానూ - సంసిద్ధుడౌతున్న భిక్షుకునకూ నడుమ అంత వ్యత్యాసం ఉండక మానదు.

జీవితమంతా ముందే ఉంది సుజనకి.

జీవితం చివరి క్షణాలకు వచ్చేసి- నేడో రేపో రాలిపోయే ఎండుటాకుకి ప్రతి రూపం ఆ భిక్షుకుడు. రాలిపోయే వరకూ ఏదో ఒకలా వృక్షాన్నంటి పెట్టుకుందామనే ప్రయత్నిస్తుంది పండుటాకు.



అతనూ అంతే. శతకోటి చీకట్లలో ఓడిపోతూ మలిగి పోవడానికి రెప రెప లాడుతున్న చిన్న జ్యోతి. ఊహకందని ఆశాలేశం ఏదో ఇంకా అతనిలో మిగిలిన కొద్దిపాటి రక్తపు బిందువుల్నీ శక్తి కణాలుగా మార్చి నిలుపుతోం దతన్ని. ఆ దీపం ఏక్షణం లోనైనా ఆరిపోవచ్చు.

వెనుదిరిగి చూసేడు సుజన.

భిక్షుకుడు వస్తున్నాడు.

సుజనలో మళ్ళీ ఆశలు చెలరేగాయ్.

తన ఆశ...ఆశయం ... వీటన్నిటికీ ఐదేళ్ళ చరిత్ర ఉంది. తనను తెలిసినవారు చాలా తక్కువ. సుజనగా తను చాలా మందికి తెలియాలి. రసజ్ఞుల హృదయాల్లో తనకు శాశ్వత స్థానం లభించాలి. దేశంలో ....వీలయితే ... అంతర్జాతీయంగా తను పరిచితుడు కావాలి సుజనగా.

ఈక్షణాల్లో అనిపిస్తోంది - తన ఐదేళ్ళగతమూ - దానిలోని శ్రమా అన్నీ ఫలిస్తాయని.

ఆ గతంలో ... విచారించదగిన ఘట్టాలు చాలా ఉన్నాయి.

రోడ్లమీద మసి బొగ్గుతో

చిత్రాలు గీసి – కడుపు నింపుకోడంతో ప్రారంభమైంది తన కళ.

ఆకలి కోసం – అహాన్ని చంపుకుని – సినిమా వాల్ పోస్టర్లు రాసేడు. తనలోని కళ ఎదురుతిరుగుతున్నా కడుపుకోసం – కమర్షియల్ చిత్రాలు గీసేడు సినిమా స్లైడ్లు కూడా రాసేడు.

అసంతా కళాసాధన కోసంకాదు. కడుపు నింపుకునేందుకు.

ఆ ఐదేళ్ళలోనూ తను గీయగలిగిన మంచి చిత్రాలకే తన పేరు– కుంచె పేరు – సుజన అని పెట్టుకున్నాడు.

తను కొన్ని మెట్లెక్కగలిగాడు. ఒడుదుడుకులు తప్పక పోయినా జీవితం నిరాశా జనకంగా సాగడం లేదు.

ఈనాడు పస్తులుండవలసి వచ్చినా రేపు కడుపు నిండుతుందన్న ఆశ ఉంటోంది బాకీ పడుకున్నా స్టుడియో అద్దె సరిగ్గానే చెల్లించగల్గుతున్నాడిప్పుడు. సుజనగా ప్రారంభమైంది జీవితం. అలాగే సాగి—చివరికి సుజనగానే ఉజ్వలంగా వెలిగి అంతం కావాలి తన జీవితం

ఆలోచనా హర్మ్యాలలో అతనూ; ఆయాసంతో భిక్షుకుడూ ఇద్దరూ స్టుడియో అని చెప్పబడే సుజన గది చేరుకున్నారు కొన్ని నిముషాల తేడాతో.

సుజన లోపలకు నడిచినా— అతను మాత్రం ద్వారం దగ్గరే నిలబడిపోయాడు ప్రవేశించడానికి సంకోచిస్తూ.

డ్రాయింగ్ బోర్డుకి షీట్ ఫిక్స్ చేసి వెనక్కి తిరిగి ఆ భిక్షుకుడివంక చూస్తూ అన్నాడు సుజన—'లోపలకు వచ్చి అలా ఎదురుగా నిలబడు—'

భిక్షుకుడు అతని ఆజ్ఞను శిరసా వహిస్తూనే ఏదో అయిష్టత ప్రదర్శించాడు. సుజన అది గమనించలేదు.

సూది మొనలాంటి చివరకల పెన్సిల్‌ను చేతిలోకి తీసుకుని— 'అలా కాదు. కొంచెం ముందుకు వంగు... ముఖం ... కొద్దిగా కుడిపక్కగా వంచు' ఆజ్ఞాపించాడు సుజన.

'ఆకలి—'

'ఎస్ ... కొంచెం సేపు మాట్లాడకు. కదలకుండా అలాగే నిల్చో' అతని రెండు కళ్లూ అతి గంభీరమైపోయాయ్.

ఒక కంటితో భిక్షుకుణ్ణి చూస్తూనే రెండో కన్ను పెన్సిల్ మొనపై నిలుపుతున్నాడా అనిపిస్తోంది.

అస్థిపంజరానికి ప్రతిరూపం ఏర్పడింది షీట్ మీద.

నరాలు చివికిపోయి – చర్మం జారిపోతూ – ఎముకలు బయటకు పొడుచుకొస్తున్నట్లు...

ఒక్కసారి పరిశీలనగా భిక్షుకుడి

పొట్టవంక చూసి చిత్రంలో ఆ భాగానికి షేడ్స్ ఇచ్చాడు.

ఇప్పుడు చిత్రంలో - పొట్టలోంచి పేగులు బయటు పడుతున్నట్లే ఉంది. ఎండిన గుండెలూ ... మండే కడుపూ ...

బీహారు కరువుకి మరో రూపంలా ఉన్నాడు ఛార్‌కోల్ చిత్రంలోని మనిషి.

ఒక్కసారి గుండెల నిండా గాలి పీల్చుకున్నాడు సుజన. భారతదేశంలో ఇంతకంటె వాస్తవికత మరొకటి లేదు. ఆకలి కంటె మరొక సత్యం ఏముంది?

"ఈ ఏడాది నీకు బాగా లాభం వచ్చిందంటున్నారు నిజమేనా?"

"పదివేలు."

"అబ్బా. పదివేలే?"

"నిరుడు ఇరవై రెండు వేలు నష్టం. ఈ ఏడు పన్నెండు వేలే నష్టం!"

సిగరెట్ కాల్చుకోవాలనిపించి చూసేడు. అగ్గిపెట్టెలో చివరిపుల్ల మాత్రమే మిగిలింది. నేలమీదకు వొంగి ఆశగా ఏదయినా తను పారేసిన సిగరెట్ పీకయినా దొరకదా అనుకుంటూ వెతికి హఠాత్తుగా మళ్లీ బోర్డువంక చూసేడు.

తన చిత్రంలో వాస్తవికత - అతి వాస్తవికత - ఉంది. కాని ... సమగ్రత లేదు.

ఒక్క క్షణం వెదికి తన ఊహను పట్టుకున్నాడు.

ఆకలి వాస్తవికతేగాని - ఆశ కూడా వాస్తవికతే!

జీవితాన్ని నడిపించేది ఆకలే కాదు - ఆశకూడా!

ఆశకు స్వరూపం ఇవ్వాలి తన చిత్రంలో ఆకలీ - ఆశా రెండు చోటు చేసుకోవాలి. అప్పుడే సంపూర్ణత ఏర్పడి - జీవితం ప్రతిబింబిస్తుంది.

అన్ని భావాలకూ స్థానం కళ్ళు.. కళ్ళు మినహా ముఖం అంతా చిత్రించేడు పలితకేశాలూ .. పాలిపోయిన చర్మపు రంగూ ... ఛాయలో చక్కగా రూపొందాయ్.

దట్టమైన కనుబొమ్మలు ... [illegible] నాసిక ... కనురెప్పల దిగువ వలయాలు ... చర్మంలో ఏ మాత్రమూ బిగువు లేనట్లు పల్చగా బలహీనంగా . జారిపోతున్నాయా అనిపిస్తున్నాయ్ పెదవులు.

అచలన చిత్రంలో కూడా ఏ మాత్రపు చిరుగాలికైనా కంపించిపోతాయేమో అన్న భ్రమను కలిగిస్తున్నాయ్ భిక్షకుడి పెదవులు.

ఒక్క నిట్టూర్పు విడిచాడు సుజన. దూరంగా గడియారం నాలుగు గంటలు కొట్టింది. పోస్ట్‌వేళ అయి

ి చేనేత వస్త్రాలు **తరతరాలనుండి వస్తున్న కళకు,** ఉన్నత సాంప్రదాయా

చ్చుతునకలు. ఇరవై అయిదు శతాబ్దాలుగా ప్రతి తరంలోను ఉన్నతమైన సృజనాత్మక శక్తి క్రొత్త మెరుగులు దిద్దుకొంటున్నది. ప్రభుత్వము చేసిన సాంకేతిక ఆర్థిక సహాయం మూలంగా ఈ రెండు దశాబ్దాలుగా చేనేత పరిశ్రమ ంతో అభివృద్ధి సాధించింది. నూలు వస్త్రాల ఉత్పత్తికి భారతదేశం ప్రపంచంలో తృతీయ స్థానమాక్రమించింది. ఈ త్పత్తిలో నాలుగో భాగం దేశంలోని మూడు మిలియన్ల చేతి మగ్గములు తయారుచేస్తున్నాయని బహుశా చాల మందికి లియకపోవచ్చు. సుమారు ఎనిమిది మిలియన్ల మందికి ఉద్యోగాలు ఇందుమూలంగా లభించాయి. నూలు మిల్లులో ద్యోగుల సంఖ్య ఒక మిలియను మాత్రమే. చేనేత పనివారికి ఇది జీవనోపాధిగానే గాక జీవన విధానంగా వుంటున్నది



భారత దేశ చేనేత వస్త్రాలు— 25 శతాబ్దాల సాంప్రదాయానికి నైపుణ్యానికి చిహ్నాలు



పోతోందని మళ్ళీ అతను త్వరపడసాగాడు.

ఇక మిగిలినవి కళ్ళు.

ఈ కళ్ళలో ఆశాకిరణాలు ఉజ్జ్వలంగా మెరవాలి.

అప్పుడే తన ఊహకు పరిపూర్ణమైన రూపకల్పన జరుగుతుంది

ఆకలి - జీవితం - ఆశ... అనే తన క్యాప్షన్‌కి చిత్రం అన్నికోణాల్లోంచి సరిపోవాలి.

ఆకలి మేరకు తను కృతకృత్యుడయ్యాడు ఇక - ఆశ!

ఇక్కడే తను అతి జాగ్రత్తగా శ్రమించాలి.

ఇక్కడే తన నైపుణ్యం నింపాలి

ఇక్కడ - యీ కళ్ళల్లో ఆశను వెలిగించటంలోనే తన ప్రతిభ ప్రదర్శించాలి

సుజన - ఆ భిక్షుకుడి కళ్ళల్లోకి సూటిగా చూసేడు.

"బాబూ... ఆకలి..." కంపిస్తోందతని శరీరం.

సుజన ఒక్కక్షణం నిరుత్సాహపడిపోయాడు.

ఆ కళ్ళలో కాంతి క్షీణించిపోతూ... గాజు కళ్ళల్లా...

వీల్లేదు-ఆ కళ్ళలో ఆశాస్వరూపం తన మెదడుకు అందాలి.

హఠాత్తుగా అతని మెదడులో అద్భుతమైన ఊహ మెదిలింది.

మాసిపోయిన రంగుగ్లాసులోకి జాగ్రత్తగా ప్లాస్కు వొంపాడు.

అతని హృదయం బాధగా మూలిగింది.

అతనిలోని మానవత్వం ఎదురుతిరిగింది.

ఎలాగో అంత శత్రువుని జయించి మట్టిపట్టి - మాసిపోయిన - ప్లాస్టిక్ గ్లాసుని భిక్షుకుడి కివ్వబోతున్నట్లు ముందుకు చెయ్యి జాపాడు.

ఆ భిక్షుకుడి కళ్ళు ఆరిపోయే ముందు వెలిగే దీపాల్లా ఒకసారి ఉజ్జ్వలమై ఆ గ్లాసులోకి చూడాలని... 41

సుజనకు కావలసినది దొరికింది.

అతని చేతిలోని పెన్సిల్ మెలికలు తిరిగింది.

కొద్ది నిముషాలలోనే విశ్వాసపాత్రుడైన సేవకుడిలా తన ధర్మం నెరవేర్చింది.

ఆ కళ్ళలో అతను కోరుకున్న దీప్తులు ప్రతిఫలించాయ్.

ఒక్కసారి చిత్రాన్ని సాకల్యంగా పరిశీలించి బోర్డుమీంచి తీసి - నిన్న సాయంత్రం షర్టు అమ్మి కొన్న కవరూ స్టాంపులూ డ్రాయర్‌లోంచి తీసి - హడావిడిగా బయటకు పరుగెత్తాడు ప్లాస్కుకూడా తీసుకుని.

కవరుపోస్టు చేసి - తక్షణం అతనా ప్లాస్కు అమ్మజూపేడాతురతగా. మరీ పాతబడిందని పావలా కూడా ఎవరూ కొనక పోవడంతో కనీసం తన రంగులు కుంచెలూ అమ్మి అయినా ఏమైనా తినడానికి సంపా


రెమి
పౌడర్
Remy

మూడు నాళ్ళలో పండించాలనుకోవటం వట్టి నాన్సెన్సు. నా ఉద్దేశంలో డెబ్భయి రెండు గంటల్లో ఒకర్నొకరు అర్థం చేసుకొని జీవితాంతం కలసి వుంటామని నిర్ణయించుకోవటం కన్న మూర్ఖత్వం మరొకటి లేదు. అందులోను ఇలా మరొకరి పెళ్ళిలో, అంత కలర్‌ఫుల్ అకేషన్‌లో ఎవరి కళ్ళయినా ఇట్టే వాళ్ళ మనసులని మోసగిస్తాయి. అంతకన్నా వాళ్ళ మనసులని వాళ్లు అవమానించుకోవడం మరొకటి ఉండబోదు.

అయినా, నా ఆలోచనల్ని ఎవరూ పట్టించుకోలేదు. అంత చదివిన మా పేనత్త కూడా ఏమీ అనేదు. 'మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్' అన్నారు నేను దాన్ని కూడా అట్టే నమ్మను నమ్మలేను.

* * *

"నీ పెళ్ళికంత తొందరేమొచ్చిందే?" అనడిగాను ఇందిరని సీరియస్‌గా.

"నీకది అర్థంకాదు" అంది ఆమె అరిందాలా. నాకది కూడా అర్థంకాలేదు. చిన్నప్పటినుండీ ఆమె అంతే.

అన్నీ తనకే తెలిసినట్టు నాకేం తెలియనట్టు మాట్లాడుతుంది. అప్పుడప్పుడు తనకి తెలియని విషయాల గురించి కూడా వాదించి చివరకి ఓడిపోతూ వుంటుంది. ఏదిఏమయినా, ఆడవాళ్ళమనస్తత్వాలని అర్థం చేసుకోవటం కొంచెం కష్టమే.

కె. ఎస్. గిరిజ

ఫైనల్ బి. ఎస్ సి,

కె. వి. ఆర్. వుమెన్స్ కాలేజి,

కర్నూలు

మొదలై చాలా అట్టహాసంగా జరగసాగింది. నాకు ప్రత్యేకంగా చెయ్యాల్సిన పనులేమీ లేకపోవటం చేత నేను పెళ్లిలో ఒక అతిథిలా ఉండి పోవలసివచ్చింది ముహూర్తం వేళ దాకా.

ఆ తర్వాత జరిగిన సంఘటనల వెనకాల 'మాస్టర్ మైండ్' ఎవరిదో తెలియలేదు గాని, నేను మాత్రం బాగా బోల్తాపడ్డాను. జీవితంలో మొదటి సారిగా నా ఆలోచనలకి, కోరికలకి కుదరక పోవటం జరిగింది.

పెళ్ళి సందడి ఫ్లాష్ కెమెరా తగిలించుకొని ఫొటోలు బోలెడన్ని తీశాను. మరునాటి రోజున వాటిని తీరిగ్గా డెవలప్ చేసి రిజల్ట్స్ కోసం ఆసక్తిగా పరిశీలిస్తున్నాను. చాలా ఫొటోల్లో పెళ్ళికొడుకు వెనకాల ఉండి, అతని మీదుగా వంగి ఉన్న ఓ పిల్ల నాలో నిద్రపోయిన ఇన్‌స్టింక్ట్‌ని మేల్కొల్పింది.

"ఆ పిల్ల పేరేమిటి? ఎవరు?" అని అడిగినప్పుడు జవాబుగా ఇందిర నవ్వి వూరుకుంది. తర్వాత నెమ్మదిగా "సంబంధం కుదర్చమంటావా?"

మల్లి నవ్వు

'రెండవ బహుమతి [రు.25] కథ'

"థ్యాంక్స్" కిల కిలా నవ్వింది మల్లి. వళ్ళు మండింది రాధకు. ఉరిమి చూసింది మల్లి దిశకు. ఆ చూపులను గమనించని మల్లి అంట్లగిన్నెలు పుచ్చుకొని లోపలికెళ్ళింది. రాధ తల త్రిప్పి కృష్ణమూర్తి దిశకు చూసింది. అతను నిర్వికారంగా పళ్ళు తోముకుంటున్నాడు.

తెల్లగా తోమిన చెంబుతో మల్లి కృష్ణమూర్తికి నీళ్ళు ముంచి ఇవ్వటం, అతను థ్యాంక్స్ అనటం, ఆ మాటకు అది కిలకిలా నవ్వటం, దాని కిల కిలలకు దాని గాజుల గలగలలు జత కలవటం – రాధ కాపురానికొచ్చిన ఈ రెండు నెలలలో దాదాపు ప్రతి ఉదయం చూస్తోంది. హద్దూ పద్దూ లేదు దీనికి. ఏమిటా విగబాటు? రాధకు గొంతుకదాకా కోపం వచ్చేది. ఈ మనిషికైనా కాస్తా జ్ఞానం వుండొద్దూ? అది నవ్వుతుందని తెలిసీ 'థాంక్స్' అనటం దేనికి? బహుశా నవ్వాలనే అంటున్నారేమో? హద్దులు మీరే కోపాన్ని సంస్కారం అదుపులో పెట్టేది

మల్లి గదులు వూడుస్తోంది. కూర్చున్న చోటునుండి వూడ్చిన దిశకు లేచి పోబోయింది రాధ. చేతిలోనుండి పుస్తకం పట్టు దప్పి క్రింద పడింది. మల్లి పుస్తకాన్ని రాధకు అందించింది. 'థాంక్స్' రాధ అప్రయత్నంగా అంది. కిల కిలా నవ్వింది మల్లి. బిత్తర పోయింది రాధ. 'డోన్ట్ మెన్షన్' అని అర్థమేమో దాని నవ్వుకు?

కానీ ఆ మాటకు మల్లి నవ్వటం రాధ కిష్టం లేదు. పైగా కోపం కూడాను. కోపం మాని, దాని నవ్వు ఒకసారి వింటే గులకరాళ్ళమీద పారే సెలయేరు, గాలిలో ఎగురుతున్న చిలకలు, అప్పుడే పూచి, చిరుగాలికి మెల్లిగా కదులుతున్న ఎఱ్ఱ గులాబీలూ తలపుకొస్తాయి.

'అమ్మగారూ!' పూలు కట్టుకొంటున్న రాధ తలెత్తి చూసింది మల్లిని. 'నాకు ఇంగిలీషు నేర్పరా అమ్మగారూ?' దాని కళ్ళలో ఎంత ఆశ. దాని ఆశను అర్థం చేసుకోని రాధ, విసుగ్గా ముఖం పెట్టి 'నాకు టైమెక్కడుందీ?' అంది. మరోసారి అడగకుండా లేచిపోయింది మల్లి. నిజమే రాధకు క్షణం తీరిక వుండదు. వీక్లీలు, మంత్లీలు, ఇంకా లైబ్రరీ బుక్సు, సినిమా పత్రికలు వీటన్నిటినీ చదవటానికే కాలం సరిపోతోంది. వంట పనికి అత్తగారు, పై పనులకు మల్లి వుండనే వున్నారు.

* * *

వెళ్ళిపోయింది. మల్లి తల్లి పనిలో క్రొస్తోంది. ఉదయం పూట పళ్ళు తోముకొంటుంటే అప్పుడప్పుడు ఎందుకో రాధకు మల్లి నవ్వు వినా లన్పించేది. నాల్గున్నరకు సాయంత్రం కాఫీ త్రాగుతూ సిలోన్‌లో పాటలు వినకపోతే ఎలా ఉంటుందో అలా ఉంది పళ్ళు తోముకొంటున్నప్పుడు మల్లి నవ్వు లేకపోవటం.

కృష్ణమూర్తికి నీళ్ళందిస్తే అతను "థాంక్స్" అన్నప్పుడు, కిలకిలా మల్లి తన వెనుక నవ్వినట్లన్పించింది గిర్రున వెనక్కు తిరిగి చూసేది.

పెళ్ళై ఆరు నెలలన్నా గడవకముందే మల్లి పుట్టింటి కొచ్చేసింది సర్వం కోల్పోయి పాము కరచి మల్లి మొగుడు చనిపోయాడు.

* * *

మ్యాటనీకి టైమవుతోందని హడావిడిగా బొట్టు పెట్టుకొని డ్రస్సింగ్ టేబిల్ ముందు నుంచి లేచింది రాధ సిగలోని మల్లెలమాల జర్రున క్రిందకు జారింది. చీపురు పుచ్చుకొని ఇల్లు వూడవటానికి నిలుచుని వున్న మల్లి వంగి మాల నందుకొని రాధ కిచ్చింది "థాంక్స్" రాధ మామూలుగా అనేసింది. కానీ మల్లి నవ్వలేదు. థాంక్స్ అన్న మాటకు "డోన్ట్ మెన్షన్" అన్న అర్ధంతో అటు వేపు నుంచి నవ్వు విన్పించక పోవటంతో చీరె సర్దుచూసింది. "థాంక్స్"ను వినని దానిలా కిటికీలోనుండి కన్పిస్తున్న తులసి కోటకేసి చూస్తూ నిలుచుంది మల్లి కుంకుమలేని నుదురు. బోసి మెడ. గాజులు లేని చేతులు మల్లి జీవకళ కోల్పోయిన ప్రతిమలా వుంది. రాధ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. దేవుడికి కూడా మల్లి నవ్వంటే ఈర్ష్య పుట్టింది కాబోలు. కాని మల్లి నవ్వితే బాగుంటుంది తిరిగి మల్లి నవ్వేదెలా?

ఎమ్. వి. మృదులారాణి

సెకండ్ బి. ఎస్ సి (జడ్ సి. బి.)
గవర్నమెంట్ ఆర్ట్సు కాలేజి,
అనంతపురం.

మల్లి నవ్వాలంటే ఏంచేయాలి కొమరునాడు మల్లి ఇల్లూడుస్తోంటే వెనకాలే తిరుగుతూ చివరకు ధైర్యం చేసి ప్రశ్నించింది "మల్లీ, నీకు ఇంగ్లీష్ నేర్పనా?" తలెత్తి రాధ ముఖంలోకి చూసింది మల్లి కాంతిలేని ఆ కళ్ళు రాధను వింతగా చూశాయి. మరోసారి ప్రశ్నించబోయిన రాధ ఆగిపోయింది మల్లి నవ్వగలిగినవుడు సహించలేక పోయింది, నవ్వలేని మల్లిని నవ్వించడానికి ప్రయత్నించి విఫలురాలైంది — రాధ.

***

మలుపు

రెండవ బహుమతి [రు. 25] కథ

"ఓరే రాములు! ఏందిరా ఇంకా ఇక్కణ్ణే వుండావు. కూల్డబ్బు లెచ్చుకో పోరా" అన్న చంద్రయ్య మాటలువిని కంట్రాక్టరు దగ్గరికి పోయాడు రాములు. వారం రోజుల డబ్బులు ఇరవైయొక్క రూపాయలు రాములు చేతులో పెట్టాడు కంట్రాక్టరు నారయ్య

"ఓరే రాములు! ఇప్పుడైనా వచ్చిన కూసిని కూల్డబ్బులు లచ్చి కియ్య. తాగుడికి తగలెట్ట మాక" అని గదమాయించేడు పక్కనేవున్న వీరయ్యమామ.

"అవును. ఈదినమైనా డబ్బులన్నీ లచ్చి సేతులో పొయ్యాల. ఇయ్యాల్నుంచి తాగనే కూడదు ఛత్ ఇంత కాలం తను సంపాదించిన డబ్బుల్లో ఒక్క పైసైనా ఇంటికాడ ఇవ్వలేదు పాపం! లచ్చే కష్టపడి కూలి సేసి ఇంటోకి కాత్తబువ్వ తెత్తోంది. ఏం చెయ్యడం మరి తనుగూడ తాగటం మానేద్దామనుకుంటాడు కానీ,

అదే, అదే ఆ మలుపులోనే వుంది, తన వారం రోజుల శెమనీ నిమిసంలో మింగేశక్తి. తాగిచ్చేసి, మూడుముక్కలాటకి పిల్చేసి తన డబ్బులన్నీ గెల్చేస్తారు యెదవలు ఆ వెంద్రయ్య, బంగారయ్యాను. ఆళ్ళ కసలు ఆ కొట్టుడాలో తెల్లు-నాయంగా ఆడితే ఆళ్ళ డబ్బులన్నీ నిమిసంలో లాగేత్తాడు తను ఇయ్యాళ ఆళ్ళజోలికి పోనేకూడదు. ఇయ్యాల్నుంచి మంచోడవ్వాలి. డబ్బులు కూడబెట్టి లచ్చిని సుకపెట్టాలి పాపం! లచ్చెంత కష్టపడుతోందో ఇయ్యాల ఆ మలుపు దాటిపోవాలి. బతుకులోనే మంచి మలుపు తిరగా లనుకున్నాడు రాములు వీరయ్య మాటలకి తలాడిస్తూ

ఆ రోజుకి పనయిపోయింది. చేతులు, మొహం కడుక్కుని చాయ్ తాగి హుషారుగా ఇంటి దారి పట్టాడు రాములు. గబగబ నడిచి వస్తున్నాడు అదుగో. వచ్చేశా మలుపే తన డబ్బుల్ని తాగేసేది. ఆ మూలున్న కొట్లోనే ఆళ్ళిద్దరూ వుండారు. అపుడే పకసీసా యేసి నట్టుండారు యెదవలు ఆళ్ళకి తాగడమె తెలీదు ఒక సీసైనా తాగలేరు. నానైతే రెండు సీసాలు మూడు సీసాలు అలా సీసాల్లాగేసి తూలకుండా నిలబడ్తా. ఛత్ ఇయ్యాలటు పోనేకూడదు. ఆయ్యోదవల్తో నాకు జతేంటి. ఈ దినం నుండే తను మంచోడు. తాగడు. మూడుముక్కలాడ్డు. అనుకుంటో ఆ కొట్టువేపే చూస్తూ నెమ్మదిగా మలుపు తిరగబోతున్నాడు

తాములు. కాని చంద్రయ్య, బంగా రయ్య చూసేశారు రాముల్ని.

"ఏందిరోయి, రాములు, మరిసి పోనావేంటి దారి. ఈ దుండాము రోయి. నీ కోపం నూత్తండాము జల్దిరా" అన్నాడు చంద్రయ్య

"పోరా! ఇయ్యాల్రానూ, నేనింక తాగన్రా, నానింకా మీలాంటి యెదవల్తో ఉతకట్టను. పోండిరా, పోండి" అని అరిచాడు.

"ఒరేయ్, ఒరేయ్! ఈడింక తాగట్టురోయ్ పెతిన బూనాట్ట. మనం యెదవలంట సిన్నట్టాకాయే యెదవల్తో తిరిగాడు. ఒరేయ్! రాములు మంచోడి వైపోగాని ఇయ్యాకి మత్తరం వచ్చెయ్ కొద్దిగాతాగేసి, రెండు పట్లు పట్టిపో. ఒరేయి! నీకు తెల్దేమో యే పెద్దపనేనా నెమ్మదిగా మానేయాల్ట. ఇయ్యాలతాక్కుంటే నువ్వు ఏపన్చెయ్యలేవు. నెమ్మదిగా మానెయ్య రేపట్నుంచి రావద్దులే! రేపు మంచి రోజ్జూసి మానేయరా, మంచోడా!" అంటు ఇద్దరూ కలసి కొట్టు దగ్గరకు లాకెళ్ళారు.

"అవును, నెమ్మదిగా మానేద్దాం. ఈ వొక్కరోజేగా. యింకెప్పుడూ తాగొద్దులే. ఇయ్యాల కొంచెం తాగేసి రెండు పట్లు పట్టేసి అళ్ళకి రాం! రాం! చెప్పొచ్చేత్తా" అనుకుంటూ చంద్రయ్య అందించిన సీసా తాగేశాడు రాములు. వెంటనే ఆదేచేత్తో బంగారయ్య అందించిన మరో సీసా పూర్తిచేశాడు. అమత్తులో మరో సీసా తీసుకొని గబగబా మంచి నీళ్ళలా తాగేశాడు పదేళ్ళనుంచి తాగుతున్న రాములు.

"ఓ! రాములు! మంచోడా! యీసాలు సాగిరోయి - రా రెండు పట్లేద్దాం. ఇయ్యాళ సీదబ్బు గెల్చుకుపో. రేపట్నుంచి నువ్వు మంచోడివే. ఒరేయ్ ఈ మజా ఒగ్గేసి పోయి మంచోడైపోయి యేం దిరా సేతాం. సొరగం వొగ్గేసి నరకానికి పోయి మంచోడై యేం సేతావురా రాజా! జల్ది. రెండు పట్టేద్దాం" అన్నాడు బంగారయ్య.

మొదటి ఆటోడిపోయాడు రాములు ఆ పట్టుదలతో వుండగానే రెండో ఆటలో గెల్చాడు బంగారయ్య కోపం వచ్చిన రాములు మూడో ఆటలో కూడా ఓడిపోయాడు చంద్రయ్యతో నాల్గో ఆటకి డబ్బులయిపోయాయి రాముల్దగ్గర

"ఓరి మంచోడూ! ఇంకింటికిపో.

పి. విజయలక్ష్మి

బి ఎస్ సి ఫస్టియర్ (మేథమేటిక్సు)

క్వీన్ మేరీస్ కాలేజి, మద్రాసు-4

పోయి మంచోడివై పో. సొరగంలో నీకింక సోటు లేదు" అన్నారు చంద్రయ్య, బంగారయ్య ఏక గ్రీవంగా. రాములికి కోపం వచ్చింది. కానియేం సేత్తాడు? ఎప్పట్లాగే అప్పుడూ అయ్యింది. "యెదవల్లారా! నన్నిడకి లాక్కొచ్చి నా డబ్బులన్నీ కర్సెట్టిచ్చేశారు. యెదవలు" అని యిద్దర్నీ తిట్టి యింటి మొగం పట్టాడు.

నెమ్మదిగా తూలుకుంటూ, ఖాళీజేబుల్తో అమ్మవు తిరిగాడు రాములు నెమ్మదిగా గుడిసెకొచ్చి లోపలికి పోయి ఓంకి చాపమీద పడుకున్నాడు. "ఏం మావా? కూల్డబ్బులిచ్చారు గందా" అని లచ్చి యింకా యెదో అడగబోతూ అతని వాలకం చూసి యింక అడగ లేక పోయింది.

లచ్చిని సూత్తానే రాములి మత్తావిరి పోయింది. "నన్ను సెమించవే లచ్చి! డబ్బులయిపోయాయే. ఇయ్యాల తాగొద్దనుకున్నానే. ఆ యెదవలు లాక్కెళ్ళారే లచ్చి" రెండు చేతులు పట్టేసుకున్నాడు రాములు, ప్రతిసారి వినే మాటలనే అవుడుకూడా వింది లచ్చి. రాముల్నేమీ అనలేక పోయింది.

ఆ మాటలు తను చాలా మార్లు వింది. కాని ఒక్కసారి కూడా మావ డబ్బుల్తెస్తే పాపం మావ కూడ తాగ్గూడదనుకుంటాడు. కాని యేం చేత్తాడు ఆమలువులో కొట్టే రాముల్ని సెడ్డోడ్ని సేత్తోంది' అనుకున్నది లచ్చి.

***

ఈ రాత్రి పారిపోతుంది !

శశాంక

విషకన్యలాంటి రాత్రి
  విషత్తులో ముంచివేస్తుంది నిన్ను !
ఆశల ఆసవాన్ని త్రాగి
అనవసరంగా మత్తెక్కించుకోకు !
నీలాకాశం వంటి
నెన్నడుము సోయగాలను చూసి
నిజమని భ్రమసి పోబోకు !
వాలు చూపుల వయ్యారం చూసి
గాలిలో మేడలు కట్టుకోకు !
అందగత్తెలాంటి రాత్రి
అందరినీ మోసగించి
ఆఖరికి వచ్చింది నీ దగ్గరకి !
ఈ రాత్రి ఇలాగే నీతో బ్రతుకంతా
నృత్యం చేస్తుం దనుకోకు
గుర్రప్పందెల్లో కోమలాంగిలా వచ్చి
పేకాటలో పెద్దమ్మలా వెళ్ళిపోతుంది
లాటరీలో లావణ్యరాశిలా వచ్చి
బ్రతుకులో పడుపు కత్తెలాగా విడిచిపోతుంది
ఒళ్లు మరచి నిద్రించే నిన్ను
ఒంటరిగా విడిచి
మెత్తని మబ్బులమీద

మెల్లి మెల్లిగా నడిచి
ఎప్పుడో ఒకప్పుడు
నీతో చెప్పకుండా
చడీ చప్పుడూ చేయకుండా
చల్లగా జారి పారిపోతుంది !
ఎప్పుడూ ఈ రాత్రి నీతో బ్రతుకంతా
ఇలాగే కాపురం చేస్తుందనుకోకు
నువ్వెన్ని చుక్కల్ని చల్లి
ఎంతగా ఈ ఆకాశ తల్పాన్ని అలంకరించినా
నీ రాసిక్య హృదయంతో
ఈ రాత్రిని బంధించగల ననుకోకు
ఎప్పుడో ఒకప్పుడు నీకు తెలియకుండానే
ఈ రాత్రి నిన్ను విడిచి లేచిపోతుంది !
చంద్రుడికి వేళ్ళాడదీసుకున్న
చక్కని నీ వెన్నెల వర్ణచిత్రం
చటుక్కున తెగి
గాలి వాలుకి కాలప్రవాహంలో
కొట్టుకుపోతుంది
నీ గది చీకటైపోతుంది
నీ బ్రతుకు వేసటైపోతుంది
ఈ రాత్రి పారిపోతుంది
నీ ఆశ కూలిపోతుంది
ఆకాశం పగిలిపోతుంది
తుది ఘడియలు సమీపించినట్టు
తూర్పుదిక్కు నెత్తురే కక్కుకొంటుంది ■

కిశోర ప్రాయం

విజయలక్ష్మి రామకృష్ణన్

[గత సంచిక తరువాయి]

ఆ మరునాడు మధ్యాహ్నం కూని రాగం తీస్తూ ఉబుసుపోక వాకిట్లోకి వచ్చింది వసంత. పెట్టెలు, మూటలు మోసుకుని వెడుతున్న జనాన్ని చూసి ఆశ్చర్యపోయింది.

చెల్లెల్ని పిలిచి "అంతా వాళ్లెవరో చూడు" అన్నది. నారాయణరావు యింటి ఎదురుగా కనుమాపు దూరంలో ఎవరో వర్తకులు తాళాలు వేసుకున్న ధాన్యపు కొట్లు వున్నాయి. ఆ ధాన్యపు కొట్ల వరండాలో ఆ జనం వాళ్ళ సామాన్లు దింపుకున్నారు.

సీరియల్

అనంత సంతోషంగా "వాళ్ళు పగటి భాగవతులు. ప్రతి ఏడాది వస్తారీవూరు. ఆ పసారాలోనే దిగుతారు. రెండు మూడు నెలలుండీ వెళ్తారు. ఎంత బాగా కథలు చెప్తారో తెలుసా" అంది అనంత.

'కథలు చెప్పడమేమిటి? వేషాలేసుకుని వస్తారుగా' అంది వసంత. "మగవాళ్ళు వేషాలేసుకుని వెళ్తారు ఊరిమీదకు. ఆడవాళ్ళు ఇద్దరిద్దరు కలిసి పాడుతూ కథలు చెప్తారు" అంది అనంత.

వాళ్ళు మాట్లాడుకుంటుండగానే ఆ వచ్చినవాళ్ళు గబగబా సామాన్లు సర్దేసుకున్నారు. మగవాళ్ళు చొక్కాలువిప్పి గోడకు తగిలించి గాలిపోసుకుంటున్నారు అప[illegible]

ఎదురుగుండా కొబ్బరి చెట్టు క్రింద మూడేసిరాళ్ళ పొయ్యికి పెడుతున్నారు చిన్నపిల్లలు చెట్ల క్రింద మట్టులు, పుల్లలు ప్రోగుచేసి వాళ్ళ తల్లులకు సాయం చేస్తున్నారు

ఇంతలో ఇద్దరాడవాళ్ళు బిందెలు తీసుకుని నారాయణరావు ఇంటికి వచ్చారు వాకిట్లోవున్న ఆడపిల్లలను చూసి 'అమ్మగారూ, కాసిని నీళ్ళు పట్టుకుంటామండీ' అనడిగారు


అనంత 'పట్టుకోండి' అన్నది బైటవున్న కొళాయి దగ్గర నీళ్ళు పట్టుకున్నారు వాళ్ళు వసంత జనాన్ని చూస్తూ 'ఆడవాళ్ళే ఎక్కువమంది వున్నారు. మగవాళ్ళు తక్కువే!' అంది

అనంత 'ఉండరూ మరి, ఒక్కొక్కడికి యిద్దరు, ముగ్గురు భార్యలు' అంది. 'నిజం?' అంది వసంత ఆశ్చర్యంగా. 'ఔను ఒక్కొక్కడికి యిద్దరు భార్యలయితే అక్కడికి తక్కువన్నమాట. అందులో ఒక భార్య చూలింతగానో బాలింతగానో వుంటుంది' అన్నది అనంత అప్పుడే బైటకు వస్తున్న జానకి నవ్వుతూ 'ఏంకబుర్లు అవంతా మీకెందుకు వాళ్ళ గొడవలు' అంది. అనంత నవ్వేసి 'ఊరికేనే తమాషాకు అత్తయ్యా. పోనీ నేను చెప్పింది అబద్ధమా నువ్వే చెప్పు' అంది. జానకి లోపలకు వెళ్ళిపోయింది. అనంత మళ్ళీ మొదలుపెడుతూ, 'ఒక భార్య యింట్లో అందరికి వండటం, అందరి పిల్లలను చూడటం'. 'అంద పిల్లలంటే' అంది వసంత 'అంటే తన పిల్లలతోపాటు సవతుల పిల్లలను కూడా చూడాలన్నమాట అయిందా ఇహ. ఇంకో భార్య తంబుర లాంటిది ఒకటి మెళ్ళో కట్టుకుని పసిబిడ్డను చంకనేసుకుని బయలుదేరతుంది పాడుతూ

జరిగిన కథ

నారాయణరావు రాఘవరావు బాల్య స్నేహితులు నారాయణరావు కొడుకు వాసు. రఘవరావు కూతుళ్ళు వసంత అనంత. తల్లి పోయినప్పటినుంచి అనంత బందరులో నారాయణరావు భార్య జానకి పెంపకంలో పెరిగి పెద్దదవుతుంది గుంటూరులో జానకి అన్నగారి కొడుకు కృష్ణమోహన్‌ను అనంత ప్రేమిస్తుంది కృష్ణమోహన్ చెల్లెలు జగన్మోహిని వాసును ప్రేమిస్తుంది వసంతకు ఎన్ని సంబంధాలు వచ్చినా పెళ్ళి కుదరదు. అనంతను కృష్ణమోహన్ కివ్వడం నారాయణరావు కిష్టంలేదు కూతుళ్ళ పెళ్ళిళ్ళు చేయలేక పోయానే అనే దిగులుతో రాఘవరావు చనిపోతాడు. చనిపోతూ, కొన్నాళ్ళ తరవాత చదవమని చెప్పి ఒక కవరును నారాయణరావుకు ఇస్తాడు

ఇంకో ఆడమనిషి వంతపాటకు ఒక మినియేచర్ మృదంగం మెళ్ళో కట్టుకుని తోడు వెళ్తుంది భిక్షకు.



కాస్త రంగు గొంతు బాగున్న ఆడపిల్లలకు జట్టుపెంచి డాన్సు నేర్పిస్తారు. వాళ్ళు హార్మోనియంతో గొంతుకలుపుతూ 'తీయని వెన్నెల రేయి — ఎకబాయని చిన్నెలహాయి, ఓ రసపాయీ నటనమే బ్రతుకోయీ'

అని పాడుతూ ఆడతారు. పెదవాళ్ళు అర్ధనారీశ్వర వేషం, రాధాకృష్ణుల వేషం వేసుకుని వెళ్తారు. ఇంకా ముసలివాళ్ళు ఒక పంజరంలో చిలకను తీసికెళ్ళి బజార్లో కూర్చుని చిలక జోస్యం చెప్తారు.

ముసలి ఆడవాళ్ళు తాటాకులతోనూ వెదురుబద్దలతోను బుట్టలు, తడికలు అలుతారు. మగపిల్లలు వాటిని తీసి కెళ్ళి అమ్ముకు వస్తారు"

"డివిజన్ ఆఫ్ లేబర్ వాళ్ళకి బాగా తెలుసే! మనలో ఒకడు కష్టపడి సంపాదిస్తే తక్కినవాళ్ళంతా తిని కూర్చుంటారు. వయసుకు తగ్గ పని చెయ్యడంలోనే వాళ్ళకు సుఖమూ నెమ్మదీ" అంది వసంత.

ఆ మర్నాడు నారాయణరావు షాపు పనిమీద బెజవాడ వెళ్ళాడు. అనంత జానకి దగ్గరచేరి "అత్తయ్యా ఇవాళ మామయ్య వుండరుగా. ఇవాళ రాత్రికి కథ చెప్పించుకుందామా" అనడిగింది. జానకి సరేనని పనిమనిషి తో పాటవాళ్ళకు కబురు పెట్టింది.

ఏడింటికల్లా పాటవాళ్ళువచ్చారు. జానకి "మీరు గబగబా భోంచేసి రండి వాళ్ళు కాస్త ఆగుతారు" అంది. "ఇప్పుడేం భోజనం అత్తయ్యా" అంది వసంత, "బాగుంది. మీరు కథ వినడానికి ఒక్క కథ అయ్యేసరికి రాత్రి పది పదిన్నరా అవుతుంది. అప్పటి వరకూ వంట మనిషి మీకోసం కాచుకు కూర్చోవద్దూ" అంది జానకి.

వసంత, అనంత గబగబాభోంచేసి ఇంటి వెనక తులసికోట దగ్గరకు చేరారు. తులసికోట అరుగుమీదకూర్చున్నారు ముగ్గురు పాటపాడే స్త్రీలు గౌరమ్మ ప్రార్థనతో మొదలు పెట్టారు. పాడేమనిషికి పసి బిడ్డ. పాతచీరపరచి బిడ్డను పడుకోబెట్టింది. ఎడంచేతి వ్రేళ్ళతో శ్రుతికోసం తంబుర మీటుతూ కుడి చేతి బొటనవ్రేలుకు తొడిగిన రెండు లోహపు రింగులతో తాళం వేస్తూ పాడింది.

"ఏం కథ చెప్పమంటారండీ" అని అడిగారు. "లక్ష్మమ్మ" కథ తెలుసునా" అనడిగింది జానకి. పాటతో ప్రారంభించారు కథ. లక్ష్మమ్మ పంచమ్నలయింటి ఆడబడుచు. ఎంతో గారాబంగా పెరిగింది. తల్లిదండ్రులకు ఆరవప్రాణం. లక్ష్మమ్మకు పయస్సు రావడం, అప్పుడు జరిపిన వేడుకలు తర్వాత పెళ్ళి చెయ్యడం, అత్తింటికి మేనాలో పంపడం, వెంట పంపిన సారె అన్నిటిని వర్ణించి వర్ణించి పాడుతున్నారు. తర్వాత అత్తింటి కాపురం, అత్తా ఆడబిడ్డల దౌర్జన్యం భర్త వేశ్యాలోలుడు కావడం, కడకు లక్ష్మమ్మకు అపవాదు అంటగట్టడం, భర్త చేత చంపించడం, భర్త గుడ్డి వాడవడం లక్ష్మమ్మ పేరంటాలయి భర్తకు చూపు ప్రసాదించటం తో కథ ముగిసింది

వింటున్న ముగ్గురి కళ్ళ వెంబడి నీళ్ళు కారాయి. జానకి కళ్ళు తుడుచుకుంటూ "మా చిన్నప్పుడు నేను ఈ కథ సినిమాలో చూశాను. గోపీచందు తీశారు" అన్నది

అనంత కళ్ళు తుడుచుకుంటూ "దేశం ఎంత మారింది? మనుష్యు లెంత బాగుపడ్డారు?" అంది. పాట పాడినస్త్రీ "కథ చెప్పుకుంటూ ఎన్నో వూళ్ళు తిరిగాం. ఎందరినో చూశాం తల్లీ. ఎవరూ అనలేదు మనుష్యులు బాగుపడ్డారని! మీరొక్కరు అన్నారు ఆ ముక్క. ఇప్పుడేం బాగుండి! ఆ రోజుల్లో అంతే లక్ష్మమ్మ లాంటి మహాతల్లులుండే వారు. వాళ్ళు చచ్చిస్వర్గానికెళ్ళినా వాళ్ళ కథలు చెప్పుకుని యీ రోజు

స్త్రీ తనకి పెళ్ళి అయ్యేదాకా భవిష్యత్తు ఏమవుతుందో అని భయపడుతూ వుంటుంది

పురుషుడు పెళ్ళి అయినప్పటి నుంచి భవిష్యత్తు ఎలా వుంటుందో అని బెంగ పెట్టుకుంటూ వుంటాడు.

వరకు బ్రతుకుతున్నాం. ఈ రోజుల్లో పేరంటాళ్ళెక్కడున్నారండీ" అన్నది.

వసంత, అనంత ఒకరి ముఖాలోకరు చూసుకున్నారు నవ్వు వచ్చింది వాళ్ళకు. వాళ్ళకు చెరి ఒక రూపాయి యిచ్చింది జానకి "పాతచీర ఏమైనా ఇప్పించండమ్మగారూ" అన్నారు వాళ్ళు. "ఈ అర్ధరాత్రి ఎక్కడ వెదకను? ఇంకెప్పుడన్నా కనబడండి" అంది జానకి. వాళ్ళు వెళ్ళిపోయారు ముగ్గురూ లేచి వెళ్ళి నిద్ర పోయారు.

రాఘవరావు పోయిన మూడు నెలల తర్వాత ఓరోజు నారాయణ రావుకు స్నేహితుడిచ్చిన కవరు గుర్తుకువచ్చింది గదిలోకి వెళ్ళి భార్యను పిలిచాడు జానకి వచ్చింది "తలుపు గడియపెట్టు జానకీ రాఘవ రావు పోయేముందు ఈ కవరు నాకిచ్చి తర్వాత చదవమన్నాడు. ఇన్నాళ్ళూ ఏదో చిరాకుతో సరిపోయింది. రా చూద్దాం, కవరులో ఏమున్నదో" అన్నాడు. కవరు చింపాడు. ఒకటి వీలునామా, రిజిష్టరు చేసింది. ఇంకొకటి ఒక పెద్ద వుత్తరం.

నారాయణా,

నీకు నమ్మిన స్నేహితుడు, నాకు నిన్ను మించిన ఆప్తుడు లేరని మనిద్దరకు తెలుసు. కాని నీ దగ్గర కూడా దాచిన రహస్యం ఒక్కటున్నది నా జీవితంలో. అది నీకో పంచుకోలేక పోవడానికి కారణం, నేను నీయంత వున్నత దశ కాకపోవడమే ఎప్పటికప్పుడే సిగ్గుపడ్డాను నీకు చెప్పడానికి సరే విను - పదిహేనేళ్ళనాటి సంగతి. నా భార్య లక్ష్మిపోయిన నాలుగేళ్ళకనుకుంటాను అప్పట్లో గుంటూరులో శేషాద్రి పొగాకు వ్యాపారంలో పెట్టుబడి పెట్టి వాటాదారుడిగా చేరాను, గుర్తుందా?

అప్పుడు గుంటూరు తరచు వెళ్తూ, వస్తూ వుండేవాణ్ణి. అందుచేత అక్కడ ఒకగది అద్దెకు తీసుకున్నాను ఆయింటిగలాయన పెద్ద భాగంలో వుండేవాడు. ఆయన రోజు భార్యను కొడుతూండేవాడు ఆవిడ ఏడుపు వింటే నాకు మరి నిద్ర పట్టేది కాదు


పట్టలేక ఓరోజు పొరుగు వాళ్ళను అడిగాను. వాళ్ళు చెప్పిన కథ. ఆ యిల్లాలు ఆ యజమానికి రెండవ భార్య. ఆయన కూతుళ్ళ

పెళ్ళి ళ్ళయ్యాక ఆయన మొదటి భార్య పోయిందట. కొన్నాళ్ళు కూతుళ్ళ దగర వున్నాడట ఈయన పోరు పడలేక అల్లుళ్ళు యింట్లోంచి తరిమారట వండి పెట్టే చేదక్షత కోసం మళ్ళీ పెళ్ళాడాదట ఎవరో జాలీవున్న పెద్దమనిషి, ఈయనకు తన కూతురినిచ్చి ప్రోనోటు మీద చెల్లు వేయించుకున్నాడట.

మళ్ళీ పెళ్ళిళ్ళు చేసుకున్న గవాళ్లు భార్యల అడుగులకు మడుగులు వేస్తారని వింటాం. సవతి తల్లుల కథల లాగానే అవి అన్నీ నిజం గావు భార్య వాకిట్లోకి వస్తే కిటికీ దగ్గర పిలిస్తే, పూలుకొని పెట్టుకుంటే – అనిటికీ మండి పడే వాడట భార్య పాతివ్రత్యానికి నిమిష నిమిషానికీ పరీక్ష పెట్టేవాడు. రోజూ ఆయన కొట్టడం, ఆవిడ ఏడవడం, సూర్యుడు ఉదయించడం, అస్తమించడ లాగ జరిగేవి. ఉన్నట్లుండి ఒకరోజు ఆయన భోంచెస్తూ ప్రాణం వదిలాడు.

ఇరుగు పొరుగువాళ్ళు 'ముసద్ద గండం' అన్నారు. కూతుళ్ళు, అల్లుళ్ళు వచ్చారు చస్తాడని తెలియదు కనుక ఆస్తి ఎవరి పేరా వ్రాయలేదు కూతుళ్లు యింట్లో వున్న గిన్నెలు, తప్పేలాలు కూడా చెరిసగంగా పంచుకొని ప్యాక్ చేసుకున్నారు అల్లుళ్ళు కొంపకాస్త అమ్మేసి సొమ్ము చెరిసగం తీసుకుని రైలెక్కారు. కుంకుమ చెరుపుకున్న భార్య కట్టు బట్టలతో చెట్టుక్రిందనిలబడింది

నేను చూస్తూ వూరుకో లేక పోయాను 'ఇల్లంతా వాళ్ళు తుడిచి పెట్టుకు పోతుంటే మీరెందుకు మెదలకుండా వూరుకున్నారు' అనడిగాను. ఆమె 'అడిగాను. కూతుళ్ళిద్దరు' నిన్ను మా నాన్న చేసుకున్నట్టు ఏమిదాఖలా? సాక్ష్యం చూపించు. కోర్టుకురా, గెలుచుకుని ఆస్తంతా పట్టుకుపో అన్నారు. నా పెళ్ళికి సాక్ష్యం మా నాన్న, మా పూరి వినాయకుడి గుళ్ళో అర్చకుడు తప్ప ఎవరూ లేరు ఒకరాత్రి మానాన్న నన్ను గుడిదగ్గరకు తీసికెళ్ళాడు. అర్చకుడు యిచ్చిన పసుపు దారాన్ని నా మెళ్ళో కట్టించాడు, తన బుజదాతతో. ఆ రాత్రే నన్ను ఆయనతో పంపించాడు నేను ఏడిస్తే 'పిచ్చిగంగా, యిది పెళ్ళి కాదుటే? కులమందరిని పిలిచి విందు చేస్తేనే పెళ్ళా? దానికెక్కడ అప్పతీసుకురాను? తెస్తే అది ఎట్లా తీరుతుంది' అన్నాడు కోర్టుకెట్లా వెళ్ళాను నేను?' అన్నదామె 'అన్నదమ్ములు ఎవరూ లేరా, వాళ్ళ దగ్గరకు వెళ్ళండి' అన్నాను నేను. ఆమె ఏడుస్తూ 'నాపిడోఎట నా తల్లి పోయింది, మానాన్న యింట్లో మా అమ్మ నగలు, పాత్ర సామాను తాకట్టు పెట్టి, అమ్మి త్రాగుతుండే వాడు. గుళ్ళోను, చెట్టుక్రింద చీట్ల పేక ఆడేవాడు. ఇద్దరన్నయ్యలుండే



వారు నాకు- వాళ్ళను బడికి పంపలేదు నాన్న. ఇంట్లో తిండి ఖర్చుకి కూడా యిబ్బందే. జొన్న మాకు చాలేది కాదు. అదే గంజి కాచేదాన్ని. ఒకనాడు అన్నయ్యలు ఆకలితో ఎండి నాన్నతో పోట్లాడారు. నాన్న కోపం పట్టలేక వాళ్ళను గొడ్డును బాదినట్లు బాదాడు. కమిలి వాతలు దేరిన ఒళ్ళుతో వాళ్ళు యిల్లు విడిచి వెళ్ళిపోయారు. మళ్ళీ తిరిగి రాలేదు' అన్నది.


తన్ను శరణాలయంలో చేర్పించమని అడిగింది. రాజమండ్రి పిల్చుకు వెళ్ళాను. మూడురోజులు తిరిగాను. శరణాలయంలో చేరడానికి ఎవరెవరి సిఫార్సులో కావాలట. అవి నేను తీసుకు రాలేక కాదు, కాని అసహ్యమేసింది. గోదావరి గట్టు తొక్కిన ఫలమో ఏమో నాకు హఠాత్తుగా 'ఆమెను ఎందుకు పెళ్ళాడకూడదు' అనే ఆలోచన వచ్చింది. ఆమెకు చెప్పాను. తెల్లబోయింది. భయంతో భోరునఏడ్చింది.

ఆ భీరువును చూస్తే నా కోరిక యింకా బలమైంది. శరణాలయం ఆలోచన కట్టిపెట్టి, రాజమండ్రిలోనే ఒకయిల్లు తీసుకుని గంగను వుంచాను. తోడుకు ఒక పనిమనిషినిచ్చాను నారాయణా, నేను నిజంగా ఆమెను పెళ్ళి చేసుకునే ఉద్దేశంతోనే అన్ని ఏర్పాటూ చేశాను. కాని చివరిఘడియలో నాకు స్వార్థం కమ్మింది. నా బంగారు కూతుళ్ళ భవిష్యత్తు ఏమవుతుందోనని భయపడ్డాను.

మనసులోమాట దాచుకోకుండా ఆమెకు చెప్పాను. గంగ నన్ను నిందించలేదు. నన్ను అసహ్యించుకోలేదు. నన్నర్థం చేసుకుంది. నన్ను క్షమించింది. పెళ్ళిలేకుండానే కలిసి

ప్రతికాం. గంగ నాకు సర్వసుఖాలు యిచ్చింది. ఆ రెండో ఏట గంగకు కొడుకు పుట్టాడు. నాకు వాడే మొదటి కొడుకు నా సంతోషం ఎవరితోనూ పంచుకోలేక విచారించాను. వాడే హరికృష్ణ. రాజమండ్రిలో నే పి యు. సి. చదువుతున్నాడు.

హఠాత్తుగా జబ్బుచేసి మంచంపట్టినపుడు గంగకు జాబు వ్రాశాను. ఉండబట్టలేక హరిని కూడా వెంట పెట్టుకువచ్చింది. నువ్వు చూచావు వాళ్ళను. గుర్తుందా నీకు? కులం కాని స్త్రీతో, అందులో విధవతో, పెళ్ళిలేని కాపురం చేసిన మనిషిని మన సంఘం క్షమిస్తుందా? వాడి కూతుళ్ళకు పెళ్ళిళ్ళవుతాయా?



సంఘ భీతివల్లనే గంగ యెడల అంత దూరం చేశాను. ఆ పాప ఫలితమే ఎంత ప్రయత్నించినా, నా కూతురికి నాచేత్తో పెళ్ళి చెయ్యలేకపోయాను. కొడుకును కలిగివుండి వాడిచేత్తో సంస్కారం పొందలేకపోయాను.

ఇదీ నా అసలు కథ. మా తండ్రి ఇచ్చిన ఆస్తిని అమ్మి బ్యాంకులో పెట్టానుకదా! వసంత నీ బిడ్డగా పెరిగింది దానికి నా ఆస్తిలో భాగం పెట్టి నిన్ను చిన్నబుచ్చలేకపోయాను. ఉన్న స్థిరాస్తి అంతా వసంతకే వ్రాశాను.

అక్కడక్కడా ఫ్యాక్టరీల్లో షేర్లు వున్నాయి. అవన్నీ హరికృష్ణకు వ్రాశాను. ఇన్సూరెన్సు పాలసీ నెల నెలా ఐదువందలు వస్తుంది గంగకు. హరి చదువయ్యేదాకా అవి చాలు. రాజమండ్రిలో నే ఇళ్ళు క్రిందటి ఏడు కొన్నవి హరికి వ్రాశాను. లాయరు కృష్ణమూర్తి గారికి అన్ని వివరాలూ తెలుసు. వసంత, అనంతల పెళ్ళిళ్ళయ్యేవరకు నా గుప్త చరిత్ర చెప్పకున్నందుకు. జీవితంలో కష్టాలు వచ్చినవి నాకు. వాటి బరువు మోసింది నువ్వు. ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేసే బాధ్యత నీమీదే పెట్టిపోతున్నాను. నువ్వు నన్ను క్షమించలేవని తెలుసు క్షమించగలిగితేనే నీకు మనశ్శాంతి అని తెలుసు. ఆ శక్తి నీకు కలగాలని కోరుకుంటున్నాను. భార్యగా కాని నన్ను, నా పిల్లలను కూడా తల్లిలాగ ఆదరిం

చింది. ఆ అన్నపూర్ణ ఆదరణలోనే నా బిడ్డలను వదిలి నిశ్చింతగా చచ్చిపోతున్నాను

నీ
రాఘవ

ప్రతిరోజు పావుగంట లేటుగా ఆఫీసుకి రావటం గుమాస్తాకి అలవాటు. మేనేజరు ఎన్నిసార్లు చివాట్లు పెట్టినా లాభంలేక పోయింది. వినుగుపుట్టి ఓపరకి, "నిన్ను ఒక రోజు జీతం నష్టంమీద సస్పెండు చేస్తున్నాను, నీయిష్టం వచ్చిన రోజున ఈ సస్పెన్షన్ వాడుకోవచ్చు" అని మేనేజరు చాలా మర్యాదగా నోటీసిచ్చాడు.

దానికి గుమాస్తా "మీ అభ్యంతరం లేకపోతే ప్రతిరోజూ పావుగంట లేటుగా రావడానికి మీ సస్పెన్షన్ వాడుకుంటాను" అని జవాబిచ్చాడు

ఉత్తరం ముగించిన నారాయణరావు దిగ్భ్రాంతుడయ్యాడు. ప్రక్కన కూర్చుని చదివిన జానకి తెల తెల బోయింది. "ఎంతటి చింత? మనకెప్పుడూ అనుమానమైనా రాలేదు. లోకంలో అపవాదులంటివి యింటింటికీ వ్యాపిస్తాయి. నిజంగా జరిగిన విషయం ఆప్తులకుకూడా తెలియలేదు! మీకు గుర్తుందా పదిహేనేళ్ళ క్రితం లక్ష్మిపోయిన నెల రోజులకు ఈ గదిలోనే మన సంసారంలో ఒక అధ్యాయం ముగిసింది!" అన్నది జానకి.

నారాయణరావు జాలిగా భార్య వంక చూసి ఆమె భుజం మీద చెయ్యేసి 'జానకీ ఆ రోజు ఎట్లా మర్చిపోతాను నేను? నేను నేనుగా బ్రతికానంటే కారణం నువ్వు. నేను కాదు. నా కోరికలు ఎంత అసహజమైనవైనా ఆదరించావు నువ్వు. జానకీ! నాకు దేవుడిమీద, ప్రార్థనమీదా, పునర్జన్మలమీద నమ్మకం లేదు కాని ఆ నమ్మకాలు యిప్పుడు కలగాలని ఆశగా వుంది నాకు. అవన్నీ నిజమే అయితే జానకీ, నన్ను జన్మలోనూ విడిచిపెట్టకు" అన్నాడు.

జానకి హృదయం ద్రవించిపోయింది "సరి యింక పడుకోండి" అంది. "లేదు నన్ను అడ్డు పెట్టకు. లక్ష్మి పోయిన తర్వాతనే నాకు సంసార సుఖమంటే వైముఖ్యం కలిగింది." "ఔను. నన్ను చేతుల్లోకి తీసుకుని చటుక్కున వదిలేసేవారు! ఒక్కోసారి నా ఒళ్ళు దహించుకు పోయేది ఈర్ష్యతో" అంది జానకి. 'ఈర్ష్య – అదేంటి జానకీ"

"ఔను ఈర్ష్య కాక మరేమిటి? మీ స్నేహితుడు కోల్పోయిన సుఖం మీరూ వదులుకున్నారు! ఆ స్నేహితుడిమీద వున్నంత ప్రేమ

నా మీద మోజు లేదని మండిపోయే దాన్ని' అంది.

'జానకీ, మీ ఆడవాళ్ళంత సెంటిమెంటల్‌గా మగవాళ్ళుండరు. నిన్ను నేను దగ్గరకు తీసుకున్నప్పుడల్లా నాకు నా స్నేహితుని అవస్థ గుర్తుకు వచ్చేది కాదు. వాడి భార్య అవస్థ గుర్తుకు వచ్చేది. అందుకే వదిలేసేవాణ్ణి నిన్ను' అన్నాడు.

'అదేమిటి' అంది జానకి. 'నేను పుట్టినప్పుడు నువ్వు ఒక రోజంతా కష్టపడ్డావు. లక్ష్మి కాన్పులోనే చచ్చిపోయింది. నిన్ను ఎక్కడ పోగొట్టుకుంటానో అనే భయం వేసిందేది. ఆ రోజుల్లో నాగరికత యింతగా పెరగలేదు. సృష్టి పరికట్టడం ఈ రోజుల్లో వయస్సులో వాళ్ళకు సులభమైపోయింది. ఆ రోజుల్లో అంత ప్రచారమూ లేదు. ఎక్కడో పుస్తకాల్లో ఏముక్కైనా చదివినా అది ఎబ్బెట్టుగా తోచేది. అంతేకాదు. సరిగ్గా ఆ రోజుల్లోనే గాంధీగారి ఆత్మకథ చదవడం తటస్థించింది. ఆ పుస్తకం అంత వయసు వచ్చేవరకు ఎందుకు చదవకుండా వున్నానో తెలియదు. దాంట్లో తండ్రి ప్రాణ ప్రయాణ వేళకు దా తన్నావహించిన కోరిక గురించి ఎంతో సిగ్గుగా వ్రాశారాయన. అది చదివి నేను నిజంగా జడిసిపోయాను.

కోరికలు కలుపుమొక్కల్లాంటివి. వాటిని పెరగనిస్తే చివరకు మనిషి మిగలడు అన్న నేను మానవమనిషిగా నిలబెట్టి పరీక్షించాలన్న కుతూహలం కలిగింది ఆ ఫలితమే ఆరోజు అన్నాను నీతో "ఇహమీదట మనం దంపతులుగా కాక స్నేహితులుగా వుందామని" అన్నాడు నారాయణరావు

జానకి "మీరట్లా అనగానే నా గుండె ఝల్లుమంది విచిత్రమేమంటే ఆ ఏడాదే నేను శారదాదేవి చరిత్రం చదివాను మీ కోరిక కాదనలేకపోయాను కారణం ఏదయినా మీరు పరమహంసలాగ నిగ్రహం చూపగలిగితే నేను అల్పబుద్ధితో మిమ్మల్ని క్రిందకు లాగకూడదనుకున్నాను" అన్నది

నారాయణరావు నవ్వి "నువ్వు నన్నెప్పుడూ గొప్పగానే వూహించావు కోరికను జయించినవాడు పరమహంస నేను స్వార్థం కారణంగానే కోరికను అణుచుకున్నాను నేను వట్టి మామూలు మనిషిని జానకీ" అన్నాడు జానకికి భర్త ఎప్పుడూ మామూలు మనిషిగా తోచలేదు "పూజకొద్దీ పురుషుడన్నట్లు" తన జన్మజన్మల పుణ్యమే భర్తగా లభించినట్లు నమ్మింది.

జానకీ నిజంగానే నువ్వు మనస్ఫూర్తిగా ఒప్పుకున్నావా? నీకు ఎప్పుడు మనసు చలించలేదా? ఎన్నోసార్లు నాకు మనసు గాడి తప్పేది శక్తి అంతా కూడదీసుకుని నిగ్రహించుకునేవాణ్ణి" అన్నాడు నారాయణరావు.

జానకి సిగ్గుపడిపోయింది. "మీతో అబద్ధమెప్పుడు ఆడలేదు నేను. చాలాసార్లు నా మనసు చలించింది. ముఖం మీద కోరిక వున్నా అది బాధపెట్టలేదు కాని నాకు ఒక కూతురు కావాలనే కోరిక కలిగేది అప్పుడప్పుడు చిన్న పిల్లకు పట్టులంగాలు కట్టాలని, కాళ్ళకు వెండి మువ్వలు కట్టాలని, నా నగలన్నీ పెట్టాలని పొల్లెపూలు, మొగలిరేకులు చూసినప్పుడల్లా నాకు కూతురుండి; ఆ కూతురుకు పూలజడలు కట్టాలని కోరికలు కలిగేవి కాని మళ్ళీ అనుకునేదాన్ని. కూతురుపుడితే అవంత మీద అపేక్ష తగ్గిపోతుందేమోనని. నా మీద నాకే సందేహం కలిగేది. ఆ భయంతో నా కోరికను చంపుకునేదాన్ని. అవతకు మీరు నగలు పెట్టనిచ్చేవారుకాదు పూలజడలు వెయ్యనిచ్చేవారుకాదు. ఎంబ్రాయిడరీ నేర్పనిచ్చారు కాదు; నా కోరికలు తీరని కోరికలే అయ్యాయి" అంది జానకి.

నారాయణరావుకు భార్యమీద నిజంగా జాలి పొంగివచ్చింది "జానకీ మనిద్దరి మధ్య ఎంత దూరం వుందికూడా మనం ఎంత సన్నిహితంగా బతికామో తలుచుకుంటే వింతగా లేదూ? ఐహిక బంధాలు లేకపోయినా మధుర స్నేహమే మనిద్దరికి శాంతి నిచ్చింది. నవ్వు యింటిని కాపాడింది. సరే వెళ్ళి నాకొక కప్పు కాఫీ పట్టుకురా; ఈ కవరు ఇనప్పెట్టిలో పెట్టు. ఎవరికి తెలియనివ్వకు" అన్నాడు నారాయణరావు జానకి లేచి వంటింట్లోకి వెళ్ళింది.

ఆ ఏడాది పరీక్షలు బాగానే వ్రాసింది

అనంత ఇంకో ఏడాది చదివితే మొదటి డిగ్రీ వస్తుంది" అనుకుంటూ వాసుకు ఉత్తరం వ్రాసింది. "నీకు పరీక్ష లెప్పుడు? ఇంటికి ఎప్పుడు వస్తావు? కలకత్తా మీదుగా వస్తావన్నావు ఈసారి రసగుల్లా డబ్బాలు మర్చిపోకు" అని వ్రాసింది అంతలోనే పోస్టు వచ్చింది జానకి ఆ వుత్తరం చదువుతుని "అయ్యో. మోహినికి చాల జబ్బుగా వుందట! అన్నయ్య రమ్మని వ్రాశారు" అంది నారాయణరావు "ఏం జబ్బట" అన్నాడు అనంత కంగారుపడుతూ జానకి చేతిలో వుత్తరం తీసుకుని చదివింది వివరాలేమీ వ్రాయలేదు.

"ఎప్పుడెళ్తావు అత్తయ్యా" అడిగింది అనంత "సాయంత్రం నాలుగింటికి ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ వుంది దాంట్లో వెళ్ళు" అన్నాడు నారాయణరావు

జానకి "అనంతా రెండు చీరలు పెట్లో వెయ్యమ్మా" అంటూ అక్కచెల్లెళ్ళదరు బట్టలు సర్దడానికి వెళ్లారు వసంత సూట్‌కేసు తెలిపి అడుగున మ్యాన్‌పేప మార్చి నాలుగు నాఫ్తలీన్ వుండలు వేసింది అనంత తెచ్చిన బట్టలు పెట్టెలో పెడుతూ "నీ చీరలు కూడా తెచ్చావు. నువ్వూ వెళ్తావా అనంతా" అడిగింది. "అవునక్కా, కబురు తెలిశాక నాకు దిగులుగా వుంది ఏం జబ్బో ఏమిటో? నువ్వు మోహినిని చూడనే లేదు కదూ? నాకు మోహిని అంటే ఎంత ప్రాణమో నీకు తెలీదు" అంది అనంత. వసంత ఏమీ మాట్లాడలేదు

చెల్లెలి భావోద్వేగాలు ఆమెకు బాగా తెలుసు అనంత మనసు "వజ్రాదపి,కుసుమాదపి" కూడ జానకి వెంట బయల్దేరిన అనంతనుచూచి "నువ్వెందుకు అనంతా" అన్నాడు నారాయణరావు "వస్తానంది, రాని వ్వండి, కాలేజి సెలవలేగా దానికి నాకు ఒంటరిగా వెళ్ళడానికి కాళ్ళాడ్డంలేదు" అంది జానకి

నారాయణరావు మాట్లాడలేదు. కాని అతనికి అనంత గుంటూరు వెళ్ళడం యిష్టం లేదు. ఆ సంగతి తెలిసి కూడా ప్రయాణమయింది అనంత

ఆ రాత్రి గుంటూరు చేరేప్పటికి మోహిని నిద్రపోతోంది. మోహినితల్లి కమల ఏడుస్తూ 'వది నా. నెల రోజుల నుంచి యింట్లో వుండలేక పోతున్నాను మొదట జ్వరం, తర్వాత కామెర్లలోకి దిగింది త్వరగా తెలుసుకోలేక పోయారు ముందు తెలిసి వైద్యం మొదలెట్టాక జబ్బు తిరుగు ముఖం పట్టలేదు పదిమంది డాక్టర్లు చూశారు నాతల్లి ఎప్పటికిలేచినట్టింట్లో తిరుగుతుందో? నాకు పిచ్చెక్కి పోతోంది మొన్ననే మీకు మద్రాసుకు మా వదినకు వ్రాశాము" అని కళ్ళు తుడుచుకుంటూ, 'రండి కాళ్లుకడుక్కోరండి భోంచేద్దురుగాని" అంది ఎవరికి భోజనం సహించ లేదు అనంత మోహిని గదిలోకి వెళ్లింది కృష్ణమోహన్ అక్కడే పడుకున్నాడు

[సశేషం]



శరత్ పేరు తెలియని వారుండరు. అతని పేరుతో ఉన్న వేరొక రచయిత కూడా అతని కాలంలోనే రచనలు చేసే వాడు ఒక శరత్ చంద్రుడు ఒక పాత స్నేహితునితో కలిశాడు ఆ స్నేహితుడు తొందరగా ఇతన్ని గుర్తించలేదు.

"ఇన్నింకా గుర్తించలేదా? నేను శరత్‌చంద్రుణ్ణి"



"శరత్ సాహిత్యంలో ఇద్దరు చంద్రులు ప్రకాశిస్తున్నారు. నీవే శరత్ చంద్రుడవు?"

"నేనా? చరిత్రహీన శరత్ చంద్రుణ్ణి"

* * *

హిందీకవి బాలకృష్ణశర్మ తన కవిత్వంలో సజనీ, సఖి, రాణీ అని ఎక్కువగా ఉపయోగించేవాడు

ఆచార్య మహావీర ప్రసాద్ చతుర్వేది శర్మను "నీ వెందుకు నీ కవితలలో రాణీ! సఖీ! సజనీ! అని



ఎక్కువగా వ్రాస్తావు? అసలు ఆమె ఎవరు?" అని అడిగాడు

బాలకృష్ణ శర్మ చతుర్వేది గారిని తండ్రిలా గౌరవించేవాడు అయినా ఆ ప్రశ్న వారడిగినందుకు 'మీరిప్పుడు ఆమె విషయం తెలుసుకుని ఏం చేస్తారు? వృద్ధులయ్యారు మీకెందుకు లెండి" అన్నాడు బాలకృష్ణ శర్మ

* * *



విశ్వవిఖ్యాతి చెందిన దాంతేకవితో ఒకరాజు ఇలా అన్నాడు

"నా ప్రజలు మిమ్ములను అసహ్యించుకుంటారు నాలాంటి మూర్ఖుణ్ణి ప్రేమిస్తారు ఎందుకు?"

"నిజమే రాజా! ప్రజలు తమలాంటి వ్యక్తినే ప్రేమిస్తారు అందుకే యథారాజా తథాప్రజా అన్నారు" అన్నాడు దాంతే కవి

* * *

ప్రసిద్ధ ఫ్రెంచి రచయితలు విక్టర్ హ్యూగో, అలెగ్జాండర్ డ్యూమా ఒకసారి కలిశారు మాటలలో డ్యూమా ఇలా అన్నాడు 'మనమిద్దరమూ కలసి ఒక



మంచి నవల వ్రాస్తే బాగుంటుంది కదూ!"

హ్యూగోకి ఇది నచ్చలేదు.

"ఎక్కడైనా గాడిద, గుర్రమూ కలుస్తాయా?" అన్నాడు

దానికి డ్యూమా వెంటనే ఇలా జవాబిచ్చాడు

"దయచేసి నన్ను మాత్రం గాడిదగా భావించకండి"

* * *

ఎల్ సాయిడ్ డి గాస్పెరీ ప్రధాన మంత్రి అయినప్పుడు ప్రెస్ పత్రికా విలేఖరి ఇంటర్వ్యూకు వచ్చాడు



"ఇది నా ఆఖరి ప్రెస్ఇంటర్వ్యూ! నేనిప్పుడు 85 వ సంవత్సరంలోవున్న వృద్ధుణ్ణి రిటైరవుతున్నాను" అన్నాడు విలేఖరి.

దానికి ఎల్ సాయిడ్ డి గాస్పెరీ "విచారించదగ్గ విషయమే నేను కూడా 85 సంవత్సరాల వృద్ధుణ్ణే అయినా నేనిప్పుడు క్రొత్త పదవిని చేపట్టడానికి వెళుతున్నాను" అన్నాడు.

—పి. నాగేశ్వరరావు

తమకి తెలిదా ఏమిటి?

1) పూర్వకాలంలో ఒక వ్యాపారస్తుడు ఏనుగులు గుర్రాలు మేకలు అమ్మేవాడు అయిదు తులాల బంగారం పెడితే ఒక ఏనుగు వస్తుంది ఒక తులం బంగారానికి ఒక గుర్రం వస్తుంది ఒక తులం బంగారమిస్తే పది మేకలు వస్తాయి

ఒకడు వంద తులాల బంగారం పట్టుకుని వ్యాపారస్తుడి వద్దకు వెళ్ళి మూడు రకాలవీ మొత్తం వంద జంతువులు కావాలన్నాడు. వ్యాపారసుడు ఏ లెక్కన అమ్మితే వంద తులాలకి మూడు రకాలూను మొత్తంవంద జంతువులు వస్తాయి ?

వి. గోపాలకృష్ణ, విజయనగరం

2) ఒక బుట్టలో మొత్తం 154 పువ్వులున్నాయి. వాటిలో ఎర్రటి పువ్వులకంటె నీలం పువ్వులు మూడు తక్కువ కాని, పచ్చని పువ్వులకన్న నీలం పువ్వులు అయిదు ఎక్కువ. అయితే ఎర్ర పువ్వులెన్ని ?

కె. రాఘవేంద్రరావు, హైదరాబాదు

(జవాబులు [పేజి] కిందుగా వున్నాయి)

తట్టకు తెలీకపోతే జవాబులు

1) ఈ విధంగా అమ్మితే వందతులాల బంగారానికి వందజంతువులు మూడు రకాలవి వస్తాయి:

90 తులాలకు — 18 ఏనుగులు

8 ,, — 80 మేకలు

2 ,, — 2 గుర్రాలు

2) ఎర్ర పువ్వుల సంఖ్య 55

విశ్వం పుట్టి (విద్వాన్ విశ్వం గారు గాని, ఆరిపిరాల విశ్వంగారు గాని, డైరెక్టరు విశ్వంగారు గాని కాదని మనవి) వెయ్యికోట్ల ఏళ్ళు అయిందని మొన్నటిదాకా సైంటిస్టులు అనుకునేవారు కానీ వారు చాలా దారుణంగా మోసపోయారు

నిజంగా విశ్వం పుట్టి (విద్వాన్‌వి కాదు) ఏడు వేల కోట్ల ఏళ్ళు అయిందని ఈ మధ్యనే సోవియట్ సైంటిస్టులు కనిపెట్టారు

ఇది వింటే మీకు ఈ జోకు జ్ఞాపకం రావడంలేదూ? వెనకటి కొక సైంటిస్టు ఒక సభలో మాట్లాడుతూ మన భూగోళం ఇంకో అయిదు వందల కోట్ల ఏళ్ళలో మాడి మసైపోతుంది అన్నాడు

పనికిరాని పరిజ్ఞానం

సగంలోనుంచి ఒక బాబ్జీ అదుర్దాగా "ఎన్నేళ్ళు?" అని అడిగాడు

"అయిదువందల కోట్లఏళ్ళు!" అని సైంటిస్టు మళ్ళీ చెప్పాడు.

"అయిదువందలా? నాలుగు వందల కోట్లు ఏళ్ళని వినబడితేను గాభరా పడ్డాను" అని కూర్చున్నాడు బాబ్జీ

విశ్వం పుట్టి వెయ్యికోట్ల ఏళ్ళు అయినా ఏడువేల కోట్ల ఏళ్ళయినా మన ప్రాణానికి ఒకటే కదూ?

* * *

వెదురు గుజ్జు ఉపయోగించి కాగితాన్ని తయారుచేయడం మొదటగా చైనావారు క్రీస్తుశకం 105లో కనిపెట్టారు

* * *

1 2 3 4 5 6 7 9 అనే అంకెని 9 9 9 9 9 9 9 9 9 తో హెచ్చవేస్తే 12345679987654321 వస్తుంది

* * *

గాలిలో వున్న నీరంతా భూమి మీద పడడం మళ్ళీ ఆవిరై గాలిలోకి పోవటం గగటున ప్రతి

పన్నెండు రోజులకి ఒకసారి జరుగుతుంది

* * *

1965లో ప్రపంచం మొత్తం మీద పట్టుకున్న చేపల బరువు 5కోట్ల 24 లక్షల టన్నులు

* * *

భూమి ఉపరితలం మీద నూటికి 71 వంతుల ప్రదేశం నీటి మయం

* * *

ఎంత అందవికారంగా వున్నవాళ్ళయినా సరే, ఎవళ్ళ ముఖం వాళ్ళకి అద్దంలో చూసుకోగా చూసుకోగా బావుంటుంది అందుకే అద్దాల్ని కనిపెట్టి వుంటారు ఆదిమ మానవుడు తన ముఖాన్ని తాను నిశ్చలమైన నీళ్ళలో చూసుకునేవాడు అ దరిమిలా ప్రేయసి కను పాపలోను, చెక్కు టద్దాల్లోనూ చూసుకోవడం మొదలు పెట్టాడు కాని అసలైన అద్దాలు క్రీస్తు పూర్వం వెయ్యి సంవత్సరాల నాటికే వాడుకలోకి వచ్చాయి అ రోజుల్లో అద్దాలని బాగా పాలిష్ చేసిన కంచుతో తయారు చేసేవారు

* * *

సముద్ర జలంలో నూటికి మూడున్నర పాళ్ళు ఉప్పు వుంటుంది

* * *

శనిగ్రహానికి తొమ్మిది మంది చంద్రుళ్ళు వున్నట్టు మొన్నటిదాకా శాస్త్రవేత్తలు అనుకునేవారు కాని, ఈ మధ్య ఒక ఫ్రెంచి అస్ట్రానమర్ పదో చంద్రుణ్ణి కనిపెట్టాడు. అది 18 గంటలకో సారి శనిగ్రహాన్ని చుట్టి వస్తుంది దాని వ్యాసం మూడునుంచి రెండు వందల మైళ్ళ వరకు వుంటుంది

మన ప్రబంధ కవుల వర్ణన ప్రకారం భూమిమీద విరహిణీ స్త్రీలు ఒక్క చంద్రుడి తాపానికే తాళలేక కిందమీదయ్యేవారు ఇక శని గ్రహంలోని అమ్మాయిలు (?) పదిమంది చంద్రుళ్ళతో ఎంత గగ్గోలెత్తిపోతున్నారో పాపం ? అయినా, శనిజోలి మన కెందుకు లెండి

—బాబ్జీ

సినిమా

వసంతసేన

సాహిత్య, చలనచిత్ర కళాభిమానుల కు మేధకు, కంటికి, కర్ణానికి విందు "వసంతసేన."

లోగడ మూకీల కాలంలో ఏణాక్షి రామారావుతో, హిందీలో వనమాలతో వసంతసేన తీశారు.

తెలుగులో ఎన్నో ప్రాచీన సాహితీ కుసుమాలు వెండితెరపై వికసించాయి కాని, "మృచ్ఛకటికం" వంటి గొప్పనాటకం తెర నలంకరించక పోవడం లోటుగా వుంది.

ఇన్నాళ్ళకు విక్రమ్ రంగా ఈ కొరత తీర్చారు. తెలుగు మార్కెట్ కు అందుబాటులో లేని కలర్‌లో — ఈస్ట్‌మన్ కలర్‌లో — కూడా తీశారు. ఏ తెలుగు నిర్మాతా భరించలేని హిందీ బిగ్ బడ్జెట్ కళా దర్శకుడు సుధేందు రాయ్ ని నియోగించడం కూడా మరొక విశేషం.

పద్మినివంటి నాట్యకత్తె వసంత సేన పాత్ర ధరించడం, నాగేశ్వర రావువంటి ఉత్తమ విషాద, శృంగార పాత్రధారి చారుదత్తునిగా నటించడం పోను పోను చిత్రానికి రస పుష్టి ఇచ్చింది.

శూద్రక మహారాజు క్రీస్తుశకం 120 ప్రాంతంలో రచించిన 'మృచ్ఛకటికం' అనే పది అంకాల సంస్కృత నాటకం ఈ చిత్రానికి ఆధారమైంది. కథా స్థలి ఉజ్జయినీ.

ఈ మూల కథను సినిమాకు అనుగుణంగా మలచారు. సంస్థానకుడు అనే శకారుని (రంగారావు) పాత్ర మరింత ఆకర్షకంగా రూపొందించారు. మూలంలోని తిరుగుబాటు అంశాన్ని చారుదత్తునికి కలిపి ఆ పాత్రకు శక్తి తెచ్చారు.

వసంతసేన నాట్యాలు, చారుదత్తుని దాతృత్వం, నేరస్థుడు కాక పోయినా, బలిపీఠానికి వెళ్ళదల

శీలం కరుణాత్మకంగా చిత్రీకరించారు. ఆయా సందర్భాలలో నాగేశ్వరరావు నటన వన్నెకెక్కింది. కొత్త పాత్ర అయిన అనంగసేనగా కృష్ణకుమారి ఎలిజబెత్ టైలర్ ఫ్యాషనులో గ్లామరస్‌గా వున్నారు. మూడు నాలుగు పాటలు ప్రజలను ఆకట్టుకొంటాయి.


"పూలరంగడు" పతాక సన్నివేశం

అన్నపూర్ణా పిక్చర్స్ వారి "పూలరంగడు" రీరికార్డింగ్ ఈ సంచిక వెలువడేసరికి పూర్తి అవుతుంది.

రెండు కాల్ షీట్లకు సరిపోను



అన్నపూర్ణా వారి "పూలరంగడు" లో
చలం, నాగేశ్వరరావు, జమున



"పూలరంగడు" నాగేశ్వరరావు

ఔట్ డోర్ షూటింగ్ బకాయిపడ్డం వల్ల చిత్రం విడుదలలో కొంత విలంబన జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోను, మద్రాసులోను వాతావరణం చల్లబడడంతో రెండు రోజుల ఔట్ డోర్ నిలిచి పోయింది.

ఆగస్టు ఆరంభంలో నెగెటివ్ కటింగ్ పూర్తి చేశారు; అంతంలో రీరికార్డింగ్ ఏర్పాట్లయ్యాయి.

ఈ మధ్యలో ఎక్కడ సూర్యుడు తీక్షణంగా ఉంటే అక్కడ ఆ పతాక సన్నివేశంలోని రెండు ముఖ్య భాగాలూ చిత్రీకరిస్తారు. అందులో నాగేశ్వరరావు, జమున, గుమ్మడి, భానుప్రకాశ్ మొదలైనవారు పాల్గొనవలసి వుంది.

పతాకసన్నివేశానికి దారి తీసిన సంఘటన ఇది— పూలరంగడు (నాగేశ్వరరావు) వెంకటలక్ష్మి అనే ఎంకి (జమున) ధర్మారావు (గుమ్మడి) సంస్థలో బుర్రకథ ప్రదర్శన జరిపారు. ఆ ప్రదర్శనను ధర్మారావు బావమరది చలపతి (భానుప్రకాశ్), ధర్మారావు భార్య దేవి (సూర్యకాంతం), వారి కుమార్తె లిల్లీ (గీతాంజలి), ఆమె ప్రియుడూ, చలపతి కుమారుడు బుజ్జి (పద్మనాభం) విన్నారు. వినడమేకాదు టేప్ రికార్డు చేశారు.

పూలరంగడు, ఎంకి తమ బుర్రకథలో...

"కళ్ళు తెరచి నీ దేశ పరిస్థితి ఒక్కసారి కనరా" అంటూ ఒక పెద్ద మనిషి ఎంతటి దైన్యానికి దిగిందో సైడ్ అట్రాక్షన్‌గా పాడి మాటల పల్లవి వేశారు.

ధర్మరావు, చలపతి భుజాలు తడుముకొన్నారు.


ఒక పెద్దమనిషి అంటే ఇద్దరు భుజాలు తడుము కొన్నారు.

ఎవరా ఒక్కరు ? బుర్రకథలో ఆ ఇద్దరి బుర్రలు ఢీ కొట్టుకొ ఎత్తుగడను గుర్రంబండివాడు (పూల రంగడు), గడ్డి గుమ్మ (కి) వేశారు. వారి స్థాయిలో వారు ఆ పెద్దమనిషి ఎవరో కను క్కొ సం దుకు ఎత్తులు వేశారు. టేప్‌రికార్డర్ ఎలా వినియోగించాలో తెలుసు కొన్నారు. ధర్మరావు, చలపతులపై మిత్రభేదం ప్రయోగించారు. ఫలిం చింది. అందుకు సాక్ష్యం కా ము నడిపించిన టేప్ రికార్డర్. దాని చుట్టు బైటకు తీశాడు పూలరంగడు.

పోలీసులకిస్తే పెద్దమనిషికి శిక్ష ఖాయం. టేప్ రికార్డర్ చ ం చేతిలో పట్టుకుని పోలీసుస్టేషన్‌కు యలుదేరుతూ ధ చలప శారు. తుగడ ం దారు.

పూలరంగడుపై దౌర్జన్యం , చక్రం వుచ్చి జీ బయలు దేరారు. పూలరంగడు తన గుర్రం, బండి తీసుకొని సింహంలా వెంబడించాడు.

అదే పతాక సన్నివేశం. గుర్రం బండి జీపును వెంబడించే ఘట్టం హైదరాబాద్‌లో తీశారు. పూల



"పూలరంగడు" లో సూర్యాకాంతం, గుమ్మడి

రంగడు జీపులోకి దూకడంకూడా చిత్రీకరించారు. ఆ సమయంలో బండిఇరుసు విరిగిపోయింది. కెమెరా రిజిస్టరు చేసింది. ఉపయోగిస్తున్నారు. జీపులోనూ, ఆ తర్వాతా పూల రంగడుకు ధర్మారావు, చలపతిలతో జరిగిన సంఘర్షణాది సన్నివేశాలు ఈ సంచిక వెలువడేసరికి చిత్రీకరించబడి ఉంటాయి.

నాయకీ నాయకులు ఒక సినిమా చూస్తూ, అందులో యువతీ యువకుల ప్రేమ విహారం చూచి తాము అట్టి అనుభూతినే ఊహించుకొంటూ ఆడేఆటను, పాడిన పాటను ఈస్ట్‌మన్ కలర్‌లో చిత్రీకరించారు.

సెప్టెంబర్‌లో విడుదలయ్యే "పూలరంగడు" యూనిట్ ముఖ్యులు దుక్కిపాటి మధుసూదనరావు, ఆదుర్తి సుబ్బారావు, ముళ్ళపూడి, ముప్పాళ, దాశరథి, కొసరాజు, ఎస్. రాజేశ్వరరావు, సెల్వరాజ్, టి. కృష్ణ, కృష్ణారావు, నాగేశ్వర రావు, జమున, శోభన్ బాబు, గుమ్మడి, పద్మనాభం, నాగయ్య, భానుప్రకాశ్, చలం, అల్లు, విజయనిర్మల, మాలతి, గీతాంజలి, రాధాకుమారి, నవ గాయకుడు మోహన్‌రాజు.

"రణభేరి" పగపాట్లు హంసపాట

ఎన్. టి. రామారావు ఆగస్టు 15వ తేదీ ఉదయం మద్రాసు వాహినీ నాలవ ఫ్లోర్‌లో పి. ఎస్. ఆర్. పిక్చర్స్‌వారి "రణభేరి"కి నిర్మాణ ప్రారంభోత్సవం జరిపారు.

ఆగస్టు 10వ తేదిన పి. ఎస్. ఆర్. పిక్చర్స్ వారు తమ జానపద చిత్రం 'రణభేరి' లో రెండురకాల పాటలను విజయాగార్డెన్స్‌లో రికార్డు చేశారు. బొమ్మకంటి సుబ్బారావును సినిమా కథకునిగా పరిచయం చేసే ఈ చిత్రం యొక్క ఈ రెండు పాటలూ ఈ సంచిక వెలువడే సరికి వాహినీ స్టూడియోస్‌లో చిత్రీకరింపబడి వుంటాయి. పింజల సుబ్బారావు నిర్మాత. గిడుతూరి సూర్యం దర్శకుడు. టి. వి. మహారథి సంభాషణ కర్త.

ఓం ప్రథమంగా ఆరుద్ర పగ పాటను (పాడినది ఎస్. జానకి), హంసల జంటపాటను (పాడినది సుశీల, పి బి శ్రీనివాస్) రికార్డు చేశారు. సంగీత దర్శకుడు కోదండ పాణి.

మొదటిపాటను ఆరుద్ర, రెండవ పాటను దాశరథి రచించారు.

సంగీత పుటను విజయాధిపతి శ్రీ బి. నాగిరెడ్డి త్రిప్పి "జయం"



డి. బి. ఎన్. వారి "ప్రయివేటు మాస్టారు" లో

సుకన్య, రామ్మోహన్, కాంచన

అనగానే పాట రికార్డింగ్ ప్రారంభమైంది.

'నాలోని కోరిక నేడు నాగసాకం ఊదినదోయి; పగవట్టినా సొగసు పామైనది - ఓరాజా, నారాజా' అన్నది మొదటి పాటలోని ముఖ్య భాగం.

వాహినీలో వాణిశ్రీపై చిత్రీకరించబడుతున్న ఈ పాట ఘట్ట విశేషం :

వనకన్య దుర్గ (వాణిశ్రీ) రాజవంశానికి చెందిన ఘనవీరుడైన రాజశేఖరుని (కాంతారావు) వలచి విఫలురాలైంది. స్త్రీ వగ పాము వగ. రణమల్లు (రాజనాల) మందిరంలో బుసకొట్టింది. ఆ బుసకు సంగీత రూపమే పైది.

రెండవ పాటలో ముఖ్య భాగం :

పుష్పాలలో పువ్వునగా
శాశ్వతు సితో ఉన్నాను

నా మనసే ఊయలగా
ఊగుతు నీలో ఉంటాను

ఇది ఊహా సన్నివేశం. చంద్రశేఖర రాకుమారుని (రామకృష్ణ) చూచిన రాకుమారి స్వప్నిస్తుంది. కలువల కొలను. నాలుగు కలవలు నాలుగు హంసలు అయి నాయి. హంసాద్వీపం అవుతుంది రాణిహంసను చూచి రాజహంస వస్తుంది. తక్కిన హంసలు తప్పుకుంటాయి. హంస కన్య భావం పైన పేర్కొన్నది.

రాజహంస సమాధానమిచ్చింది:
రాజ్యాలేల భోగాలేల
ఏవేదాలు లేవే
నీతో పొందు ఎంతో విందు
నాతో చేరిపోవే

హంస ద్వయం ఆనంద విహారం చేస్తూవుంటే రాక్షసి డేగ (జయకృష్ణ) వచ్చి గగన మండలంలోకి రెండింటిని తన్నుకు పోతుంది. రాణిహంస కలవరపడుతున్నది డేగ సాక్షాత్తూ తన అన్న. తన ప్రేమ పావురం పాలిటి నిజమైన డేగ. ఆమె కలవరం పరాకాష్ట నొందింది.

హంసల పరస్పరం సంబంధించిన స్వప్నవేశంలో చాలా ట్రిక్ షాట్ లున్నాయి

ఈ సంధికి వెలువడే పరికి వన కుటీరం సెట్‌లో కాంతారావు. రాజశ్రీ ఏడిద నాగేశ్వరరావు, బాలకృష్ణల పైన, అశ్వశాల సెట్‌లో కాంతారావు, రాజనాల, ధూళిపాళలపైన చిత్రీకరణ జరిగి వుంటుంది.

రెండు పండుగలకు కె. వి. రెండు చిత్రాలు


విజయావారి "ఉమ చండి గౌరి కథ" లో ఒక ప్రత్యేకాంశం బి. సరోజాదేవి త్రిపాత్రాభినయం. ఆగస్టులో మరి కొంత నిర్మాణం జరిగింది. జయంతివారి జానపదం ఈ చిత్రం కంటె ముందే సిద్ధం కావచ్చు. ఒకటి సంక్రాంతి ప్రాంతాల, మరొకటి ఉగాది ప్రాంతాల విడుదల కావచ్చు. రెండు చిత్రాల ముఖ్యులు కె వి రెడ్డి, పింగళి నాగేంద్రరావు, ఎన్. టి రామారావు, బి సరోజాదేవి, పెండ్యాల నాగేశ్వరరావు.

* * *

మరొక హైదరాబాద్ చిత్రం

తమ్మారెడ్డి కృష్ణమూర్తి అధ్యక్షన రవీంద్రావారు హైదరాబాద్‌లో తీయబోయే సాంఘికానికి సి. యస్. రావు దర్శకత్వం వహిస్తారు. నాగేశ్వరరావు ముఖ్య నటుడు. త్వరలో సెట్స్‌కు వెడతారు

[illegible]



మధుపిక్చర్స్ ప్రొడక్షన్ నం. 4 ముహూర్త సమయంలో
క్లాప్ కొడుతున్న చక్రపాణి మేకప్‌లో నాగేశ్వరరావు, గుమ్మడి

దేరాడూన్‌లో ఉంటున్నాడు. ఏదో పనిపైన డార్జిలింగ్ వచ్చి ఆదుర్తితో నేస్తం కలిపాడు.

కొత్త కథకుడు అనగానే ఆదుర్తికి ఆసక్తి కలిగింది. తానొక ప్రయోజనాత్మక చిత్రకథ కోసం వేట సాగిస్తున్నా నన్నారు.

థాపా ఒక ఐడియా ఇచ్చారు. అది ప్రపంచసమస్య. పండిత జవహర్‌లాల్ నెహ్రూ వాక్యం కూడా అందులో ఉంది.

నేటి బాలలే రేపటి పౌరులు. నేటి పౌరులు—అనగా తల్లిదండ్రులు తమ పిల్లలను భావిపౌరులుగా తీర్చి దిద్దగలుగుతున్నారా ?

ఆదుర్తికి ఐడియా నచ్చింది కానివ్వమన్నారు. కానిచ్చారు. కథ ఒక రూపానికి వచ్చింది.

10 వేల అడుగులలోపు నిడివి వుండే ఈ చిత్రంలో పాటలు ఉంటూ వుండవు. ముఖ్య నటుడు నాగేశ్వరరావే న్యాయవాది వేషం వేస్తారు. విగ్గు తప్పితే మేకప్ వుండదని తెలుస్తున్నది.

బేబి రోజారమణిని ఒక భూమికకు బుక్ చేశారంటున్నారు.

సెప్టెంబర్ అంతంలో షూటింగ్ ప్రారంభించి నవంబర్‌కు చిత్రం సిద్ధంచేయాలని అనుకొంటున్నారట. సంభాషణలు నంది, కెమెరా కె రామకృష్ణారావు

***

అదీ ఇదీ

"చూస్తూ వుండండి నేను మేరి లిన్ మన్రో కంటె గొప్ప దాన్నయిపోతాను. ఆమె కున్నవన్నీ నాకూ వున్నాయి. కొంచెం ఎక్కువే వున్నాయి" అని ఒకసారి ఒక హాలీ వుడ్ తార ఛాలెంజి చేసింది.

ఆమె పేరు జేన్ మాన్స్ ఫీల్డు. ఇటీవలే (జులై, 67) ఆమె ఒక కారు ప్రమాదంలో అకాల మరణం పొందింది



జేన్ మాన్స్ ఫీల్డు హాలీవుడ్ తార కావడానికి చాలా ప్రయాస పడింది హాలీవుడ్ తారకు కావలసిన లక్షణాలన్నీ తన అరవ ఏటినుంచే తనకున్నాయని ఆమె ఒకసారి అన్నది కాని చాల కాలందాకా హాలీవుడ్ నిర్మాతలెవరు ఆ సంగతిని అంగీకరించ లేదు వారిచేత ఆ సంగతిని గుర్తింపజేయడానికి ఆమె హాలీవుడ్ చరిత్రలోనే అపూర్వమైన పబ్లిసిటీ కాంపెన్ నడిపింది మొదటి రోజుల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫొటో ఆల్బమ్స్ అమ్మేది పత్రికల కార్యాలయాలకు వెళ్లి తన ఫొటోలు పంచిపెట్టేది

"చాల మంది స్త్రీలు ఏవేవో దుస్తులు ధరిస్తారు నాకు నేను నేనుగా వే వుండటం ఇష్టం" అనేది ఆమె సూత్రం. ఆమె ఫొటోలన్నీ ఈ సూత్రం ప్రకారమే వుండేవి

ఈ పబ్లిసిటీ మహిమవల్ల జేన్ మాన్స్ఫీల్డు హాలీవుడ్ చిత్రాలలో ప్రవేశించడానికి ముందే అమెరికా అంతట్లా ఆమె పేరు మారు మోగి పోయింది అప్పటికి ఆమెను హాలీవుడ్ నిర్మాతలు అంగీకరించ లేదట చివరకు "విల్ సక్సెస్ స్పాయిల్ రాక్ హంటర్?" అనే నాటకంలో ఆమె నటించగా చూసి ఫరవాలేదని నిర్మాతలు ఆమెను బుక్ చేయడం జరిగింది

ఆమె నటన చెప్పుకో దగ్గది కాదు అందంకూడా అంతంత మాత్రమే చిన్నకళ్ళు, పెద్ద ముక్కు. కానీ, ఆ కళ్ళల్లో ఏదో అమాయకత్వం వుండేది ఆ అమాయకత్వానికి, ఆమె శరీరపు కొలతలకి (40"-21-35 1/2") ఎక్కడా పొంతన వుండేది కాదు ఆ కొలతలను ఆమె దాచుకొనేది కూడా కాదు దానితోనే ఆమె(మెరిలిన్ మన్రోతో పోలికకురాక పోయినా) తారగా విజయం సంపాదించింది

* * *

ఆశలోనే రాలిపోయిన మరొక ప్రఖ్యాత తార వివియన్ లీ. అయితే, జేన్‌మాన్స్ఫీల్డు తరహా వేరు. ఈమె తరహా వేరు. నిజమైన నటిగా ఈమె ఖ్యాతి చలన చిత్రాల చరిత్రలో నిలిచి పోతుంది.

కొన్నేళ్ళ క్రిందటిదాకా "గాన్ విత్‌ది విండ్" చిత్రం బాక్సాఫీస్ హిట్‌కు మరోపేరుగా వుండేది. ఆ చిత్రంలో స్కార్లెట్ ఓహారా పాత్ర ధరించిన వివియన్ లీ నటన ఎన్నటికి మరుపురానిది. ఆ చిత్రంలో నటనకే ఆమెకి



1939 లో ఆస్కార్ బహుమతి వచ్చింది. 1951 లో మరొక సారి ఆమెకిఅదేబహుమతి "ఎ స్ట్రీట్ కార్ నేమ్డ్ డిజైర్" (టెన్నెసీ విలియమ్స్ నాటకం ఆధారంగా తీసిన చిత్రం) లో స్కూల్ టీచరు "బ్లాంచీ" పాత్రధారణకు లభించింది.

వివియన్ లీ 1913 లో బెంగాల్ లోని డార్జిలింగ్‌లో జన్మించింది. లండన్‌లో మొదట నాటక రంగంలో ప్రవేశించి పేరు తెచ్చుకుంది. భర్త సర్ లారెన్స్ ఒలీవియర్‌తో కలిసి షా నాటకం "సీజర్ అండ్ క్లియొపాట్రా"లో, షేక్స్పియర్ నాటకం "ఆంటొనీ అండ్ క్లియొపాట్రా" లో, ఇంకా ఎన్నో నాటకాలలో ఆమె అపూర్వ నటనాశక్తిని ప్రదర్శించింది. ఆమె చిత్రాలలో ఎన్నదగినవి "సీజర్ అండ్ క్లియొపాట్రా", రాబర్ట్ టేలర్‌తో కలిసి నటించిన "వాటర్లూ బ్రిడ్జి", "అనా కెరినినా" మొదలైనవి.

ఏ చిత్రంలో నటించినా, ఆమె అందమైన రూపం, విషాద మిశ్రితమైన మనస్తత్వం ఆయా పాత్రలకు సరిగా అతికినట్టుండేవి. ఆమె మరణంతో చలన చిత్రరంగం ఒక గొప్ప నటిని కోల్పోయింది.

♦ ♦ ♦

హాస్యనటుడు జెర్రీ లూయిస్ ప్రస్తుతం అమెరికాలో కంటె యూరప్‌లోనే ఎక్కువ పాప్యులర్‌గా వున్నాడట. అలాగే ప్రెసిడెంటు జాన్సన్ యూరప్‌లో కంటె అమెరికాలోనే ఎక్కువ పాప్యులర్‌గా వున్నారట. ఆయన వియత్నాం విధానం మీద యూరప్‌లో, ముఖ్యంగా ఫ్రాన్సులో తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి.

ఆ మధ్య జెర్రీలూయిస్ కాన్స్ చలన చిత్రోత్సవానికి హాజరైనప్పుడు అక్కడ ముఖ్యాకర్షణలలో అతనొకడు. పత్రికా విలేఖరులు ఫిలిం విమర్శకులు, ఇతరప్రముఖుల వందలాది అతన్ని చుట్టుముట్టారు. జెర్రీలూయిస్ సినిమాల్లోడయలాగ్ చెప్పినంతవేగంగా, రెడీగా, చిట్టిగ సమాధానాలు చెబుతున్నాడు

అంతలో ఒక విలేఖరి "ప్రెసిడెంటు జాన్సన్ మీద మీ అభిప్రాయం ఏమిటి" అని లూయిస్‌ని అడిగాడు.

తమ ప్రెసిడెంట్‌ను ఇతరులు న్యూనభావంతో చూడటం ఇష్టం లేనట్లు మొహం పెట్టాడు లూయిస్. తడుముకోకుండా గబగబ "ఆయన మా ప్రెసిడెంటు. మా నాయకుడు. ఆయన్ని నేను గౌరవిస్తాను. ఆయన మాటని శిరసా వహిస్తాను..." అంటూ చెప్పుకుపోయాడు. కొంత సేపు ఆగాడు. మొహమాటానికి, మర్యాదకోసం కొందరు చప్పట్లు కొట్టారు. ఇంతలో లూయిస్ మళ్లీ అందుకుని "అయితే, ఆయన ప్రెసిడెంట్‌గా వుండ తగడని నా అభిప్రాయం..." అన్నాడు. గొల్లున నవ్వులతో హాలు ప్రతిధ్వనించింది.

* * *

ఫిలిప్పీన్స్ ప్రభుత్వం ఏటేటా ఒక ప్రసిద్ధుడైన ఆసియన్ పౌరుడికి ఇచ్చే "సాహిత్య-జర్నలిజం" బహుమతిని ఈ ఏడాది సత్యజిత్‌రాయ్‌కు ఇచ్చింది. 1957లో విమాన ప్రమాదంలో మరణించిన ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రేమన్ మేగ్‌సేసే పేరిట ఈ బహుమతి ప్రదాన సంప్రదాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఒక చలనచిత్ర కళాకారుడు ఈ బహుమతి పొందడం విశేషం. బహుమతి విలువ పదివేల డాలర్లు.

1954లో "పథేర్ పాంచాలి"తో మొదలు పెట్టి సత్యజిత్‌రాయ్ చాలా గొప్ప చిత్రాలు నిర్మించి ప్రపంచ ప్రఖ్యాతి పొందాడు. భారతీయ చలనచిత్రాల పట్ల విదేశీయులకు ఆసక్తి గలగడానికి అతడు ఒక విధంగా కారకుడయ్యాడు. ఇండియాలో కూడా ప్రయోగాత్మక, ప్రయోజనాత్మక చిత్రాలపట్ల నానాటికి ఆసక్తి పెరగడానికి అతడు చేసిన దోహదం చాలా వుంది.



భారత ప్రథమరాష్ట్రపతి జీవిత చరిత్రను చలనచిత్రంగా నిర్మించవలసినదిగా రాజేంద్రప్రసాద్ స్మారక సంఘం ఈమధ్య సత్యజిత్ రాయ్‌ను కోరింది.

—"రాజేంద్ర"

***

Edited and Published by **V. V. Raghavaiah**
and Printed by him at **Jyothi Printers**

చలన చిత్ర వార్తలు

హైదరాబాద్‌లో రెండు చిత్రాల రచన

వార్ల చిరంజీ హైగ క్ వుంది రెండు చిత్రాలకు స సష ణలు సమకూర్చుతున్నారు క్ష్మి రమణావారి సాంఘికానికి సంభా



రవి ప్రొడక్షన్స్ వారి "గొప్పవారి గోత్రాలు" లో దుష్టపాత్రధారిణి కుమారిలక్ష్మి

షణలు దాదాపు పూర్తి చేశారు. సీతారామాంజనేయ పిక్చర్స్‌వారి హాస్య సాంఘికానికి కూడా ఆయన సంభాషణలు వ్రాస్తున్నారు. రెండు చిత్రాలకు గిడుతూరి సూర్యం దర్శకుడు.

సాంఘిక "భామావిజయం" అనే "తారాభామ"

తమిళంలో "భామా విజయం" పేరిట తీయబడి విజయవంతమైన చిత్రాన్ని తెలుగులో పునర్నిర్మిస్తు న్నారు. జెమిని స్టుడియోస్‌లో జరిగిన చిత్రీకరణలో రంగారావు, రామకృష్ణ, రాజశ్రీ, కాంచన

రవి ప్రొడక్షన్స్ వారి "గొప్పవారి గోత్రాలు" లో కొత్త దుష్ట పాత్రధారి అంజిబాబు



మొదలైనవారు వాల్గొన్నారు. దర్శకుడు కె. బాలచందర్. రచన: భమిడిపాటి రాధాకృష్ణ. "భామా విజయం" ఒక సినిమాతారా భామ కథ.

సినిమా స్టార్ పోజులు, ఆడంబరాలు సంసార స్త్రీలు చూసి ఆ "వాతలు" పెట్టుకోడానికి, ఆ "నెమలి ఈకలు" తొడుగుకోడానికి భర్తలను పెట్టే తిప్పల చుట్టూ కథ తిరుగుతుంది. సంసారపు లోటు బడ్జెట్ లపై ఒక్కటి పాట ఒకటి వుంది.

రష్యాలో చంద్రశేఖరం మేకప్ ప్రదర్శనలు

సుప్రసిద్ధ మోనో యాక్టర్ డాక్టర్ చంద్రశేఖరం భారత స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా ఉజ్బెక్ సాంస్కృతిక సంఘంవారు తాష్కెంట్ లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలలో మేకప్ ప్రదర్శనలిచ్చారు. గాంధి, నెహ్రూ, టాగూర్, లెనిన్, మార్క్స్, ఎ.గిల్స్ మొదలైన వారి రూపాలను ఆయన ధరించారు. ఏడుగురు సభ్యులు కల భారత సాంస్కృతిక ప్రతినిధివర్గం ఆగస్టు 9న ఢిల్లీ నుంచి మాస్కో వెళ్ళింది అక్కడి నుంచి ఉజ్బెకిస్తాన్ వెళ్ళింది.

అక్కినేని, ఆదుర్తి గార్ల అపూర్వ ప్రయోగం

ఆగస్టు 15వ తేదీన హైదరాబాద్ లో చక్రవర్తి చిత్రవారి తొలి చిత్రానికి ప్రారంభోత్సవం జరిగింది.

అన్నపూర్ణావారి "డాక్టర్ చక్రవర్తి" బంగారునంది సంపాదించిన సమయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి చేసిన ప్రబోధమే చక్రవర్తి చిత్ర సంస్థాపనకు కారణమైంది.

చలనచిత్ర కళలో కళ అనేది సార్థకం కావాలనే ఆశయంతో అక్కినేని, ఆదుర్తి కలిసి ఈ సంస్థను నెలకొల్పారు. 1966 ప్రథమార్థంలోనే కథలవేట ప్రారంభించారు. కథలు విన్నారు, నవలలు చదివారు. 300 పైచిలుకు కథలు పరిశీలించారు. కొత్త రచయితలైతే కొత్త ఐడియాలు వస్తాయని ఆదుర్తి నమ్మకం.

ఇంతలో అజంతా ఆర్ట్స్ హిందీ చిత్రం నిర్మాణ సందర్భంలో ఆదుర్తి డార్జిలింగ్ వెళ్ళారు.


ఒక రోజు అలవని తలంపుగా ఒక నేపాలీ ఎమ్.ఏ.బి.ఎల్. తగిలాడు. ఆయన పేరు బి. ఎస్. థాపా.

ఒక పెద్దమనిషి అంటే ఇద్దరు భుజాలు తడుము కొన్నారు.

ఎవరా ఒక్కరు? బుర్రకథలో ఆ ఇద్దరి బుర్రలు తీ కొట్టుకొన ఎత్తుగడను గుర్రంబండివాడు (పూలరంగడు), గడ్డి గుమ్మ (కి) వేశారు. వారి స్థాయిలో వారు ఆ పెద్దమనిషి ఎవరో కనుక్కొనేందుకు ఎత్తులు వేశారు. టేప్‌రికార్డర్ ఎలా వినియోగించాలో తెలుసుకొన్నారు. ధర్మరావు, చలపతులపై మిత్రభేదం ప్రయోగించారు. ఫలించింది. అందుకు సాక్ష్యం కాము నడిపించిన టేప్ రికార్డర్. దాని చుట్టు బైటకు తీశాడు పూలరంగడు. పోలీసులకిస్తే పెద్దమనిషికి శిక్ష ఖాయం. టేప్ రికార్డర్ చే[illegible]ం చేతిలో పట్టుకుని పోలీసుస్టేషనుకు [illegible]యలుదేరుతూ [illegible] ధ[illegible], చలప[illegible]శారు [illegible]తుగడ [illegible]ం చారు.

పూలరంగడుపై దౌర్జ[illegible]ం [illegible], చక్రం పుచ్చు[illegible] బయలు దేరారు. పూలరంగడు[illegible] తన గుర్రం, బండి తీసుకొని సింహంలా వెంబడించాడు.

అదే పతాక సన్నివేశం. గుర్రం బండి జీపును వెంబడించే ఘట్టం హైదరాబాద్‌లో తీశారు. పూల



"పూలరంగడు" లో సూర్యకాంతం, గుమ్మడి

రంగడు ఇవులోకి దూకడంకూడా చిత్రీకరించారు. ఆ సమయంలో ఖండిఇరును విరిగిపోయింది. కెమెరా రిజిస్టరు చేసింది. ఉపయోగిస్తున్నారు. జీకలోనూ, ఆ తర్వాతా పూల రంగడుకు ధర్మారావు, చలపతిలతో జరిగిన సంఘర్షణాది సన్నివేశాలు ఈ సంచిక వెలువడేసరికి చిత్రీకరించ బడి ఉంటాయి.

నాయకీ నాయకులు ఒక సినిమా చూస్తూ, అందులో యువతీ యువకుల ప్రేమ విహారం చూచి తాము అట్టి అనుభూతినే ఊహించుకొంటూ ఆడిన ఆటను, పాడిన పాటను ఈస్ట్ మన్ కలర్‌లో చిత్రీకరించారు.

సెప్టెంబర్‌లో విడుదలయ్యే "పూలరంగడు" యూనిట్ ముఖ్యులు దుక్కిపాటి మధుసూదనరావు, ఆదుర్తి సుబ్బారావు, ముళ్ళపూడి, ముప్పాళ, దాశరధి, కొసరాజు, ఎస్. రాజేశ్వరరావు, సెల్వరాజ్, టి. కృష్ణ, కృష్ణారావు, నాగేశ్వర రావు, జమున, శోభన్ బాబు, గుమ్మడి, పద్మనాభం, నాగయ్య, భానుప్రకాశ్, చలం, అల్లు, విజయ నిర్మల, మాలతి, గీతాంజలి, రాధాకుమారి, నవ గాయకుడు మోహన్‌రాజు.

"రణభేరి" పగపాట, హంస పాట

ఎన్. టి. రామారావు ఆగస్టు 15వ తేదీ ఉదయం మద్రాసు వాహినీ నాలవ ఫ్లోర్‌లో పి. ఎస్. ఆర్. పిక్చర్స్ వారి "రణభేరి"కి నిర్మాణ ప్రారంభోత్సవం జరిపారు.

ఆగస్టు 10వ తేదీన పి. ఎస్. ఆర్. పిక్చర్స్ వారు తమ జానపద చిత్రం 'రణభేరి' లో రెండురకాల పాటలను విజయాగార్డెన్స్‌లో రికార్డు చేశారు. బొమ్మకంటి సుబ్బారావును సినిమా కథకునిగా పరిచయం చేసే ఈ చిత్రం యొక్క ఈ రెండు పాటలూ ఈ సంచిక వెలువడే సరికి వాహినీ స్టూడియోస్ లో చిత్రీకరింపబడి వుంటాయి. పింజల సుబ్బారావు నిర్మాత. గిడుతూరి సూర్యం దర్శకుడు. టి. వి. మహారధి సంభాషణ కర్త.

ఓం ప్రథమంగా ఆరుద్ర పగ పాటను (పాడినది ఎస్. జానకి), హంసల జంటపాటను (పాడినది సుశీల, పి బి శ్రీనివాస్) రికార్డు చేశారు. సంగీత దర్శకుడు కోదండ పాణి.

మొదటిపాటను ఆరుద్ర, రెండవ పాటను దాశరధి రచించారు.

సంగీత వుటను విజయాధిపతి శ్రీ బి. నాగిరెడ్డి త్రిప్పి "జయం"

ప్రసిద్ధ రచయితల ప్రత్యేక రచనలతో

జ్యోతి

దీపావళి ప్రత్యేక సంచిక

పేజీలు సుమారు 250 * వెల. రూ 4-00

సర్వాంగ సుందరమైన 'జ్యోతి' దీపావళి సంచికలో కొందరు రచయితలు :

అంగర వెంకట కృష్ణారావు, బలివాడ కాంతారావు, మధురాంతకం రాజారాం, అవసరాల రామకృష్ణారావు, ఆదివిష్ణు, పెద్దిభొట్ల సుబ్బరామయ్య, సింగరాజు రామచంద్రమూర్తి, హావిస్, పిరాజీ, గొల్లపూడి మారుతీరావు, శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి, శ్రీమతి ఆచంట శారదాదేవి, బీనాదేవి, సోమంచి యజ్ఞన్నశాస్త్రి, హాతశ్రీ, భమిడిపాటి రామగోపాలం, వి. వి. రమణరావు, దాశరథి, నారాయణరెడ్డి, వెల్చేరు నారాయణరావు, గోపాల చక్రవర్తి మొదలైనవారు.

*

* చక్రపాణి త్రివర్ణ ముఖచిత్రం

పండుగకు ముందే విడుదల *

*

నేడే "జ్యోతి" ఏజెంట్లవద్ద

మీ కాపీ రిజర్వు చేసుకోండి


ప్రైవేటుమాష్టారు

జ్యోతి క్విజ్

	అవును	కాదు
1. మీరు జ్యోతి ఈ నెలే మొదటి సారిగా చదువుతున్నారు.		
2. ఆరు నెలల నుంచి చదువుతున్నారు.		
3. ఏడాది నుంచి		
4. మూడేళ్ళ నుంచి		
5. మొదటినుంచి (1963 ఫిబ్రవరి)		
6. జ్యోతి మీరు ప్రతి నెల కొని చదువుతున్నారు.		
7. ఏడాది చందా ఒక్కసారే కట్టి తెప్పిస్తున్నారు.		
8. మీ జ్యోతిని ఇంకెవరికీ ఇవ్వరు.		
9. జ్యోతిలో మీకు ఏదైనా నచ్చితే ఇతరులకు వెంటనే చదివి వినిపిస్తారు		
10. జ్యోతికాక ఇతర పత్రికలు కూడా చదువుతూ ఉంటారు.		

ఈ ప్రశ్నలకు మీరు "అవును" – "కాదు" ఏ సమాధానం ఇచ్చినా రైటే. మీరు "జ్యోతి" పాఠకులని నిర్ధారణగా చెప్పవచ్చు. ఇంత కంటె కరెక్టు సమాధానం మరేముంటుంది?